


# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

శనివారం | 29 జూన్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 210

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం అష్టమి సా.3.43, ఉత్తరాభాద్ర ఉ.10.49, వర్జ్యం రా.9.59 నుంచి 11.29 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.13 వరకు

# రివర్స్‌తో నష్టం

- పోలవరం ప్రాజెక్టుపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- పీపీఏ హెచ్చరికలను జగన్ పెడచెవిన పెట్టారు
- ఫలితం ఇప్పుడు అనుభవిస్తున్నాం
- 25 రోజుల్లో బడ్జెట్ ప్రవేశపెడతాం
- వెబ్ సైట్లలో ప్రజలకు పత్రాలన్నీ అందుబాటులోకి

జగన్ విధ్వంసంతో ప్రాజెక్టు భౌగోళిక పరిస్థితులు మారాయి. జగన్ ప్రభుత్వ అసమర్థతతో గైడ్బం డ్ కుంగిపోయింది. టీడీపీ హయాంలో పోలవరం 72 శాతం పూర్తయిందని వైసీపీ హయాంలో 3.84 శాతం పనులే జరిగాయని వివరించారు. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధుల్లో రూ.3,385 కోట్లు మళ్లించారు - టీడీపీ హయాంలో ప్రశంసలు దక్కాయి - వైసీపీ హయాంలో పీపీఏ, ఐఐటీ నిపుణుల చివాట్లు దక్కాయి - పోలవరాన్ని జగన్ గోదావరిలో ముంచారు - పోలవరం మరమ్మతుల కోసం అమెరికా, కెనడా నిపుణులను రప్పిస్తున్నామని చెప్పారు.



# ట్రంప్ దూకుడు.. బైడెన్ తడబాటు..



అధ్యక్షుడు జో బైడెన్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లు ప్రత్యక్ష చర్చ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. 2020 అధ్యక్ష ఎన్నికల గందరగోళం తర్వాత వీరిద్దరూ తొలిసారి ముఖాముఖి తలపడ్డారు. అట్లాంటాలోని సీఎన్‌ఎన్ ప్రధాన కార్యాలయంలో భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం ఈ కార్యక్రమం జరిగింది.

- ఆసక్తికరంగా అధ్యక్ష అభ్యర్థుల చర్చ
- తొలిసారి ముఖాముఖి తలపడ్డ ఇద్దరు నేతలు
- ఇద్దరి మధ్య వివిధ అంశాలపై వాడీవేడిగా చర్చలు
- ట్రంప్ హయాంలో ఆర్థికవ్యవస్థ పూర్తిగా కుప్ప కూలిందన్న బైడెన్
- పుతిన్‌కు పూర్తి స్వేచ్ఛ నిచ్చానంటం సరికాదన్న ట్రంప్
- ఒకానొక దశలో సంయమనం కోల్పోయిన నేతలు
- వ్యక్తిగత విమర్శలకూ దిగుతూ విమర్శలు
- ట్రంప్ పైచేయి సాధించినట్లు సీఎన్ఎన్ పోల్‌లో మెజారిటీ వీక్షకులు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



- సెన్సెక్స్ 210 పాయింట్ల నష్టం
- నిఫ్టీ 33.90 పాయింట్ల నష్టం
- చివరి నిమిషంలో నష్టాలను మూటగట్టుకున్న షేర్లు

5 లో

## కేసీఆర్‌కు ఊరట దక్కేనా?



- టెన్షన్ పెడుతున్న తీర్పు
- వ్యతిరేకంగా తీర్పు వస్తే సుప్రీంకు వెళ్లాలని గులాబీ బాస్ నిర్ణయం

6 లో

## ఢిల్లీలో భారీ వర్షాలు



- పలు ప్రాంతాలు జల దిగ్బంధం..!
- 3 గంటల వ్యవధిలో 148.5 మి.మీ.
- రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్‌లు
- విమానాశ్రయంలో కుప్పకూలిన టెర్మినల్-1 పైకప్పు

6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పి.వి.హయాంలో దేశ ప్రగతి పరుగులు



నివాళులు అర్పించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఎన్.పద్మావతి రెడ్డి

## తెలంగాణ అభివృద్ధికి సహకరించండి

- కొత్తగా పరిశ్రమలను ఏర్పాటు చేయండి
- సిసిఐ సిమెంట్ పరిశ్రమను పునరుద్ధరించండి
- కేంద్ర మంత్రి కుమార స్వామితో మంత్రి శ్రీధర్ బాబు

కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ (పిఎస్‌యూ)లకు రాష్ర ప్రభుత్వం అప్పట్లో కేటాయించిన భూములను వెనక్కు తిరిగి ఇవ్వాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామిని కోరారు. రాజధాని పర్యటనలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు కేంద్ర మంత్రితో సమావేశమై పలు అంశాలను చర్చించారు.



## ఏపీలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ?




3 లో

- ఎస్వీఎస్ఎన్ వర్మ, మహమ్మద్ ఇక్బాల్‌లకు కన్ఫర్మ్?
- ఆ ఇద్దరికి ఫిక్స్ చేసిన చంద్రబాబు?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఖచ్చితంగా కష్టపడిన వారికే పదవులు కట్టబెట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ఓ జాబితాను సైతం రెడీ చేస్తన్నారు.

## నిరుద్యోగాన్ని నిర్మూలించాలి



- ప్రభుత్వ ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలి
- గ్రూప్ 1,2,3,4 పోస్టులు పెంచాలి
- టీచర్ పోస్టులు 25వేలకు పెంచాలి
- చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారితో ఆర్. కృష్ణయ్య బృందం చర్చలు

వివరాలు-7లో

## అంతా ఇంతే!




గత పదేళ్లు చేయలేదని చెప్తున్నారు

## ఏపీలో భారీ వర్షాలపై హోంమంత్రి సమీక్ష

- 8 జిల్లాల కలెక్టర్లు, డీఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితులపై ఆరా
- వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం
- ఏపీ ఎమర్జెన్సీ అలర్ట్ సెంటర్‌ను స్వయంగా పరిశీలించిన మంత్రి అనిత
- ఏపీ ఎమర్జెన్సీ అలర్ట్ సెంటర్ విధులను మంత్రి అనితకు వివరించిన అధికారులు



2 లో

ద్రోణి ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు విజయవాడలోని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో అధిక వర్షాల ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, డీఆర్వోలతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## టీడీపీ నూతన సారథి పల్లా



2 లో

ఏపీ టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకి మంత్రి లోకేష్ అభినందనలు

ఏపీ టిడిపి నూతన అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు తెలుగుదేశంపార్టీకి- ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, ప్రజాసంక్షేమానికి కృషిచేయాలని మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు.

## 1న పిఠాపురానికి పవన్ రాక




2 లో

- డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి
- ఉప్పాడలో భారీ వారాహి సభ
- ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు
- మూడు రోజుల పాటు పవన్ పర్యటన

# సిఎం చంద్రబాబు నాయుడుతో మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ భేటీ



అమరావతి:- మంగళగిరి ఎయిమ్స్ ను దేశంలో టాప్-3 స్థానంలో ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వం తరవున పూర్తి సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో రూ.1,618 కోట్ల కేంద్ర నిధులతో ఎయిమ్స్ ఏర్పాటు అయ్యింది. ఎయిమ్స్ నిర్మాణానికి అవసరమైన భూములు, అనుమతులు ఇచ్చి నాటి తెలుగుదేశం ప్రభుత్వం వేగంగా పనులు పూర్తి చేసింది. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరవాత ఈ ప్రతిష్టాత్మక సంస్థను సమస్యలు చుట్టుముట్టాయి. రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన చేయూత ఇవ్వకపోవడం, మౌళిక సదుపాయాలు కల్పించకపోవడంతో ఎయిమ్స్ సమస్యల భారిన పడింది. ఈ రోజు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన ఎయిమ్స్ డైరెక్టర్ డా.మధబానందకర్ సంస్థ సేవలపై వివరిం చారు. ప్రస్తుతం తాము ఎదుర్కొంటున్న సమస్యలను సిఎం దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా తీవ్ర నీటి కొరతతో సేవలను విస్తరించలేకపోతున్నాం అని తెలిపారు. నీటి సమస్య పరిష్కారం కోసం తలపెట్టిన పైప్ లైన్ పనులు కూడా ఆగిపోయాయని తెలిపారు. రోజుకు 7 ఎంఎల్ డి నీరు అవసరం పడగా...ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా కేవలం 2 ఎంఎల్ డి నీరు మాత్రమే అందుబాటులో ఉంటుందని డైరెక్టర్ వివరించారు. అటవీ భూమిగుండా పైప్ లైన్ నిర్మాణం విషయంలో సమస్యలు ఉన్నాయని ఆయన తెలిపారు. అదే విధంగా విద్యుత్ సరఫరా విషయంలో కూడా ఉన్న సమస్యలు సిఎం దృష్టికి తెచ్చారు. 192 ఎకరాలకు గాను 182 ఎకరాలు సంస్థ కోసం ఇచ్చారని....మరో 10 ఎకరాలు ఇస్తే ఎయిమ్స్ విస్తరణ పనులు చేస్తామని సిఎంకు డైరెక్టర్ వివరించారు. ఎయిమ్స్ లో అందుతున్న సదుపాయాలపై ఒకసారి వచ్చి పరిశీలించాలని సీఎం చంద్రబాబు నాయుడుని డైరెక్టర్ ఆహ్వానించారు. ప్రతిష్టాత్మక ఎయిమ్స్ సమస్యల వలయంలో చిక్కుకుపోవడంపై సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో దీనిపై పూర్తి స్థాయి సమీక్ష చేసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 5 ఏళ్ల పాటు గత ప్రభుత్వం కనీసం నీటి సమస్య తీర్చకపోవడంపై ఆయన విస్మయం వ్యక్తం చేశారు.

# రివర్స్‌తో నష్టం



- పోలవరం ప్రాజెక్టుపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- పీపీఏ హెచ్చరికలను జగన్ పెడచెవిన పెట్టారు
- ఫలితం ఇప్పుడు అనుభవిస్తున్నాం
- 25 రోజుల్లో బడ్జెట్ ప్రవేశపెడతాం
- వెబ్ సైట్లలో ప్రజలకు పత్రాలన్నీ అందుబాటులోకి

సూర్య, ప్రధాన ప్రతినిధి : రాష్ట్రాభివృద్ధికి పోలవరం జీవనాడని, అందుకే వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలిపేందుకే శ్వేతపత్రం విడుదల చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. మేధావులు, నిపుణులతో సహా అందరి సలహాలు తీసుకుంటామన్నారు. ఏడు శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నామని, కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువగా నిధులు తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 25 రోజుల్లో బడ్జెట్ ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని,- వెబ్ సైట్ల ద్వారా ప్రజలకు పత్రాలన్నీ అందుబాటులో ఉంచుతామని చెప్పారు. - దుష్ప్రచారానికి చెక్ పెట్టేందుకే శ్వేతపత్రాల విడుదల చేస్తున్నామని తెలిపారు. పోలవరంపై మొదటి శ్వేతపత్రం విడుదల చేస్తున్నామని, - సాగునీటి ప్రాజెక్టులపై రెండో శ్వేతపత్రం విడుదల చేస్తామన్నారు. రాష్ట్రానికి పోలవరం, అమరావతి రెండు కళ్లు - పోలవరాన్ని జగన్ నాశనం చేశారని ఆరోపించారు. పోలవరం ధ్వంసం జాతికి జరిగిన విద్రోహమని,- రాష్ట్ర అభివృద్ధికి జలవిద్యుత్ కీలకమన్నారు. విభజన వల్ల జరిగిన నష్టం కంటే జగన్ చేసిన నష్టం ఎక్కువన్నారు. ప్రాజెక్టు పూర్తి చేస్తే వ్యవసాయ రంగానికి ఊతం వస్తుందని,- 2014-19 మధ్య పోలవరానికి రూ.11,762 కోట్లు ఖర్చు చేశామని,- వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.4,167 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని చెప్పారు. జగన్ మూర్ఖత్వం వలన డయాఫ్రమ్ వాల్ దెబ్బతిందన్నారు. జగన్ ప్రమాణం చేస్తూనే పోలవరం పనులు ఆపేశారని, ప్రత్యామ్నాయం లేకుండానే కాంట్రాక్టర్లను తొలగించారని ఆరోపించారు. సమర్థులైన అధికారులను బదిలీ చేశారని, డయాఫ్రమ్ వాల్ దెబ్బతిందని హైదరాబాద్ ఐఐటీ బృందం చెప్పిందన్నారు.- డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్న విషయం జగన్కువ రెండేళ్ల తర్వాత తెలిసిందన్నారు. - కాంట్రాక్టర్లను మార్చవద్దని పీపీఏ హెచ్చరించినా, 2009లోనూ వైఎస్ కాంట్రాక్టర్నుద మార్చారని చెప్పారు.- వైఎస్ కాంట్రాక్టర్ను మార్చడం వల్ల హెడ్ వర్క్స్ నిలిచాయని, వైఎస్ చేసిన తప్పే జగన్ కూడా చేశారని చెప్పారు.



పీపీఏ హెచ్చరికలను జగన్ పెడచెవిన పెట్టారు - 2019 ఆగస్టు 16న సీఎస్కు పీపీఏ లేఖ రాసింది - ఏజెన్సీలను మార్చవద్దని పీపీఏ స్పష్టంగా చెప్పింది - నీతిఆయోగ్ బృందం నాటి సర్కారు తప్పిదాలను ఎత్తిచూపిందని వివరించారు. కాఫర్ డ్యామ్ గ్యాప్లు పూర్తిచేసేటప్పుడు ఏజెన్సీని మార్చారని, 2018లో డయాఫ్రమ్వాల్ను రూ.436 కోట్లతో పూర్తిచేశామని చెప్పారు. - డయాఫ్రమ్వా ల్ మరమ్మతులకే రూ.447 కోట్లు ఖర్చయ్యిందని,- కొత్త డయాఫ్రమ్వాల నిర్మాణానికి రూ.990 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినట్టు చెప్పారు. - కొత్త డయాఫ్రమ్వాల్ నిర్మాణానికి కనీసం 2 సీజన్లు అవసరమని, కాఫర్ డ్యామ్ సీపేజ్ వల్ల ఏ పనులూ చేసే పరిస్థితి లేదన్నారు.

జగన్ విధ్వంసంతో ప్రాజెక్టు భౌగోళిక పరిస్థితులు మారాయి. జగన్ ప్రభుత్వ అసమర్థతతో గైడ్బం డ్ కుంగిపోయింది. టీడీపీ హయాంలో పోలవరం 72 శాతం పూర్తయిందని వైసీపీ హయాంలో 3.84 శాతం పనులే జరిగాయని వివరించారు.

పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధుల్లో రూ.3,385 కోట్లు మళ్లించారు - టీడీపీ హయాంలో ప్రశంసలు దక్కాయి - వైసీపీ హయాంలో పీపీఏ, ఐఐటీ నిపుణుల చివాట్లు దక్కాయి - పోలవరాన్ని జగన్ గోదావరిలో ముంచారు - పోలవరం మరమ్మతుల కోసం అమెరికా, కెనడా నిపుణులను రప్పిస్తున్నామని చెప్పారు. - అమెరికా, కెనడా నిపుణులు ఇక్కడే ఉండి పర్యవేక్షిస్తారు - ఏజెన్సీని మార్చకపోతే 2020 నాటికే ప్రాజెక్టు పూర్తయ్యేది -జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రూ.4,900 కోట్ల నష్టం జరిగింది - జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఖర్చు 38 శాతం పెరిగిందని చెప్పారు. జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యుత్ ఉత్పత్తి కోల్పోయాం - విద్యుదుత్పత్తి కోల్పోవడం ద్వారా రూ.3 వేల కోట్లు నష్టపోయాం - పోలవరం ఆలస్యంతో రైతులకు రూ.45 వేల కోట్లు నష్టం జరిగింది.

అంతర్జాతీయ, దేశీయ నిపుణుల సాయంతో సమస్యను అధిగమిస్తాం - కేంద్ర ప్రభుత్వ తోడ్పాటుతో సవాళ్లు అధిగమిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రాజెక్టు కట్టడం కంటే మరమ్మతు ఇంకా కష్టమైన పనని, పోలవరం కోసం మేం పడిన శ్రమను జగన్ వృథా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత లేనివారికి అధికారం వస్తే అరాచకాలే జరుగుతాయి - కాఫర్ డ్యామ్ ఎక్కడ ఉందో తెలియనివారు మాపై విమర్శలు చేశారు. పోలవరాన్ని ఎంతకాలంలో బాగు చేస్తామో నిపుణులే తేల్చాలి - పోలవరంలో తప్పులు చేసిన అధికారులను మారుస్తున్నామని, పోలవరంలో ప్రధాన దోషిని జనం ఇంటికి పంపారని చెప్పారు. పోలవరం ఎత్తు విషయంలో రాజీ లేదన్నారు. పోలవరాన్ని చూస్తే నా కళ్ల వెంట నీళ్లు వచ్చాయని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏపీలో ఐపీఎస్‌ల బదిలీలు

అమరావతి: ఏపీలో పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారుల్ని ప్రభుత్వం బదిలీ చేసింది. ముగ్గురు సీనియర్ ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఏపీఎస్‌పీ బెటాలియన్ అదనపు డీజీ అతుల్ సింగ్‌ను ఏసీబీ డీజీగా నియమించింది. విశాఖ సీపీగా ఉన్న రవిశంకర్ అయ్యన్నార్‌ను సీఐడీ అదనపు డీజీగా, అలాగే.. శాంతిభద్రతల అదనపు డీజీ శంకబ్రత బాగ్చిని విశాఖ సీపీగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

# రూ.14831 కోట్లు బిల్లులు పెండింగ్

అమరావతి: మున్సిపల్ కార్పొరేషన్‌లపై సచివాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో షాకింగ్ విషయాలు వెలుగు చూశాయి. రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్లలో పెండింగ్ బిల్లులు పేరుకుపోవడంపై ఆరా తీశారు. మొత్తం 851 బిల్లులకు సంబంధించి రూ.14831 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు లెక్కల్లో తేలింది. కొన్ని ఖాతాల్లో ఉన్న నిధుల కంటే ఖర్చే ఎక్కువ. పట్టణాలను నిలువునా వైసీపీ సర్కార్ ముంచేసింది. తద్వారా కూటమి ప్రభుత్వంపై బకాయిల భారం పడింది. కార్పొరేషన్లలో సాధారణ నిధుల కింద చేపట్టిన పనులు, పథకాలకు సంబంధించి రూ.10232 కోట్ల బకాయిలు ఉన్నట్టు తేలింది. రోడ్లు, డ్రైన్లు, భవనాలు, వీధిలైట్లు, తాగునీటి సరఫరాకు సంబంధించి రూ.246 కోట్లు పెండింగ్ ఉన్నట్టు తెలుస్తోంద. గత ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం కింద రూ.2532 కోట్ల పనులు చేయించింది. ఈ బిల్లులు చెల్లించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.1730 కోట్లు విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది కేవలం రూ.523 కోట్లు మాత్రమే కావడం గమనార్హం. మిగలిన మొత్తం రూ.1206 కోట్లు ఇతర నవరత్నాలకు మళ్లించడం జరిగింది. దీంతో కాంట్రాక్టర్లకు బిల్లులు అందక పనులు అసంపూర్తిగా ఆగిపోయాయి. దీనిపై రివ్యూ కొనసాగుతోంది. స్మార్ట్ సిటీస్ ప్రాజెక్టుపైనా మంత్రి నారాయణ సమీక్షిస్తున్నారు.

# అక్షరాల గుడిలో..భువనమ్మ ఒడిలో



పేదపిల్లలకు అదో అక్షరాల గుడి.. తల్లిదండ్రుల్లేని అనాథలకు ఆదరించే అమ్మ ఒడి.. అదే చల్లపల్లిలోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాథలు, పేద పిల్లలకు ఉచితంగా నాణ్యమైన విద్య, వసతి కల్పించే అక్షరాలయం ఎన్టీఆర్ మోడల్ స్కూల్. సుమారు 400 మందికి పైగా విద్యార్థులకు అమ్మానాన్న అన్నీ అయి చదివిస్తోంది భువనమ్మ. చాలా రోజుల తరువాత పిల్లల మధ్య మహాతల్లి భువనమ్మ ఆనందంగా గడిపారు. మహానాయకుడు ఎన్టీఆర్ కుమార్తెగా, దార్శనికుడు చంద్రబాబు సతీమణిగా, యువగళం నారా లోకేష్ మాతృమూర్తిగా మనందరికీ పరిచయం నారా భువనేశ్వరి. ఆంత్రప్రెన్యూర్గా హెరిటేజ్ని విజయపథంలో నడిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా సేవాస్ఫూర్తిని చాటారు. విద్య,వైద్య రంగాల్లో.. పేద పిల్లలకు సాయం అందించడంలో భువనేశ్వరి సాటిలేని మేటి. ప్రకృతి విపత్తుల సమయంలో బాధితుల్ని ఆదుకోవడంలో ముందుండేలా ఎన్టీఆర్ ట్రస్ట్ని నిలిపారు. బ్లడ్ బ్లాంక్, ఎన్టీఆర్ స్కూల్స్ ద్వారా సేవాప్రస్థానం అప్రతిహతంగా కొనసాగిస్తున్నారు. తండ్రి సీఎంగా ఉన్నా, భర్త సీఎంగా ఉన్నా..కొడుకు మంత్రిగా ఉన్నా ఏనాడూ రాజకీయాల్లో కనిపించని భువనేశ్వరి...తన భర్త అక్రమ అరెస్టుని నిరసిస్తూ, నిజం గెలవాలి అంటూ రాష్ట్రమంతా పర్యటించారు. అనంతరం జరిగిన ఎన్నికల్లోనూ కూటమి తరఫున విస్తృత ప్రచారం చేశారు. ఈ బిజీ షెడ్యూల్ వల్ల ఎన్టీఆర్ స్కూలుని సందర్శించలేకపోయారు. పిల్లల్ని చూడాలనే ఆరాటంతో శుక్రవారం చల్లపల్లి ఎన్టీఆర్ మోడల్ స్కూలుని భువనమ్మ సందర్శించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిబ్బందితో ఆత్మీయంగా మాట్లాడి ఫోటోలు దిగారు. పిల్లలందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ హత్తుకున్నారు. సౌకర్యాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు.

# 1న పిఠాపురానికి పవన్ రాక

- డిప్యూటీ సీఎం హెూదాలో తొలిసారి
- ఉప్పాడలో భారీ వారాహి సభ
- ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు
- మూడు రోజుల పాటు పవన్ పర్యటన

పిఠాపురం : అందరి చూపు పిఠాపురంపైనే కేంద్రీకృతమై కనిపిస్తోంది.. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ 21 అసెంబ్లీ సీట్లు, రెండు పార్లమెంటు స్థానాలు కైవసం చేసుకుని నూరు శాతం సక్సెస్ రేటుతో విజయపథంలో నడిచింది. తమ అభిమాన నాయకుడిని అత్యధిక మెజార్టీతో గెలిపించిన పిఠాపురం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపేందుకు జనసేనాని జూలె ఒకటో తేదీన పిఠాపురంలో ప్రయటించనున్నారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హోదాలో తొలి సారిగా త పిఠాపురం నియోజవర్గానికి తొలిసారిగా పవన్ కల్యాణ్ వస్తున్నారు.. జూన్ 12న రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి క్షణం తీరిక లేకుండా గడిపిన పవన్ కల్యాణ్ తన సొంత నియోజకవర్గం పిఠాపురం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపేందుకు జూలె ఒకటిన రాబోతున్నారు.. దీంతో పిఠాపురం ప్రజలకే కాదు.. ఉభయగోదావరి జిల్లాలతోపాటు ఉమ్మడి విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన పవన్ కల్యాణ్ వీరాభిమానులు పిఠాపురం వచ్చేందుకు తమ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.

పవన్ కల్యాణ్ జూలె ఒకటిన తన నివాసానికి చేరుకుని అక్కడి నుంచి ఆధ్మాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారని సమాచారం. మాజీ ఎమ్మెల్యే వర్మతోపాటు తన గెలువు కోసం కృషి చేసిన కూటమి ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశం అవుతారు. సాయంత్రం ఉప్పాడ బస్టాండ్ ప్రాంగణంలో వారాహి బహిరంగ సభలో ప్రసంగిస్తారని తెలుస్తోంది. మూడు రోజుల పాటు జరగనున్న పర్యటనలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల్లో పలు నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు.

పవన్‌కు ఘన స్వాగతం పలికేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, అభిమానులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అడుగడుగునా పవన్ కల్యాణ్‌కు శుభాకాంక్షలతోపాటు స్వాగతం చెబుతూ భారీ స్థాయిలో ఫ్లెక్సీలు వెలుస్తున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలనుంచి ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు కూడా పిఠాపురం వరుస కట్టే అవకాశాలున్నాయి. క పవన్ కల్యాణ్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకునేందుకు కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు అన్నిశాఖల ముఖ్య అధికారులు, పిఠాపురం నియోజకవర్గ అధికారులు రానున్నారు.

పవన్ కల్యాణ్‌ను కలిసేందుకు భారీస్థాయిలో పిఠాపురం తరలి వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు ఆ ఏర్పాట్లులో నిమగ్నమవుతున్నారు. ఉప్పాడలో జరిగే వారాహి బహిరంగ సభకు ప్రజలు పోటెత్తే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే కుప్పం పర్యటనలో పాల్గన్న రాష్ట్ర ముఖ్యమంత్రి తనను ఎనిమిది సార్లు గెలిపించిన కుప్పం నియోజకవర్గానికి వరాల జల్లులు కురిపించారు. ఇదే తరహాలో తనను గెలిపించిన పిఠాపురం నియోజకవర్గంకు పవన్ కల్యాణ్ వరాలు కురిపిస్తారని అంచనాలున్నాయి. ఇప్పటికే పాదగయ క్షేత్రాన్ని గర్వించదగ్గ స్థాయిలో



ఆధ్మాతిక క్షేత్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన పవన్ కల్యాణ్ ఏదిశగా అడుగులు వేస్తారో, పిఠాపురంను అభివృద్ధి పథంలో ఎలా నడిపిస్తారో వేచిచూడాల్సి ఉంది..

# పిన్నెల్లి పాపం పండింది



అమరావతి, జూన్ 28: ప్రస్తుతం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ ప్రజలు ప్రశాంతంగా నిద్రపోగలుగుతున్నారు. తెలుగుదేశం పార్టీ రావడంతో పల్నాడు జిల్లా ప్రజలు ఉత్సవాలు జరువుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎప్పుడు ఏం జరుగుతుందో, ఎవరి మీద కేసు పెడతారో, ఎలాంటి అరాచకాలు జరుగుతాయో అని ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారు. పల్నాడు జిల్లా మాచర్ల ప్రజలకి నేడు స్వాతంత్రం వచ్చింది. స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నారు. పిన్నెల్లి అరెస్టు ఆనందదాయకం. పిన్నెల్లిని అక్రమంగా అరెస్టు చేశారని వైసీపీ నాయకులు చెప్పడం ఒక అభూత కల్పన మాత్రమే. వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్యక విధానాన్ని తుంగలో తొక్కింది. పిన్నెల్లి, ఆయన సోదరులు చేసిన అన్యాయాలు, అక్రమాలు అన్నీ ఇన్ని కావు. అక్రమ మైనింగ్ తో కోట్లు గడించారు పిన్నెల్లిని అరెస్టు చేయడం ఇదొక ట్రైలర్ మాత్రమే. పిన్నెల్లి చేసిన అక్రమాలు, అవినీతి, దౌర్జన్యాలు అన్నింటిని బయటపెడతాం. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన ఎమ్మెల్యే పిన్నెల్లి ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల అప్పుడు ఒక నియంతలా వ్యవహరించారు. ప్రభుత్వానికి అందాల్సిన కప్పాలన్నింటిని తన జేబుల్లో నింపుకున్నారు. అక్రమ ఆస్తులు సంపాదించుకున్నారు. ఎవరైనా ఎదురు తిరిగితే రౌడీల చేత దౌర్జన్యాలు చేయించారు. తెలుగుదేశం పార్టీ నాయకులపై హత్యా ప్రయత్నాలు జరిగిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి.

# తెలుగుదేశం నూతన సారధి పల్లా



అమరావతి, జూన్ 28: ఏపీ టిడిపి నూతన అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు తెలుగుదేశంపార్టీకి- ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, ప్రజాసంక్షేమానికి కృషి చేయాలని మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. టిడిపి కేంద్ర కార్యాలయం మంగళగిరి ఎన్టీఆర్ భవన్లో శుక్రవారం నూతన అధ్యక్షుడి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పార్టీ అధ్యక్షుడిగా బీసీ నేత పల్లా శ్రీనివాసరావుని ఎంపిక చేయడం తెలుగుదేశం పార్టీ బీసీలకు ఇచ్చే ప్రాధాన్యతకు మరో నిదర్శనం అని పేర్కొన్నారు. నేతలు-కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరుతూ మంత్రి లోకేష్ నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.

# భారీ వర్షాలపై హోంమంత్రి అనిత సమీక్ష



- 8 జిల్లాల కలెక్టర్లు, డీఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితులపై ఆరా
- వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం
- ఏపీ ఎమర్జెన్సీ అలర్ట్ సెంటర్‌ను స్వయంగా పరిశీలించిన మంత్రి అనిత
- ఏపీ ఎమర్జెన్సీ అలర్ట్ సెంటర్ విధులను మంత్రి అనితకు వివరించిన అధికారులు

ద్రోణి ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు విజయవాడలోని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో అధిక వర్షాల ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, డీఆర్వోలతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అలర్ట్ గా ఉండాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, సహాయక చర్యల కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. ఐఎండి అంచనాల ప్రకారం నైరుతి రుతుపవనాల ప్రభావంతో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైయ్యే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గోదావరి, కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడూ వరద ప్రవాహాన్ని పరిశీలిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

జూన్ నెలలో ఇప్పటివరకు 12 జిల్లాల్లో అత్యధిక వర్షపాతం, 9 జిల్లాల్లో అధికం, 5 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందన్నారు. గురువారం ఉదయం నుంచి శుక్రవారం ఉదయంలోవు అల్లూరి సీతారామరాజు, శ్రీకాకుళం, కృష్ణా, విజయనగరం జిల్లాల్లో భారీ వర్షాలు నమోదైందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధిలో అత్యధికంగా 184 మి.మీ అతిభారీ వర్షపాతం నమోదైందన్నారు. తరచూ వరదలు సంభవించే నదీపరివాహక ప్రాంతాల్లో చెరువులు, వాగుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని చెప్పారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు, సంభవించే వరదలపై కూడా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కలెక్టర్లు, డీఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్..

అధిక వర్షాల ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, డీఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి అనిత సమీక్షించారు. తుఫాను ప్రభావంతో నదీపరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వాగుల ద్వారా గోదావరి, వంశధార, నాగావళి తదితర నదుల్లోకి వరద నీరు చేరుతోందని అన్నారు. వర్షాలు, వరదలపై ఇప్పటికే అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎల్లో అలర్ట్ జారీ చేశారన్నారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు కలెక్టర్ శ్రీ ఎ.ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ.. వారం రోజులుగా జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయన్నారు. వర్షాలు, తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో దేవీపట్నం నదీపరివాహక ప్రాంతంలో వీఆర్వో, వీఆర్ఏలతో పాటు ఇతర అధికారులు అప్రమత్తమై ముందస్తు చర్యలు కూడా తీసుకున్నారని తెలిపారు. దెబ్బతిన్న రహదారుల పునరుద్దరణకు చర్యలు చేపట్టారని, సహాయక చర్యల నిమిత్తం గ్రీవెన్స్ సెల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్, శ్రీకాకుళం జిల్లా డీఆర్వోలు మాట్లాడుతూ.. అధిక వర్షాల నేపథ్యంలో అప్రమత్తమై ముందస్తు చర్యలు తీసుకున్నామని, ఎక్కడా కూడా ఎలాంటి సమస్యలు లేవని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి అనిత స్పందిస్తూ.. అధికారులు అలర్ట్ గా ఉండాలని, ఎప్పటికప్పుడు పరిస్థితులను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు రూ.50 కోట్లతో ప్రత్యేక డ్రైవ్



అమరావతి, జూన్ 28: వర్షాకాలంలో పట్టణ ప్రాంతాల్లో ఎటువంటి సీజనల్ వ్యాధులు ప్రభల కుండా ఉండేందుకై ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. దాదావు రూ.50 కోట్ల అంచనా వ్యయంతో త్రాగునీటి సరఫరా పైపుల లీకేజీల నియంత్రణకు, కాలువల్లో చెత్తాచెదరాన్ని తొలగించి పారిశుద్య పరిస్థితులను మెరుగు పర్చేందుకు ఈ డ్రైవ్ లో ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లతో మంత్రి సమావేశమై కార్పొరేషన్ల వారీగా ఆర్థిక స్థితిగతులను, పారిశుద్య పరిస్థితుల మెరుగుకు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. అనంతరం పబ్లిసిటీ సెల్ లో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు ఉన్నాయని, వాటిలో 17 కార్పొరేషన్లు, 24 నగర పంచాయితీలు మరియు 72 మున్సిపాలిటీలు ఉన్నట్లు తెలిపారు. నేడు 17 కార్పొరేషన్ల కమిషనర్లతో సమీక్ష నిర్వహించడం జరిగిందని, సోమవారం నగర పంచాయితీల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. నేడు కమిషనర్లతో జరిగిన సమీక్షా సమావేశంలో మున్సిఫల్ ప్రాంతాల్లో త్రాగునీరు కలుషితం కాకుండా ఉండేందుకై పైపుల లీకేజీని 24 గంటల్లో అరికట్టాలని, కాలువల్లో చెత్తాచెదరాన్ని జూలై మాసాంతాని కల్లా తొలగించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

గ్తంలో తమ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ 24 గంటల పాటు త్రాగు నీరు అందించడంతో పాటు ముగునీటి పారుదల పైపులు, ముగురు నీటి శుద్ది ప్లాంట్లు, వరద నీరు పారుదల కాలువలు ఏర్పాటు పనులను చేపట్టడం జరిగిందన్నారు. దీనికోసం ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు ద్వారా రూ.5,350 కోట్లు కేటాయించామ్నారు. అయితే ఈ నిధుల్లో గత ప్రభుత్వం కేవలం రూ.429 కోట్లను మాత్రమే వెచ్చించి మిగిలిన నిధుల వినియోగానికి రాష్ట్ర వాటాను కేటాయించకుండా నిరుపయోగంగా వదిలేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయి ఉంటే కనీసం 50 శాతం మున్సిపాలిటీల్లో త్రాగునీటి సమస్య ఉండేది కాదన్నారు. ఈ నెలాఖరు కల్లా ఆ ప్రాజెక్టు అమలు గడువు కూడా ముగియనుందన్నారు. ఈ ప్రాజెక్టు క్రింద మిగిలిన నిధులను ఉపయోగించుకునేందుకు ప్రాజెక్టు కాలపరిధిని పెంచాలని కోరుతా ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు కు లేఖ వ్రాయం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు క్రింద మిగిలిన నిధులను అన్నింటినీ వినియోగించుకునేందుకు ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తామన్నారు.



# సీఎం చంద్రబాబుతో తెలంగాణ గవర్నర్ భేటీ

- విభజన సమస్యలు, పెండింగ్ అంశాలపై చర్చ?
- అలాంటి చర్చ జరగలేదంటున్న ప్రభుత్వ వర్గాలు

అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్ శుక్రవారం భేటీ అయ్యారు. ఉండవల్లిలోని ఆయన నివాసానికి వచ్చిన గవర్నర్కు చంద్రబాబు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురూ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు, పెండింగ్ అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. వీరి భేటీకి ముందు మంత్రి నారా లోకేశ్ గవర్నర్కు స్వాగతం పలికి.. శాలువాతో సత్కరించారు. అంతకుముందు గన్నవరం విమానాశ్రయం చేరుకున్న గవర్నర్కు.. విమానాశ్రయంలో అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన చంద్రబాబు నివాసానికి బయలుదేరి వెళ్లారు. కాగా, సుమారు 2 గంటల పాటు భేటీ అనంతరం గవర్నర్ రాధాకృష్ణన్ విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ దర్శనానికి వెళ్లారు. ఆయనకు అధికారులు ఘన స్వాగతం పలకగా.. పూర్ణకుంభంతో వేద పండితులు స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం పండితులు గవర్నర్కు వేదాశీర్వచనం అందించారు. అనంతరం ఈవో కేఎస్ రామారావు అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రాన్ని ఆయనకు అందించారు.

కాగా, ఏపీ సీఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగానే కలిశానని.. విభజన సమస్యలపై ఎలాంటి చర్చా జరగలేదని గవర్నర్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబుకు అభివృద్ధిపై పూర్తి అవగాహన ఉందని.. ప్రత్యేకంగా ఎలాంటి అంశాలు తమ మధ్య చర్చకు రాలేదని చెప్పారు. అమ్మవారిని దర్శించుకుందామనే విజయవాడ వచ్చానని.. దర్శనం అద్భుతంగా జరిగిందని వెల్లడించారు.

# ఏపీలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ?

- ఎస్వీఎస్ఎన్ వర్మ, మహమ్మద్ ఇక్బాల్‌లకు కన్ఫర్మ్?
- ఆ ఇద్దరికి ఫిక్స్ చేసిన చంద్రబాబు?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఖచ్చితంగా కష్టపడిన వారికే పదవులు కట్టబెట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ఓ జాబితాను సైతం రెడీ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, కూటమి పార్టీల గెలుపులో కీలకంగా వ్యవహరించిన వారిని గుర్తుపెట్టుకుని మరీ పెద్ద పీట వేయాలని చంద్రబాబు నాయుడు నిర్ణయించుకున్నారు. ఈ నిర్ణయాన్ని కుప్పం పర్యటనతోపాటు టీడీపీ నేతల టెలీకాన్ఫిరెన్స్లో కూడా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. నాయకులు, ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులకు ఎలాంటి పదవులు ఇవ్వాలి అనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పార్టీ హైకమాండ్ ఆదేశానుసారం అభ్యర్థుల గెలుపుకోసం, కూటమి ఘనవిజయం కోసం కృషిచేసిన నేతలకు ఎమ్మెల్సీ, రాజ్యసభ, కార్పొరేషన్ పదవుల్లో అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. జూలై 12న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీలో బలబలాలను పరిశీలిస్తే ఈ రెండు స్థానాలు కూటమి ఖాతాలోకే వెళ్లే అవకాశం ఉంది. వైసీపీ సభ్యులు కేవలం 11 మంది మాత్రమే ఉన్న నేపథ్యంలో పోటీలో ఉండే అవకాశమే లేదు. ఈ క్రమంలో ఈ రెండు స్థానాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టికెట్ త్యాగం చేసిన పిఠాపురం టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మకు దాదావు పదవి కన్ఫర్మ్ అయినట్లు తెలుస్తోంది.

పిఠాపురం అసెంబ్లీ టికెట్ ఆశించిన ఎస్వీఎస్ఎన్ వర్మకు భంగపాటు జరిగింది. పొత్తులో భాగంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్కు పిఠాపురం అసెంబ్లీ టికెట్ కేటాయించారు. పవన్ కల్యాణ్ గెలుపునకు సహకరించాలని.. అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇస్తానని చంద్రబాబు నాయుడు టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మకు హామీ ఇచ్చారు. దీంతో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ జనసేన అధినేత పవన్ కల్యాణ్ గెలుపు కోసం శ్రమించారు. పవన్ కల్యాణ్ గెలుపులో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించారు. ఈ క్రమంలో ఎస్వీఎస్ఎన్ వర్మకు తొలి ప్రాధాన్యతలో భాగంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలలో ఒకటి ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. హిందూపురంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ గెలుపు సాధించడంలో క్రియాశీలక పాత్ర పోషించారు మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్. ఎన్నికలకు ముందు




వైసీపీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన మహమ్మద్ ఇక్బాల్ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో సైకిల్ ఎక్కేశారు. టీడీపీ తరవున ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

టీడీపీలో చేరిన తక్కువ సమయంలోనే పార్టీవాయిస్ను బలంగా వినిపించే ప్రయత్నం చేస్తూ సక్సెస్ అయ్యారు. ఇకపోతే నందమూరి బాలకృష్ణ గెలుపుకోసం పనిచేసిన మహమ్మద్ ఇక్బాల్ను శాసనమండలికి పంపాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఇకపోతే ఎన్నికలకు ముందు వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ సీ రామచంద్రయ్య, అనంతపురం జిల్లాకు చెందిన మహ్మద్ ఇక్బాల్లు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. పార్టీ ఫిరాయింపు నేపథ్యంలో సీ రామచంద్రయ్యపై అనర్హత వేటు వేయగా.... ఇక్బాల్ రాజీనామాను శాసన మండలి చైర్మన్ ఆమోదించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు అనివార్యం అయ్యింది.

# ఏపీ అంతటా వానలే వానలు

- జోరు కురుస్తున్న వర్షాలు
- రైతులకు పని రోజులు మొదలు
- రాబోయే 3 రోజులు పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు
- ప్రకటించిన వాతావరణ శాఖ



అమరావతి... అసలైన రెయినీ సీజన్ మొదలైంది. ఇకపై దండిగా పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. వాయువ్య ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం ప్రభావంతో, ఉత్తర ఒడిశా తీరంలో వాయువ్య బంగాళాఖాతంపై అల్పపీడన ప్రాంతం ఏర్పడింది. దాని అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ వరకు విస్తరించి ఉంది. రానున్న 2 రోజుల్లో ఇది వాయువ్య దిశగా కదలే అవకాశం ఉంది. మరోవైపు గాలి కోత / షీర్ జోన్ ఇప్పుడు సుమారుగా 20ఓఎన్ పొడవునా 3.1 5.8 కిమీల మధ్య సముద్ర మట్టం ఎత్తుతో దక్షిణం వైపు వంగి ఉంటుంది. ఈ క్రమంలో రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం లలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరువులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -50 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది . శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరువులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -50 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది. ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరువులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 30 -40 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది .

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :-** శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరువులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -50 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది. ఆదివారం తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరువులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 30 -40 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది. **రాయలసీమ :-** శనివారం, ఆదివారం తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరువులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 30 -40 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది.



# చంద్రబాబు సర్కార్ పెళ్లి కానుక

### ఈ పథకానికి అర్హతలు.. కలిగే ప్రయోజనాలు ఇవే...

అమరావతి... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకం దుల్హన్. 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసింది. మైనారిటీ కమ్యూనిటీకి చెందిన అమ్మాయికి వివాహ సమయంలో కుటుంబ భారాన్ని తగ్గించేందుకు ఈ పథకం ఆర్థిక సహాయం రూపంలో ప్రయోజనాలను మంజూరు చేస్తుంది. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం అమ్మాయి వివాహ వేడుక కోసం రూ.1,00,000 అందిస్తుంది. దరఖాస్తుదారు వివాహ తేదీ నుండి ఒక నెల ముందు పథకం కోసం దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ఈ పథకాన్ని చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మంగా అమలు చేసింది. అయితే నాడు ఆర్థిక సహాయం రూ.50వేలు ఉండగా...ఈసారి దాన్ని రూ.లక్షకు పెంచింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకం దుల్హన్. 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసింది. మైనారిటీ కమ్యూనిటీకి చెందిన అమ్మాయికి వివాహ సమయంలో కుటుంబ భారాన్ని తగ్గించేందుకు ఈ పథకం ఆర్థిక సహాయం రూపంలో ప్రయోజనాలను మంజూరు చేస్తుంది. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం అమ్మాయి వివాహ వేడుక కోసం రూ.1,00,000 అందిస్తుంది. దరఖాస్తుదారు వివాహ తేదీ నుండి ఒక నెల ముందు పథకం కోసం దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ఈ పథకాన్ని చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మంగా అమలు చేసింది. అయితే నాడు ఆర్థిక సహాయం రూ.50వేలు ఉండగా...ఈసారి దాన్ని రూ.లక్షకు పెంచింది. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం దుల్హన్ పథకాన్ని అమలు చేయకుండా నిలిపివేసింది. జగనన్న పెళ్లి కానుక పేరుతో నాటి టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన రూ.50వేలను లక్షకు పెంచి ఇచ్చింది. ఇప్పుడు టీడీపీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఈ ప్రభుత్వం కూడా లక్షకు పెంచింది.

**అర్హతలు:** మైనారిటీ వర్గానికి చెందిన పెళ్లికాని అమ్మాయి అయి ఉండాలి. అవివాహిత అమ్మాయి తప్పనిసరిగా ఏపీకి చెందిన నివాసి అయి ఉండాలి. పెళ్లికాని అమ్మాయికి 18 ఏళ్లు, పెళ్లికొడుకు 21 ఏళ్లు నిండి ఉండాలి, వధువు తల్లిదండ్రుల ఆదాయం సంవత్సరానికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,50,000/- కంటే ఎక్కువ ఉండకూడదు. పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షలు మించకూడదు.

**దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన పత్రాలు:** వధువు, వరుడి డేటా ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్, వధువు, వరుడి ఆధార్ కార్డులు తప్పనిసరి, కమ్యూనిటీ సర్టిఫికేట్, రెసిడెన్స్ సర్టిఫికెట్, మ్యారేజ్ ఇన్విటేషన్ కార్డు ఓటరు ఐడి, రేషన్ కార్డు ఉంటే చాలు, ఇద్దరి బ్యాంక్ అకౌంట్ వివరాలు..ఐఎఫ్ఎస్సి కోడ్, ఎంఐసిఆర్ కోడ్, బ్రాంచ్ పేరు, ఖాతా నంబర్, ఇద్దరి తాజా ఫోటో, పాస్పోర్ట్ సైజు ఫోటో, వివాహం చేసుకున్న తర్వాత లబ్ధిదారుడు ఇద్దరి ఉమ్మడి ఫోటోగ్రాఫ్ మరియు వివాహ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలి.

**అప్లోడ్ చేయాల్సిన పత్రాలు:** వధువు ఫోటో వరుడు ఫోటో, వధువు ఆధార్ కార్డు. వరుడి ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, వివాహ కార్డు, వయస్సు ప్రూఫ్ సర్టిఫికేట్, బ్యాంక్ పాస్ బుక్.

**నోట్:** ఈ అన్ని పత్రాలను తప్పనిసరిగా స్కాన్ చేయాలి. స్కాన్ చేసిన డాక్యుమెంట్ యొక్క కనిష్ట పరిమాణం 50కెబి మరియు గరిష్టంగా 150కెబిగా ఉండాలి. లబ్ధిదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న తర్వాత వధువుకు సంబంధించిన చిరునామాను తహశీల్దార్కు ఫార్వార్డ్ చేయాలి. ఈ అప్లికేషన్ను పరిశీలించిన తహశీల్దార్ వివరాలను ధృవీకరించి అనంతరం దానిని ఆన్లైన్లో జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారికి సానుకూలంగా పంపిణీ చేయాలి.

ఇందుకు మినిమమ్ ఒక వారం రోజులు గడువు ఉంటుంది. అనంతరం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఆన్లైన్లో ప్రోత్సాహకాన్ని మంజూరు చేస్తారు. వివాహానికి ఒక నెల ముందు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వివాహానికి 10 రోజుల ముందు ప్రోత్సాహకం తాత్కాలికంగా మంజూరు చేయబడుతుంది.

# పిన్నెల్లి నేర సామ్రాజ్యాన్ని పెకిలిస్తాం

- ఇకపై రౌడీమూకలకు గడ్డు రోజులు
- తెదేపా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట: రౌడీమూకలకు ఇకపై గడ్డు రోజులేనని తెదేపా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. దానికి వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టే సంకేతమని చెప్పారు. మాచర్ల కేంద్రంగా పిన్నెల్లి నిర్మించిన నేర సామ్రాజ్యాన్ని పెకిలించాలన్నారు. తెదేపా కార్యకర్త తోట చంద్రయ్య హత్య రోజు నుంచే ఆయన రాజకీయ పతనం ప్రారంభమైందని చెప్పారు. పిన్నెల్లి సోదరుడు వెంకట్రామిరెడ్డిని కూడా త్వరగా అరెస్ట్ చేయాలన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి అండగా నిలిచిన పోలీసు సిబ్బందిపైనా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పాపికొండలు విహార యాత్రకు బ్రేక్



రాజమండ్ర : తూర్పు కనుమల్లోని దట్టమైన అడవితో కూడిన పాపికొండల పర్వతశ్రేణి అందాలు పర్యాటకుల్ని ఆకట్టుకుంటాయి. ఇవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల నడుమ ఉన్నాయి. చాలామంది యాత్రికులు పాపికొండల విహారానికి వెళ్తుంటారు. గోదావరి పై లాంచీ ప్రయాణం, జలపాతాలు, గ్రామీణ వాతావరణం అందరిని కట్టిపడేస్తాయి. రుతుపవనాల విస్తరణతో తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీలో తుఫాను హెచ్చరిక జారీ చేయడంతో పాటు గోదావరి నదిలో నీటి ఉధృతి పెరగడంతో పాపికొండలు విహార యాత్రకు బ్రేక్ పడింది. తాజాగా వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో పాపికొండల విహారయాత్రను నిలిపివేస్తున్నామని అధికారులు తెలిపారు. అనుమతి లేకుండా ఎవరైనా యాత్రకు వెళితే చర్యలు తప్పవని హెచ్చరించారు. 4 రోజుల పాటు యాత్రను నిలిపివేస్తున్నామని అధికారులు తెలిపారు. ఆ తర్వాత పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

# అగనంపూడి టోల్ గేట్ తొలగించిన స్థానికులు

- గత కొన్నాళ్లుగా టోల్ గేట్ నిర్వహణ పై తీవ్ర అభ్యంతరం
- తొలగించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే..
- స్థానికులు బలవంతంగా తొలగించడంతో పూర్తిగా నిలిచిపోయిన టోల్ వసూళ్లు

విశాఖపట్నం : మహావిశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) పరిధిలో నేషనల్ హైవే అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టోల్ గేట్ నిర్వహణ పట్ల స్థానికులు గత కొన్నాళ్లుగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. టోల్ గేట్ తొలగించాలంటూ నాలుగు రోజుల క్రిందట ఆందోళన చేసిన స్థానికులు.. నేషనల్ హైవే అథారిటీ అధికారులు పట్టించుకోకపోవడంతో బుధవారం రాత్ర పూర్తిగా టోల్ గేట్ తొలగించారు. జీవీఎంసీ పరిధిలో టోల్ గేట్ ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా ఉంటున్న ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. 2019లోనే ఈ టోల్ గేట్ ను తొలగించాలంటూ గాజువాక బార్ అసోసియేషన్, ప్రస్తుత గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు ఆదేశాలతో ఈ టోల్ గేట్ ను తొలగించారు. కొన్నాళ్లపాటు ఇక్కడ టోల్ గేట్ సేవలు నిలిచిపోయాయి. నేషనల్ హైవే అథారిటీ అధికారులు హైకోర్టు తీర్పు పట్ల సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టులో వాదనల అనంతరం మళ్లీ టోల్ గేట్ నిర్వహించుకునేలా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. 2019 జూలై, ఆగస్టు నుంచి ఈ టోల్ గేట్ కొనసాగుతూనే ఉంది. గడిచిన ఎన్నికల్లో ఈ టోల్ గేట్ వ్యవహారం మళ్లీ వెలుగులోకి వచ్చింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు కూటమి అధికారంలోకి వస్తే స్థానికుల డిమాండ్ కు అనుగుణంగా టోల్గేట్ తొలగించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ఎంపీలు సహాయంతో సమస్యను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి టోల్ గేట్ తొలగించేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. అనుకున్న విధంగానే కూటమి అధికారంలోకి రావడంతో టోల్ గేట్ తొలగించాలంటూ మంగళవారం నుంచి స్థానికులు ఆందోళన చేస్తున్నారు. పల్లా శ్రీనివాస రావు కూడా నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మాట్లాడారు. అయితే, ఈ లోగానే బుధవారం రాత్ర స్థానికులు ప్రోక్లైన్లు, ఇతర



వాహనాలతో వెళ్లి పూర్తిగా టోల్ గేట్ ను ధ్వంసం చేశారు. బూత్ లను తొలగించడంతోపాటు డివైడర్లు, గోడలను తొలగించి చదును చేశారు. దీంతో ఇక్కడ టోల్ గేట్ నామరూపాలు లేకుండా పోయింది.

ఈ వ్యవహారంపై జాతీయ రహదారి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతోపాటు ఇక్కడ నెలకొన్న సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ నుంచి వచ్చే ఆదేశాలకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. టోల్ గేట్ ను స్థానికులు పూర్తిగా తొలగించడంతో గడిచిన రెండు రోజుల నుంచి ఇక్కడ టోల్ వసూళ్లు నిలిచిపోయాయి. ప్రతిరోజు ఈ టోల్ గేట్ ద్వారా సుమారు రూ.20 లక్షల వరకు నేషనల్ హైవే అథారిటీకి ఆదాయం లభిస్తోంది. టోల్ గేట్ ను పూర్తిగా తొలగించడంతో గడిచిన మూడు రోజులు నుంచి ఇక్కడ టోల్ వసూళ్లు నిలిచిపోయాయి. అయితే ఈ టోల్ గేట్ వల్ల స్థానికులు ఇబ్బందులు పడాల్సి వస్తుండడంతో ఎప్పటి నుంచో అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నారు. 1997లో ఈ టోల్ గేట్ ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నప్పటికీ కొనసాగిస్తూనే ఉన్నారు. స్థానికులు అభ్యంతరం చెబుతున్నప్పటికీ జాతీయ రహదారుల అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. నేషనల్ హైవే అథారిటీ అధికారులు పట్టించుకోకపోవడంతో బలవంతంగానే టోల్ గేట్ ను స్థానికులు తొలగించారు.

## జగన్.. అలాంటి ఏ ఒక్కరినీ
# ఉపేక్షించేది లేదు

- ఆంధ్రా యూనివర్సిటీ (ఏయూ) ప్రతిష్ఠ దిగజార్చారు
- మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శలు

విశాఖపట్నం: ఆంధ్రా యూనివర్సిటీ (ఏయూ) ప్రతిష్ఠను జగన్ దిగజార్చారని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. వీసీగా కరుడుకట్టిన వైకాపా వాదిని నియమించారని ఆరోపించారు. ఈ మేరకు గంటా శ్రీనివాసరావు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. గాంధీ విగ్రహం పక్కనే వైఎస్ విగ్రహం పెట్టించారని.. యూనివర్సిటీని జగన్ పార్టీ కార్యాలయంగా వీసీ మార్చేశారన్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో వర్సిటీకి పూర్వ వైభవం తీసుకొస్తామని చెప్పారు. ఏయూ అంటే ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉండేది.

విద్యా ప్రమాణాల పరంగా ఎక్కడికి వెళ్లినా ఏయూ పట్టా అంటే చాలా విలువ ఇచ్చేవాళ్లు. వైకాపా అధికారంలోకి వచ్చాక విద్యా ప్రమాణాలు పడిపోయి.. ఎన్నడూ లేనంతగా నాణ్యత దిగజారిపోయేలా చేశారు. పవిత్రమైన విద్యా సంస్థను ఫక్తు రాజకీయ కేంద్రంగా మార్చేశారు. రూ.కోట్ల నిధులను స్వాహా చేశారు. జగన్.. దేవాలయంలాంటి యూనివర్సిటీని భ్రష్టు పట్టించిన ఏ ఒక్కరినీ ఉపేక్షించేది లేదు అని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## ఏయూ వీసీ ప్రసాద్‌రెడ్డి,
# రిజిస్ట్రార్ రాజీనామా

విశాఖ: ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ స్టీఫెన్సన్ తమ పదవులకు రాజీనామా చేశా రు. ఇన్చార్జ్ రిజిస్ట్రార్గా ప్రొ. కిశోర్బా బు బాధ్యతలు స్వీకరించారు. గత ఐదేళ్లలో ఏయూ వీసీ ఆచార్య పీవీ జీడీ ప్రసాదరెడ్డి యూనివర్సిటీని భ్ర ష్టు పట్టించారంటూ విద్యార్థి సంఘా లు, ప్రజా సంఘాల నేతలు డిమాం డ్ చేస్తున్న విషయం తెలిసిందే.

అంతేకాకుండా, వీసీ ఛాంబర్ను, వర్సిటీని వైకాపా కార్యాలయంగా మార్చేశారని, వైకాపా పెద్దల కనుసన్నల్లోనే పనిచేశారనే అభియోగాలు ఉన్నాయి. వైకాపా గెలువు కోసం పరిశోధకులను ఉపయోగించుకున్నారన్న ఆరోపణల నేపథ్యంలో కొత్త ప్రభుత్వం రావడంతో వీసీ తన పదవికి రాజీనామా చేశారు.

## వైసీపీ హింసా రాజకీయాలపై
# కూటమి ఫోకస్?

- జగన్ పాలనలో అధికార దుర్వినియోగం, స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం
- గత 5 ఏళ్ల అరాచకాలు, అక్రమాలు, దాడులు, తప్పుడు కేసులపై వివరాల సేకరణ
- బాధితులనే నిందితులను చేస్తూ పెట్టిన తప్పుడు కేసుల, కారకులపై నివేదిక రెడీ




అమరావతి: వైసీపీ పాలనలో జరిగిన హింసా రాజకీయాలు, అధికార దుర్వినియోగం, స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజంపై కూటమి ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. గత 5 ఏళ్ల అరాచకాలు, అక్రమాలు, దాడులు, తప్పుడు కేసులపై వివరాలను ప్రభుత్వ పెద్దలు సేకరిస్తున్నట్టు తెలుస్తోంది. బాధితులనే నిందితులను చేస్తూ పెట్టిన తప్పుడు కేసులు, కారకులపై నివేదికలను ప్రభుత్వం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. నిబంధనలు మీరిన వైసీపీతో అంటకాగిన అధికారులపై నిబంధనల ప్రకారమే చర్యలకు కసరత్తు నిర్వహిస్తోంది. పోలీసు శాఖ సహా అన్ని శాఖల్లో జరిగి నాటి అధికార దుర్వినియోగంపై డాటా సేకరణ చేస్తున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలపై అణిచివేత, హింసకు పాల్పడిన ఘటనలపై ఆరా తీస్తున్నారు. నర్సీపట్నం డాక్టర్ సుధాకర్, కాకినాడ డ్రైవర్ సుబ్రహ్మణ్యం, నంద్యాల అబ్దుల్ సలాం, బాపట్ల అమర్నాథ్ గౌడ్, పలమనేరు మిస్బా, కావలి కరుణాకర్ వంటి ఘటనలపై నివేదికలను ప్రభుత్వం తెప్పించుకుంటోంది.

టీడీపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి, నాటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసంపై దాడి, నాయకులు, కార్యకర్తలు, వారి ఇళ్లపై జరిగిన దాడులు, వాటి వెనుక ఉన్న శక్తులపై ఆరా తీస్తున్నట్టు సమాచారం. గత 5 ఏళ్లలో హత్యకు గురైన టీడీపీ కార్యకర్తలు, ఆయా ఘటనలపై నమోదైన కేసుల పురోగతిపై ప్రభుత్వ పెద్దలు నివేదికలు తెప్పించుకున్నట్టు తెలుస్తోంది. ఆయా ఘటనలపై నమోదైన కేసులు, వాటి ప్రస్తుత స్టేటస్ పైనా నివేదికలు కోరినట్టు సమాచారం. అధికార అండతో ప్రైవేటు ఆస్తులు, గనులు, వ్యాపారాలు స్వాధీనం చేసుకున్న వారి జాబితాను ఆయా శాఖలు సిద్ధం చేస్తున్నాయి.

రాష్ట్ర స్థాయిలో జరిగిన ప్రభుత్వ దోపిడీ, ఆయా నియోజకవర్గాల్లో జరిగిన ఎమ్మెల్యేల, ఎంపీల అక్రమాలపై, ప్రభుత్వ టెర్రరిజంపై విడివిడిగా ప్రభుత్వానికి నివేదికలు అందాయి. ఇప్పటికే బయటకు వచ్చి నాటి ప్రభుత్వ అక్రమాలపై పలు చోట్ల సామాన్య ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారు. ఒక్కొక్కటిగా అన్ని అక్రమాలను ప్రజల ముందు పెట్టి.. చట్టబద్ధంగానే చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో కూటమి ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది.

సూర్య
విజయవాడ
శనివారం
29 జూన్ 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

డిజిటల్ యుగపు భారతీయ యువతీయువకులు సహితం మనదైన సాంప్రదాయ వివాహ వ్యవస్థను కాదని "పెళ్లి కాని ప్రసాదు"ల వలె మిగిలిపోతున్నారు. నేటి యువత పెళ్లి చేసుకోవడానికి ఇష్టపడడం లేదని, పరిణయం అంటేనే మోయలేనంత బరువు అని విచిత్రంగా, ప్రకృతి నియమాలకు వ్యతిరేకంగా ప్రవర్తించడం చూస్తున్నాం. నయా జమానా యువత పెళ్లిని 30 ఏండ్లు దాటే వరకు వాయిదా వేయడం లేదా వివాహమే వద్దంటూ కఠిన నిర్ణయాలను తేలికగా తీసుకుంటూ భీష్మించుకొని కూర్చుంటున్నారు. ఆధునిక యువతీయువకులు సమాజ కట్టుబాట్లు కాదని, ఒంటరి జీవితాలను ఆహ్వానిస్తూ బ్రహ్మచారులుగా కాలం గడుపుతూ, స్వేచ్ఛను పొందుతూ సుఖపడుతున్నామని భ్రమపడుతున్నారు.

1997 – 2012 మధ్య జన్మించిన 12 – 26 ఏండ్ల వయస్సు ఉన్న "జూమర్స్ లేదా జెనరేషన్ జెడ్" యువత తమ ఉన్నత

## వివాహం వద్దంటున్న యువభారతం

చదువులు, ఆకర్షణీయ ఉద్యోగాల్లో స్థిరపడాలనే లక్ష్యంతో వివాహాలను వాయిదా వేయడం లేదా పెళ్లి అనే సంకెళ్లకు దూరంగా ఉండడానికి సిద్ధ పడుతున్నారు. నేటి డిజిటల్ సమాజంలో యువతీయువకులు సమాన ఉద్యోగాలు చేయడం, ఉన్నత చదువులు చదవడంతో వయస్సు ముప్పై దాటి ముదిరి పోవడం, పెళ్లి పట్ల ఆసక్తి కొరవడడం, లింగ సమానత్వం అంటూ పట్టుకొని కూర్చోవడం, పెళ్లి జరిగినా కొద్ది రోజుల్లోనే విడాకులతో విడిపోవడం సర్వసాధా రణం అవుతున్నది. కుదుర్చిన పెళ్లిళ్లు పలుచబడడం, ప్రేమ పెళ్లిళ్లు పెరిగి పోవడం, పెళ్లి వద్దంటూ ఓ వైపు, సహజీవనమే ముద్దంటూమరో వైపు కుటుంబ వ్యవస్థలకు స్వస్తి పలికి కొత్త దారులు తొక్కడం తల్లితండ్రులను కలిచి వేస్తున్నది.

15 – 29 ఏండ్ల భారతీయ యువతలో 23 శాతం మంది పెళ్లి అంటే ఇష్టపడడం లేదని, 2005 – 06లో 20 ఏండ్ల యువతులు 72.4 శాతం వివాహాలు చేసుకోగా, 2019 – 20లో 52.8 శాతం మహిళలు పెళ్లిళ్లు చేసుకున్నట్లు తెలుస్తున్నది. 2019–20లో 25 ఏండ్ల వయస్సున్న యువకులు 42.9 శాతం, 83 శాతం మహిళలు వివాహాలు చేసుకున్నట్లు స్పష్టం అవుతున్నది. 2019 వివరాల ప్రకారం ఉత్తర భారతంలో పెళ్లిళ్లు చేసుకోని 15 – 29 ఏండ్ల యువత జమ్ము–కాశ్మీర్లో అత్యధికంగా 29.1 శాతం, పంజాబ్లో 25 శాతం, ఢిల్లీలో 26.5 శాతం, యూపీలో 26.7 శాతం మంది ఉన్నట్లు వివరించబడింది. దక్షిణ భారత రాష్ట్రాల్లో తమిళనాడులో 20.2 శాతం, ఏపీలో 20.7 శాతం, కేరళలో 18.3 శాతం యువత పెళ్లికి దూరంగా ఉన్నారు.

యువతీయువకులు స్వేచ్ఛ, స్వతంత్రత పేరుతో వివాహ బంధాలను తిరస్కరించడం జరుగుతోంది. పెళ్లి వల్ల కుటుంబ భారం పడుతుందని, ఆనంద క్షణాలకు అడ్డుకట్ట పడుతుందనే విచిత్ర ఆలోచనల వలయంలో నేటి యువత బందీలు అవుతున్నారు. చదువులు, ఉద్యోగాలు, వ్యక్తిగత ఎదుగుదల, స్వీయ–ఆవిష్కరణలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం, స్థిరపడిన తర్వాతనే పెళ్లి చేసుకుంటామని మంకుపట్టు పడడం చూస్తున్నాం. పెళ్లి జరిగితే వ్యక్తిగత ఎదుగుదల ఆగి పోతుందని అభిప్రాయపడుతున్నారు. గత దశాబ్ద కాలంలో ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, పట్టణీకరణ, భూమి కుగ్రామంగా మారడం, పలు జాతీయ అంతర్జాతీయ ఆచార వ్యవహారాలకు పరిచయం కావడం లాంటి చట్రాల్లో బంధించబడిన భారతీయ యువత అసాధారణ ఆలోచనల్లో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. సాంప్రదాయ కట్టుబాట్లు ముళ్ల కంచెల వలె భావించబడుతున్నాయి. పెళ్లంటూ నూరేళ్ల మంట అంటున్నారు. పెళ్లాం అంటే జీవితకాల మోయలేని భారమని అనుకుంటున్నారు. భర్త అంటే భార్యతో సమానంగా పని చేయాలని యువతులు సమానత్వ పాఠాలు బోధిస్తున్నారు. చిన్న చిన్న విభేదాలకు సహితం విడాకులు జరుగుతున్నాయి. సర్దుకు పోవడం మరిచిన నేటి యువత వివాహాన్ని వద్దంటూ ఆధునిక ప్రపంచ పోకడల్లో మునిగి తేలుతున్నారు. తమని అర్థం చేసుకునే యువతి లేదా యువకుడు దొరకడం లేదని కుంటి సాకు చూపుతున్నారు. లైంగిక వాంఛ తీర్చుతోవడానికి పెళ్లికి దూరంగా సహజీవనం లేదా దీర్ఘకాలిక భాగస్వామ్యాలతో బతుకులు గడుపుతున్న అకాలమిది. మానసిక ఆరోగ్యం, భావోద్వేగ అవలక్షణాల ఆందోళనలతో వివాహాలకు దూరమవుతున్నారు నేటి యువత. ఆర్థిక స్వాతంత్ర్యం పోతుందని కూడా మూడుముళ్లకు ముక్కు విరుస్తున్నారు. గత సంబంధాల గాయాలతో కొందరు పరిణయమాడడానికి విముఖత వ్యక్తం చేస్తున్నారు. పెళ్లి తర్వాత పిల్లల్ని కనడం, వారిని పెంచే బాధ్యత మీద పడుతుందనే వాదనతో యువతీయువకులు మూడుముళ్ల బంధాన్ని వద్దంటున్నారు. పెళ్లి చేసుకోకుండా పిల్లల్ని కనడం లేదా విడాకులతో సింగిల్ పేరెంట్గా గడపడం సర్వసాధారణ మయ్యింది. కుటుంబ పెద్దల బలవంతంతో పెళ్లి జరిగినా సర్దుకు పోవడానికి ఓపిక లేని కారణంగా కొద్ది రోజులు/నెలల్లో చిన్న చిన్న సమస్యలకు జడిసి విడాకుల పరిష్కారాలతో విడిపోతున్నారు. వివాహమంటే పవిత్ర బంధమని, కుటుంబానికి వివాహం పునాది అని నేటి యువత జ్ఞానోదయం చేసుకోవాలి. భార్యాభర్తలు అంటే కుటుంబ బండికి జత ఎడ్లని, తమ ఉనికికి అమ్మనాన్న అన్యోన్య బంధం కారణమని తెలుసు కోవాలి. పెళ్లి అంటే జీవితకాల మంటకాదని, నూరేళ్ల సుఖ సంతోషాల వేదికని గమనించాలి. వివాహంతో ఏకమైన జంట సర్దుకు పోవడం నేర్చుకొని కుటుంబాన్ని ప్రేమ మందిరంగా మలుచుకోవాలి. పెళ్లి చేసుకోకపోవడం ప్రకృతి నియమాలకు విరుద్ధమని తెలుసుకోవాలి. నేటి యువత యుక్త వయస్సులో మూడుముళ్ల బంధంతో ఏకమై రేపటి తర నిర్మాతలుగా నిలవాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# అక్షరంపై వివక్ష ఎందుకో?

- సంక్షేమానికి దూరమైన జర్నలిస్టు
- బాబు, వైఎస్ పాలనలో సంక్షేమం
- జగన్ ఏలుబడిలో దుర్భిక్షం
- ఆంధ్ర ప్రదేశ్లో జర్నలిస్టు బతుకు భారం



-హేమచందర్ కొలిపాక
91 94400 21108

చంద్రబాబు.. జర్నలిస్టుల మీద వ్యతిరేకత లేని వాడు. కొన్ని పత్రికల యాజమాన్యాల మీద అపార ప్రేమగలవాడు..

– వైఎస్ రాజశేఖరరెడ్డి... 'ఆ రెండు' పత్రిక యాజమాన్యాల మీద అసంతృప్తి తప్ప, జర్నలిస్టుల మీద అభిమానం గలవాడు..

–జగన్మోహన్ రెడ్డి.. సొంత పత్రిక ఉన్నా పత్రికా యాజమాన్యాల మీద ద్వేషాన్ని జర్నలిస్టుల మీద కనబర్చినవాడు..

జర్నలిస్టుల మీద ముగ్గురు ముఖ్యమంత్రుల వైఖరి ఇది. కొన్ని దశాబ్దాల కిందటి వరకు జర్నలిజం అనేది ఒక ప్రవృత్తి. స్వాతంత్ర్యానికి పూర్వం నాటి పత్రికలకు ప్రజలే వార్తలు పంపించేవారు. ఉత్తరాంధ్ర కేంద్రంగా ప్రారంభమైన ఒక పత్రిక ధర్మమా అని జర్నలిజంలో విలువల పతనం ప్రారంభమైంది. ఆ తర్వాత వచ్చిన పలు పత్రికల యాజమాన్యాలు విలువలను మరింత దిగజార్చే క్రమానికి తమవంతు సహకారమందించాయి.

**వేతనాల్లేని రాతగాడు :** స్వాతంత్ర్యోద్యమంలో అక్షరం ప్రభావం గుర్తించి ప్రకాశం పంతులుగారు సొంత పత్రికను స్థాపించారు. స్వాతంత్ర్యానంతరం పదవిన్యాసాల తీవ్రతను గుర్తించిన ఇందిరమ్మ ఎమర్జన్సీ విధించి రాతగాళ్లను నియంత్రించాలని ప్రయత్నించింది. అదే సమయంలో వారిని తనకు అనుకూలంగా మరల్చుకునే ప్రయత్నమూ చేసింది. అందుకే పాత ఆంధ్రజ్యోతి వ్యవస్థాపకుడు కేఎల్ఎన్ ప్రసాద్కు సుమారు 17 ఏళ్లపాటు రాజ్యసభ సభ్యుడిగా కాంగ్రెస్ అవకాశమిచ్చింది. కొన్ని దశాబ్దాల కిందటి వరకు జర్నలిస్టులకు వ్యక్తిగతంగాను, వృత్తిపరంగా సమాజంలో విలువ, గౌరవం ఉండేది. జర్నలిస్టుల్లో స్టాఫ్ రిపోర్టర్, బ్యూరో, డెస్క్ జర్నలిస్టులు (సబ్ ఎడిటర్లు) వేతనంపై పని చేస్తారు. మండల స్థాయిలో, జిల్లా కేంద్రాల్లో పని చేసే విలేకర్లకు వేతనాలు ఉండవు. కొన్ని పత్రికల్లో ప్రచురితమైన వార్తల ఆధారంగా డబ్బులు చెల్లిస్తారు. గతంలో పత్రికల్లో యాడ్స్ సేకరణ బాధ్యత విలేకరులది కాదు. కానీ విలేకరులు యాడ్స్ సేకరిస్తే కమిషన్ చెల్లించేవారు. కొన్ని పత్రికల్లో అవేవీ ఉండవు. జర్నలిస్ట్ అనే గుర్తింపు కోసమే అత్యధికులు పని చేస్తున్నారన్నది వాస్తవం. తెలుగుదేశం అధినేత ఎన్టీ రామారావు విజయం సాధించడంలోను, వెన్నుపోటుకు గురై అధికారంకోల్పోవడంలోను పత్రికల పాత్ర గణనీయంగా ఉంది. చరిత్రలో మరి చిపోలేని కొన్ని ఘట్టాల్లో రాజకీయంగా పత్రికా యాజమాన్యాల పాత్ర కీలకం. యాజమాన్యాల రాజకీయాలకు అనుగుణంగా వార్తలు రాయాల్సిన బాధ్యత విలేకరులపై పడిరది. ఏ రోటికాడ ఆ పాట పాడమన్నట్లు... ఏ మీడియాలో పని చేస్తే ఆ యాజ మాన్యరాజకీయవిధానాలకు అనుగుణంగా అక్షరాలు కూర్చడం, గొంతు సవరిం చడం అనివార్యమైంది.

**బాబు 'బస్పాస్'..** గత కొన్ని దశాబ్దాలుగా స్థానిక విలేకరులకు అక్కడి అధికారులు, రాజకీయ నాయకులతో ఉన్న పరిచయాల రీత్యా లబ్ధి పొందేవారు. కానీ, జర్నలిస్టు సమూహానికి లబ్ధి కలిగించిన తొలి రాజకీయ పాలకుడు నారా చంద్రబాబు నాయుడు. గతంలో ఒకే జర్నలిస్టు సంఘం ఉండేది. ఆ ఒక్క సంఘం ఉన్నపుడే జర్నలిస్టులకు అక్రిడిటేషన్లతో పాటు బస్ పాస్లు మంజూరయ్యాయి. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేసిన చంద్రబాబు అంటే అతిశయోక్తి కాదు. ప్రెస్ అకాడమీ ఏర్పాటు, మండల విలేకరులకు బస్పాస్, ప్రమాద బీమా, హెల్త్కార్డులు.. ఇలా జర్నలిస్టులకు ఏం కావాలంటే అవి ఇచ్చారు. ఏకకాలంలో ఇటు జర్నలిస్టులకు, అటు పత్రిక యాజమాన్యాలకు లబ్ధి చేకూర్చారు.

**వైఎస్ 'హాస్పిట్' :** తెలుగునాట ప్రముఖ రెండు దినపత్రికలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక వాణి వినిపించే తరుణంలో, వైఎస్ రాజశేఖరరెడ్డి ఆ పార్టీ తరపున చేసిన పాదయాత్రకు అనివార్యంగా ప్రచారమివ్వాల్సి వచ్చింది. ఆయా యాజమాన్యాలకు నచ్చినా, నచ్చకపోయినా, ఎన్టీఆర్ రాజకీయాల్లో వచ్చిన తొలి రోజుల్లో ఆ వార్తల కోసం పత్రికలను ప్రజలు ఎలా ఎదురుచూసేవారో, వైఎస్ పాదయాత్ర వార్తల కోసం అలా ఎదురుచూసారు. యాజమాన్యాల రాజకీయ విధానాలు ఎలా ఉన్నా ప్రతి పత్రికలోనూ వైఎస్ వార్తలు తప్పనిసరిగా కనిపించేవి. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా 'ఆ రెండు పత్రికలు'ను విమర్శించడం మాన లేదు. 'పత్రికా స్వేచ్ఛ అనేది పనిచేసే విలేకరులకు కానీ, పత్రికా యాజమా న్యాలకు కాద'న్నది వైఎస్ అభిప్రాయం. పలు సందర్భాల్లో ఆయన ఆ మాట నొక్కి వక్కాణించేవారు. జర్నలిస్టులు వేరు, యాజమాన్యాలు వేరన్న స్పష్టమైన అవగాహన ఉన్న పాలనాదక్షత గలవాడు వైఎస్ రాజశేఖరరెడ్డి. చంద్రబాబు ఏలుబడిలో జర్నలిస్టుల సంక్షే మానికి అమలు చేసినవాటిని యదాతథంగా కొనసాగిస్తూనే, సొంతి ల్లు కల నెరవేర్చేందుకు చర్యలు తీసుకున్నారు. అధికారులతో ఉన్న పరిచయాలతో ఇళ్ల స్థలాలు పదేపదే పొందిన జర్నలిస్టులు ఎందరో ఉన్నారు. అదే సమయంలో ఒక్క సెంటు జాగా కూడా పొందలేని అర్హుల్కైన పాత్రికేయులూ ఎందరో ఉన్నారు. ఇది ఇప్పటికీ అదే పరిస్థితి. వ్యక్తిగతంగా కాకుండా, సొసైటీగా ఏర్పడితే ఇళ్ల స్థలాలు కేటాయించాలన్న ప్రాతిపదికన వైఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా జర్నలిసులు, బ్యూరోక్రాట్లు, ప్రజాప్రతినిధులకు ఇళ్ల స్థలాలను కేటాయించింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లోని ప్రతి జిల్లాలోను జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలు ఏర్పడ్డాయి. శ్రీకాకుళం జిల్లాలో ఏర్పడిన జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో పలువురికి ఇళ్ల స్థలాలు కేటాయించి రిజిస్ట్రేషన్లు కూడా చేశారు. ఇంకా ఎందరో జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే, రాష్ట్రంలో పలు జిల్లాల్లో జర్నలిస్టు సంఘాల మధ్య, జర్నలిస్టుల మధ్య ఉన్న విభేదాలతో రిజిస్ట్రేషన్లు జరగలేదు. పలు చోట్ల కోర్టుల కెక్కారు. దీంతో ప్రభుత్వం ఇచ్చిన ఇంటినీ నిలబెట్టుకోలేకపోయారు. చివరికి సుప్రీం తీర్పు జర్నలిస్టులకు అనుకూలంగా వచ్చినా భాగ్యనగర్ పాత్రికేయులు మాత్రం పాహిమాం ప్రభూ అంటూ పాలకుల చుట్టూ తిరుగుతున్నారు.

**రాష్ట్ర విభజన తర్వాత...** రాష్ట్ర విభజన తర్వాత జర్నలిస్టుల పరిస్థితి దయనీయంగా మారింది. ఒకప్పుడు జర్నలిస్టుల పట్ల సానుకూలంగా వ్యవహరించిన చంద్రబాబు, విభజన తర్వాత స్పందించలేదు. జర్నలిస్టుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించారు. పత్రికా యజమానులే తాను చెప్పినట్లు రాస్తుంటే, జర్నలిస్టులేం చేస్తా రన్న భావన ఆయనలో కనిపించింది. రాష్ట్ర విభజన నాటికే 'సాక్షి' పత్రిక ప్రజల్లోకి వెళ్లడం, టీడీపీ వ్యతిరేకతకు ప్రాధాన్యమివ్వడం పెరిగింది. దీంతో 'సాక్షి' పత్రికను అధికారిక కార్యక్రమాలకు ప్రభుత్వం బహిష్కరించింది. 'సాక్షి' టీవీ ప్రసారాలు నిలిపివేయడంపై జర్నలిస్టు సంఘాలు ఆందోళన చేపట్టడంతో ప్రభుత్వం పునరుద్ధరించింది. 2019 ఎన్నికల ముందు చంద్రబాబు జర్నలిస్టులకు ట్రిబుల్ బెడ్రూం ఇళ్లు హామీ ఇచ్చారు.

**జగన్కు చెల్లని రత్నం జర్నలిస్ట్...** వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్నాల్లో జర్నలిస్టులూ ఉన్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులకు మంచిరోజులు వచ్చాయని భావించిన వారంతా నిరాశకు గురయ్యారు. సొంత పత్రిక ఉన్న జగన్మోహన్ రెడ్డికి గ్రామీణ పాత్రికేయుల ఇబ్బందులు తెలుసని, అక్రిడిటేషన్లు, ఇతర అంశాల్లో తమకు మేలు జరుగుతుందని ఆశించారు. జగన్ ప్రభుత్వం రాకతో 'పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు' తయారైంది జర్నలిస్టుల పరిస్థితి. ఒక సినిమాలో హీరోయిన్ నగ్మాకు వెయిటర్ను చూసినా, ఆటో డ్రైవర్ను చూసినా.. ఎవరిని చూసినా హీరో రజినీకాంత్ ముఖమే కనిపిస్తుంది. అలాగే ప్రతి జర్నలిస్టులోనూ ఏబీఎన్ రాధాకృష్ణ, ఈనాడు రామోజీరావు వ్యతిరేక పత్రిక యజమానులనే జగన్ చూసారు. అందుకే గతంలో ఏ ప్రభుత్వమూ ప్రదర్శించని కాఠిన్యాన్ని చూపారు. అక్రిడిటేషన్లను కఠినతరం చేసారు. దీంతో ఏ ప్రభుత్వ పథకమూ పొందలేని వర్గంగా పాత్రికేయులు మారారు. నవరత్నాల్లో చెల్లుబాటు కాని రత్నంగా జర్నలిస్టులు మిగిలిపోయారు. అక్రిడిటేషన్ పాలసీ రూపకల్ప నకే మూడు నాలుగు కమిటీలను వేసిన ఘనత జగన్ సర్కార్ది. ఎన్నికల ముందు ప్రకటించిన ఇళ్ల పథకానికి కూడా అక్రిడిటేషన్తో ముడిపెట్టి మొండి చేయి చూపారు.

**స్థానిక పత్రికల పట్ల కరుకుదనం...** జర్నలిస్టు సంఘాల మధ్య విభేదాలు, జగన్ ప్రభుత్వ వ్యతిరేకతతో స్థానిక దినపత్రికలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యాయి. వివిధ పత్రికల్లో జర్నలిస్టుగానో, ఇతర విభాగాల్లోనో పనిచేసిన అనుభవంతో పలువురు స్థానిక దినపత్రికలను ప్రారంభించారు. ఈ పత్రికల పట్ల వైఎస్ రాజశేఖరరెడ్డి సానుకూల దృక్పథం ప్రదర్శించారు. ఆ పత్రికలకు యాడ్స్ ఇచ్చేవారు. భూసేకరణ ప్రకటన, ప్రభుత్వ ప్రకటనలతో పాటు తమకున్న పరిచయాలతో అటు రాజకీయ, ఇటు వాణిజ్య, ఇతర సంస్థల నుంచి యాడ్స్ సంపాదించి పత్రికను నిర్వహించేవారు. వైఎస్ మరణానంతరం స్థానిక పత్రికల మనుగడ దినదినగండమైంది. చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి ఇద్దరూ రాజకీయ వైరుధ్యాలున్నవారైనా, స్థానిక పత్రికల పట్ల మాత్రం కరుకుదనం ప్రదర్శించారు. 2019 ఎన్నికల ముందు చంద్రబాబు తీరుతో విసిగిపోయిన మీడియా ప్రధానంగా, జగన్కు విపరీత ప్రచారం కల్పించింది. ప్రజల్లో జగన్కు సానుకూల వాతావరణం కల్పించడంలో వాటి పాత్ర అపారం. ప్రింట్ కాని పేపరు పేరుతో తాము జర్నలిస్టులమని చెబుతూ తిరిగే వారి సంఖ్యకూ లోటు లేదు. వారిని కట్టడి చేస్తేనే మీడియాకు గౌరవమని భావించే జర్నలిస్టులూ ఉన్నారు. అందుకే జగన్ ప్రభుత్వం అక్రిడిటేషన్ల మంజూరుకు నిబంధనలు కఠినం చేసినా స్వాగతించారు. చివరికి ఆ అక్రిడిటేషన్ల కమిటీలో జర్నలిస్టుల ప్రతినిధులే లేకుండా చేయడాన్ని నిరసించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదు. అన్నింటికీ అక్రిడి టేషన్తో ముడిపెట్టి, ఆ అక్రిడిటేషన్కు సవాలక్ష నిబంధనలు పెట్టారు. ఏ విధమైన ప్రభుత్వ ప్రకటనలు లేకుండా పత్రిక నిర్వహణ ఆర్థికంగా ఎంత భారమో తెలియని వారే జగన్ సలహాదారులు కావడం, వారు జర్నలిస్టు సంఘ నాయకులు కావడం పాత్రికేయుల దౌర్భాగ్యం. జగన్ సలహాదారుల్లో జర్నలిస్టు సంఘ నాయకుడు దేవులపల్లి అమర్తో పాటు పలువురు జర్నలిస్టులు ఉన్నా ఉపయోగం లేకపోయింది. సలహాదారుల సలహాలను జగన్ స్వీకరించకపోవడంతోనే సీనియర్ జర్నలిస్టు కె.రామచంద్రమూర్తి ఏపీ ప్రభుత్వ సలహాదారు పదవికి రాజీనామా చేసినట్లు వార్తలొచ్చాయి. కారణాలేం కానీ, జగన్ తరపున వాణి వినిపించడం వల్ల జర్నలిస్టు నాయకుడు దేవులపల్లి అమర్ విమర్శలకు గురయ్యారు.

**జగన్ తీరుతో నష్టం..** జగన్ ప్రభుత్వంలో నష్టపోయినవాళ్లలో జర్నలిస్టులే అధికులని ఐజేయూ నాయకుడు నల్లి ధర్మారావు అన్నారు. నవరత్నాల్లో ఒక రత్నంగా జర్నలిస్టులను పేర్కొని, తీరా పథకాలు వర్తింప జేయాల్సి వచ్చేటప్పటికి అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులేనని షరతు విధించారన్నారు. అక్రిడిటేషన్ పాలసీ రూపకల్పనకు మూడు నాలుగు కమిటీలు వేసారు తప్ప, జర్నలిస్టులకు ఉపయోగపడేలా పాలసీ రూపొందించలేదు. గత ప్రభుత్వాల నుంచి సంప్రదాయబద్ధంగా వస్తున్న పాత్రికేయుల సంక్షేమ చర్యలు కొనసాగించకపోగా, అక్రిడిటేషన్ వల్ల చిన్న, మధ్యతరహా పత్రికలు నష్టపోయేలా జగన్ ప్రభుత్వం వ్యవహరించిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నికల ముందు ప్రకటించిన ఇళ్ల పథకానికి సంబంధించి అక్రిడేటెడ్ జర్నలిస్టులంటూ కొర్రీలు వేసారన్నారు. ఒక జర్నలిస్టులకు పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన ఇల్లు ఉన్నా, భార్య ఉద్యోగి అయినా ప్రభుత్వ ఇంటి పథకానికి అనర్హుడిగా పేర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వ ప్రకటనలు నిలిపివేసి చిన్న, మధ్యతరహా పత్రికలను నష్టపరిచారని నల్లి ధర్మారావు ఆవేదన వ్యక్తం చేసారు.

**జర్నలిస్టు.. ఓ అనాథ!** ఇటు బ్లూ మీడియా కానీ, అటు ఎల్లో మీడియా కానీ... ఆయా యాజమాన్యాల రాజకీయ దృక్పథాలకే పరిమితమయ్యాయే తప్ప, జర్నలిస్టు కోణంలో వార్తలు ఇవ్వడంలోను, జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచించడంలోను విఫలమయ్యాయి. పాలకుల చుట్టూ సలహాదారులుగా చేరిన జర్నలిస్టులూ తామ రాతగాళ్లమన్న స్పృహకోల్పోయి భజనగాళ్లుగా మారడమే జర్నలిజం దురదృష్టం! పాలనాపగ్గాలు చేపట్టిన తొలినాళ్లలో జర్నలిస్టుల పాలిట వరాలు కురిపించిన చంద్రబాబే మళ్లీ ముఖ్యమంత్రి కావడంతో నాటి జర్నలిజ సంక్షేమం కొనసాగుతుందని 'కలం'కారులు ఆశిస్తున్నారు

# మీ అవసరాల కొద్దీ సంప్రదాయాలు మారాలా ?

- సంఖ్యా బలంతో సంబంధం లేకుండా విపక్ష హోదానా?
- లేదంటే అసెంబ్లీకి రానన్నన్నవిధంగా బెదిరింపు ధోరణి లేఖ
- వైసిపీ అధినేత వికృత రాజకీయాలకు నిదర్శనం
- లేవనెత్తిన అంశాలన్ని తప్పులని చూసుకోరా?
- ప్రజాతీర్పును అవమాన పరిచేదిగా హోదాలేని విపక్షనేత ప్రవర్తన



నీరుకొండప్రసాద్
9849625610

సభ్యుల సంఖ్యా బలంతో సంభందం లేకుండా తనకు ప్రతిపక్ష హోదా కల్పించాలని ఎలా అడుగుతారు జగన్ రెడ్డి?మీ అవసరాల కొద్దీ సంప్రదాయాలు ఎప్పటికప్పుడు మార్చాలా?మీరు అధికారంలో వున్నప్పుడు సాంప్రదాయాలు ఒకలా?మీరు ప్రజల ఛీత్కారానికి గురి అయినప్పుడు సాంప్రదాయాలు మరొకలా మార్చాలా? తన బాధను జనం బాధగా చిత్రించి ప్రతిపక్ష హోదాకోసం పడరాని పట్లు పడుతున్నాడు జగన్ రెడ్డి.అసెంబ్లీలో తనకు ప్రతిపక్ష నేత హోదా కల్పించాలని, లేకుంటే సభకు వచ్చి ఉపయోగం ఉండదని బెదిరిస్తున్నట్లు మాజీ సీఎం జగన్ రెడ్డి స్పీకర్ అయ్యన్న పాత్రుడికి లేఖరాయడం జగన్ వికృత రాజకీయాలకు నిదర్శనం. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా వైసిపిని 11 సీట్ల లో మాత్రమే గెలిపించారు. జగన్ రెడ్డికి ప్రతిపక్ష నేత హోదా దక్కాలి అంటే కనీసం పది శాతం సీట్లలో అంటే,18 స్థానాల్లో విజయం సాధించాలి. కానీ అందుకు ఏడు స్థానాలు తగ్గాయి. దీంతో స్పీకర్ ఆయన్ను సభలో వైసీపీ శాసనసభాపక్ష నేతగా గుర్తిస్తారు తప్ప, ప్రతిపక్ష నేతగా గుర్తించే అవకాశమే లేదు. అయినా కానీ తనకు విపక్ష నేత హోదా ఇవ్వాల్సిందేనని, లేదంటే అసెంబ్లీకి రానన్నన్నవిధంగా బెదిరింపు ధోరణిలో జగన్ స్పీకర్కు లేఖ రాశారు. కొత్త అసెంబ్లీ సమావేశాల తొలిరోజు మాజీ ముఖ్యమంత్రినైన తనను సీఎం చంద్రబాబు తర్వాత కాకుండా మంత్రుల తర్వాత ఎమ్మెల్యేగా ప్రమాణం చేయించడం అసెంబ్లీ పద్ధతులకు విరుద్ధమని, తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకూడదని ముందుగానే నిర్ణయించుకున్నారని, విపక్షంలో ఎవరికి ఎక్కువ సీట్లు ఉంటే వారికి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని చట్టంలోఉందని,ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే పది శాతం సీట్లు ఉండాలని చట్టంలో ఎక్కడా లేదని. పార్లమెంటులో గానీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గానీ ఈ నిబంధన పాటించలేదంటూ లేఖ రాశారు. సభలో ప్రజల సమస్యలను ప్రస్తావించాల్సిన బాధ్యత నాపై ఉందని, ఈ పరిస్థితుల్లో ప్రతిపక్ష హోదా లేకుండా కేవలం 11 మంది సభ్యుల పార్టీగా చూస్తే సభా కార్యకలాపాల్లో పాల్గొనడం వల్ల ఉపయోగమేంటి? అంటూ స్పీకర్కు పచ్చి అబద్దాలతో జగన్ లేఖ రాశారు. కానీ ఆయన రాసిన అబద్దాలు చూస్తే పర్వతనేని ఉపేంద్ర 1984లో లోక్సభ సభ్యుడు కాదు. ఆ ఏడాది ఆయన రాజ్యసభకు మొదటిసారి ఎన్నికయ్యారు. అట్లాగే 1994లో ఉమ్మడి ఏపీ అసెంబ్లీలో పి.జనార్ధన్రెడ్డిని ప్రధాన ప్రతిపక్ష నేతగా స్పీకర్ గుర్తించినట్లు లేఖలో రాశారు. కానీ పి.జనార్ధన్రెడ్డిని కాంగ్రెస్ శాసనసభాపక్ష నేతగా మాత్రమే గుర్తించిన విషయం తెలుసు కొని లేఖ రాస్తే బాగుండేది. స్పీకర్కు జగన్ రాసిన లేఖ తీరు చూస్తే ప్రజాతీర్పును అవమాన పరిచేదిగా వుంది. గతంలో తాను గేట్లు తెరిస్తే తెలుగుదేశం 23మంది శాసన సభ్యులలో కొందరిని నేను లాగేస్తే చంద్రబాబుకి ప్రతిపక్ష హోదా కూడా ఉండదని,ప్రతిపక్ష హోదా దక్కాలంటే కనీసం 18మంది సభ్యులు ఉండాలని తానే చెప్పిన పెద్దమనిషి ప్రస్తుత సభలో తనకి కేవలం 11మంది ఎమ్మెల్యేలు ఉన్నా తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని జగన్ రెడ్డి ఎలా అడుగుతారు? మీకు అవసరం అయినప్పుడల్లా సాంప్రదాయాలు మార్చాలా జగన్ రెడ్డి?ప్రతిపక్ష హోదావస్తే క్యాబినెట్ ర్యాంక్ వస్తుందని భావిస్తున్నారా?ప్రజలే ప్రతిపక్ష హోదాకి అనర్హుడు అని తిరస్కరించారు.

రాజకీయ అరణ్యవాసంలో చిక్కుకొన్న జగన్ కి దిక్కు తోచడం లేదు. ఓటమిని జీర్ణించుకోలేక అబద్దాలనే బలంగా చెప్పాలని నిర్ణయించుకున్నాడు. జగన్ చేస్తున్నప్రతిపక్ష హోదా రాద్ధాంతం అంతా తన హోదా కోసమే తప్ప ప్రజల కోసం మాత్రం కాదు. వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వడం వల్ల అసెంబ్లీలో ప్రతిక్ష నాయకుడికి తగిన సమయం లభిస్తుందని, దీనివల్ల ప్రజా సంబంధిత అంశాలను సభ దృష్టికి బలంగా తీసుకురాగలుగుతామని, ప్రజల తరపున అసెంబ్లీలో గొంతు విప్పడానికి తగిన సమయం లభించాలనే ఉద్దేశంతో ఈ లేఖ మీకు రాస్తున్నానంటూ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడికి జగన్ లేఖ రాయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది.జగన్ రెడ్డి హయాంలో ప్రతిపక్షనాయడుకి ఇవ్వాల్సిన గౌరవాన్ని ఇవ్వకుండా ఆయన హక్కుని కాలరాసారు.సభలో ప్రతిపక్షం మాట్లాడటానికి కూడా కనీసం మైకు ఇవ్వకుండా వారి ప్రాథమిక హక్కుని కాల రాసారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా అసెంబ్లీలో ప్రతీకారం,ద్వేషం వికృత రూపం దాల్చింది.రాజ్యం వీరభోజ్యం అయి మంద బలంతో సభా మర్యాదలు మంట కలిపారు. శాసన సభలో మంత్రులు,శాసన సభ్యులు వాడిన భాష శాసన సభ ప్రతిష్టనే మసక బార్చింది. ప్రతిపక్ష నాయకుడుని టార్గెట్ చేసి ప్రతి అంశంపై విమర్శలతో.వెంకిరింతలతో హేళన చేస్తూ అవమానించారు.చట్ట సభలంటే జగన్మోహన్ రెడ్డికి ఏనాడూ గౌరవంలేదు, ప్రజాస్వామ్యం,రాజ్యా గం పై అసలే నమ్మకం లేదు. జగన్ అసెంబ్లీ తన జాగీరుగా భావించారు .సభలో సమస్యల పై చర్చించకుండా సమస్యలపై చర్చలకు పట్టుపట్టిన ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేసి సభాకార్యక్రమాలు జరుపుకోవడం, చర్చలు లేకుండానే చట్టాలు రూపొందించడం, ఆర్డినెన్సులతో పరిపాలించడం జగన్ మార్క్ నిరంకుశ రాజకీయానికి నిదర్శనం.అట్లాగే బ్లాక్ క్యాట్ కమాండోస్ ను తొలగిస్తే చంద్రబాబు ఫినిష్ అయిపోతారు అన్నారు స్పీకర్ తమ్మినేని. కక్ష పూరితంగా అసెంబ్లీని నడిపిన జగన్ రెడ్డి ఈరోజు అధికార కూటమి, మీరు ఇప్పటికే నాపై శతృత్వాన్ని ప్రదర్శిస్తున్నారని స్పీకర్ లేఖ రాయడం సిగ్గు చేటు.

ఎన్నికలకు ముందు వైనాట్ 175 కి 175 మేము గెలుస్తున్నాము ప్రతిపక్షాన్ని ఒక్క సీటు కూడా గెలవనీయబోమని ప్రజాస్వామ్య స్ఫూర్తి కి తూట్లు పొడిచే విధంగా అహంకరించిన విషయాన్ని జగన్ రెడ్డి గుర్తు తెచ్చుకోవాలి. మీరు గెలిస్తే ప్రతిపక్షం అవసరం లేదు. జగన్ పై 11 సీబీఐ–7ఈడీ చార్జీషట్లు వున్నాయి. అవి దశాబ్దం దాటినా ఇంకా విచారణ దశలోనే వున్నాయి. వాటి విచారణకు ఆయన హాజరవ్వకుండా సాకులతో తప్పించుకొన్నారు. ఇప్పుడు సంప్రాదాయాలకు విరుద్దంగా జగన్ కి ప్రతిపక్ష హోదాను ఆయనకు కట్టబెడితే, ఆయన ఆ హోదాను ఉపయోగించి మళ్లీ కోర్టులకు వెళ్లకుండా జనోద్దారకుడిగా సాకులు చెప్పి తప్పించుకోవడానికే ప్రతిపక్ష హోదా కోసం పాకులాడుతున్నాడు. ప్రతి పక్ష నాయకుడిగా గతంలో తానూ పాదయాత్ర చేస్తూ, శాసనసభకు మొత్తం తన పార్టీ సభ్యులను కూడా వెళ్లవద్దని బహిష్కరించిన నాయకుడికి ఇప్పుడు ప్రతిపక్ష హోదా ఎందుకు? ముందు తమకు 11 సీట్లు మాత్రమే ఎందుకు వచ్చాయో ఆత్మపరిశీలన చేసుకోవాలి.అధికారంలో ఉన్నప్పుడు ఒక ఉన్మాదిగా వ్యవహరించినందుకే జగన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా లభించ లేదు.అట్లాగే ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభ్యుల ప్రమాణస్వీకారం సందర్భంగా జగన్మోహన్రెడ్డికి సముచిత గౌరవం కల్పించినా కానీ జగన్ దిక్కుమాలిన మీడియా మాత్రం ఆయనను అవమానించారంటూ తన బుద్ధి పోనిచ్చుకోకుండా దిక్కుమాలిన రాతలు రాసింది. శాసనసభ సభ్యుడిగా ప్రమాణం చేసిన వెంటనే సభలో కూర్చోకుండా వెళ్లిపోయారు. చట్టాలు, సంప్రదాయాలు గురించి నీతులు చెప్పే ఈ పెద్ద మనిషి స్పీకర్ ఎన్నిక రోజు కారణం చెప్పకుండా అసెంబ్లీకి హాజరు కాకుండా అవమానించారు.ఇద్దరు ఎమ్మెల్యేలు వచ్చినా,వారికి పార్టీ తరపున ఏ ఆదేశాలు లేకపోవడంతో ఎదురుచూసి, సభ లోపలికి రాకుండా వెళ్లిపోయారు. లోక్సభ స్పీకర్ ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ ఎన్డీయేకు మద్దతు ఇచ్చారు. లోక్సభలో వైసీపీకి నలుగురు సభ్యులు వున్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో చేరిన చంద్రబాబు ప్రధాని మోదీని ప్రత్యేక హోదా ఎందుకు కోరలేదని ప్రశ్ని%శీ%స్తున్న జగన్ రెడ్డి,మరి స్పీకర్ ఎన్నికకు సహకరించాలని బీజేపీ తనను కోరినప్పుడు, అందుకు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని జగన్ రెడ్డి ఎందుకు డిమాండ్ చేయలేదు? బీజేపీకి దూరంగా ఉన్నామని ఎన్నికల సమయంలో ప్రకటించిన జగన్ రెడ్డి స్పీకర్ ఎన్నికకు మద్దతివ్వాలంటే ప్రత్యేక హోదా ఇవ్వాలని ఎందుకు డిమాండ్ చేయలేదని ప్రజలు ప్రశ్ని స్తున్నారు.కావునా మీ అవసరాల కొద్దీ సంప్రదాయాలు ఎప్పటికప్పుడు మార్చరు అని తెలుసుకోవాలి.

# పవన్ కళ్యాణ్పై గురుతర బాధ్యత !

- పోటీ చేసిన అన్నిస్థానాలలో జనసేన గెలుపు
- ఏపీ రాజకీ యాలలో సరికొత్త పంథా ఆరంభం
- మూడు పార్టీల కూటమి ఏర్పాటులో జనసేనానికి ప్రధాన భూమిక
- ఇకనుంచి రాష్ట్ర ప్రయోజనాల కొరకు ప్రధానిని సంప్రదించాలి
- ప్రధాని నరేంద్ర మోడీ చెప్పినట్టు పవన్ మామూలు వ్యక్తి కాదు తుఫాన్ కావాలి



కైలసాని శివప్రసాద్
9440203999

జనసేనాని పవన్ కళ్యాణ్ 2014 నుంచి ఎదురైన అవమానాలను,ఆటుపోట్లును సమర్థవంతంగా ఎదుర్కొని ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గం నుంచి విజయదుందుబి మోగించి శాసనసభలోకి అడుగుపెట్టడం విశేషం. పవన్ కళ్యాణ్ తో పాటూ ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ నుండి పోటీ చేసిన 21 మంది అభ్యర్థులు విజయం సాధించడం గొప్ప పరిణామం. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు ఎక్కడా జరగని విధంగా జనసేన పార్టీ నూటికి నూరు శాతం విజయం సాధించడం కచ్చితంగా చారిత్రాత్మక ఘట్టంగా చెప్పవచ్చు. జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతాపార్టీల కూటమికి ఈ ఎన్నికల్లో 164 స్థానాలతో అఖండ విజయాన్ని ఆంధ్రప్రదేశ రాష్ట్ర ప్రజలు ఇవ్వడం మరపురాని అంశం. డిల్లీలోని భారతీయజనతా పార్టీ జాతీయ నాయకత్వాన్ని, తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు లను సమన్వయ పరచి మూడు పార్టీల కూటమి ఏర్పాటులో మరియు ఈ ఎన్నికల్లో కూటమి సాధించిన ఘనవిజయంలో పవన్ కళ్యాణ్ ప్రధాన భూమిక పోషించారండంలో ఎటువంటి సందేహం లేదు. ఈ కారణంగానే ప్రధాని నరేంద్ర మోడీ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు పవన్ కళ్యాణ్ కు ఎనలేని ప్రాముఖ్యత ఇస్తున్నారు.ఈ ఎన్నికలలో విజయం సాధించిన వెంటనే డిల్లీలో యన్.డి.ఏ పార్లమెంటు సభ్యుల సమావేశం జరిగింది. ఆ సమావేశంలో పవన్ కళ్యాణ్ మామూలు వ్యక్తి కాదు తుఫాన్ అంటూ స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ సంభోదించడము విశేషం. నారా చంద్రబాబు నాయుడు, నితీశ్ కుమార్ లతో పాటూ ఇతర యన్.డి.ఏ ప్రముఖ నాయకులంతా ఆ సమావేశంలో ఉన్నారు. ఆ సన్నివేశాన్ని వివిధ జాతీయ టీవి చానల్ల ద్వారా దేశమంతా తిలకించింది. అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ జనసేనాని పవన్ కళ్యాణ్, మెగాస్టార్ చిరంజీవిలకు ఎంత గొప్ప ప్రాధాన్యత ఇచ్చారో రాష్ట్ర ప్రజలందరూ చూశారు. ప్రధాని నరేంద్ర మోడీతో తనకు ఉన్న సన్నిహిత సంబంధాలను రాష్ట్ర ప్రయోజనాలకు కచ్చితంగా ఉపయోగించాల్సిన ఆవశ్యకత పవన్ కళ్యాణ్ కు ప్రస్తుతం ఏర్పడింది. రాష్ట్ర ప్రజలు గంపెడు ఆశలు పెట్టుకుని జనసేన పార్టీకి మరియు కూటమికి ఇచ్చిన చారిత్రాత్మక విజయమే దానికి నిదర్శనం. తనకు ప్రధాని నరేంద్ర మోడీ తో వ్యక్తిగతంగా మంచి సంబంధాలు ఉన్నాయని 2014 నుంచి పవన్ కళ్యాణ్ అనేక సందర్భాలలో బహిరంగంగా వెల్లడించిన విషయం అందరికీ తెలిసిందే.అయినా పవన్ కళ్యాణ్ ప్రధాని నరేంద్ర మోడీని రాష్ట్ర ప్రయోజనాల కొరకు సంప్రదించిన దాఖలాలు ఇప్పటి వరకు లేవు. 2014 ఎన్నికలలో జనసేన పార్టీ పోటీ చేయలేదు.అయినా ఆ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ తన మద్దతు టిడిపి, బీజేపీలకు తెలిపి నారా చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోడీ లు పాల్గొన్న అనేక బహిరంగ సభల్లో పాల్గొన్నారు. టిడిపి , బిజెపికి ఓట్లు వేయండి వారు తప్పు చేస్తే నేను ప్రశ్నిస్తానని పవన్ కళ్యాణ్ పాల్గొన్న ప్రతి సభలో ప్రజలకు హామీ ఇచ్చారు. అదేసమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి డిల్లీ తలదన్నే రాజధాని నిర్మిస్తామని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తామని నరేంద్ర మోడీ జనసేనాని సమక్షంలోనే ప్రజలకు హామీ ఇచ్చారు. టిడిపి,బీజేపీల కూటమి ఆ ఎన్నికల్లో నెగ్గి రాష్ట్రంలో మరియు కేంద్రంలో అధికార పీఠం చేపట్టాయి.స్వయంగా మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రత్యేక హోదాతో పాటూ విభజన చట్టంలోని హామీలన్నింటినీ కేంద్ర ప్రభుత్వం ఆటకెక్కించింది. అయినా టిడిపి, బిజెపి తప్పులను ప్రశ్నిస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన పవన్ కళ్యాణ్ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈవిషయంపై నామ మాత్రంగానైనా స్పందించక పోవడం బాధాకరం. రాష్ట్రానికి ప్రత్యేక హోదా స్థానంలో ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని అప్పట్లో కేంద్రం ప్రకటించినప్పుడు మాత్రం అనిర్ణయంపై రాష్ట్రానికి పాచిపోయిన లడ్డూ ఇచ్చారంటూ పవన కళ్యాణ్ కేంద్రంపై సెటైర్ వేశారు. దీనికే తమ నాయకుడు పవన్ కళ్యాణ్ ప్రత్యేక హోదా విషయంలో కేంద్రాన్ని నిలదీసినట్లు జనసైనికులు గొప్పగా చెప్పుకున్నారు. జనసేనాని కూడా జనసైనికుల వ్యాఖ్యలను సమర్థించారు. 2019 ఎన్నికల్లో జనసేన పార్టీ రాష్ట్రమంతా పోటీ చేసి కేవలం ఒక్క స్థానంలో మాత్రమే నెగ్గింది. ఆ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ పోటీ చేసిన రెండు స్థానాలలో ఓటమి పాలయ్యారు. అయినా నిరుత్సాహ పడకుండా ప్రాణాళికాబద్ధంగా రాజకీయాలు చేస్తూ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పై దూకుడుగా వ్యవహరించారు.

(మిగతా రేపటి సంచికలో)

# బిజినెస్

## స్వల్ప నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

!ముంబయి: గురువారం సరికొత్త రికార్డులను అధిగమించిన దేశీయ స్టాక్మార్కెట్లు శుక్రవారం నష్టాలతో ముగిశాయి. మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు నష్టాలను చవిచూడాల్సి వచ్చింది. నేటి ట్రేడింగ్లో బీఎస్ఈ సెన్సెక్స్ 210 పాయింట్ల నష్టంతో 79,032 వద్ద ముగియగా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 33.90 పాయింట్ల నష్టంతో 24,010 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిన్నటి లాభాల జోరును కొనసాగిస్తూ ఉదయం మార్కెట్లు ఉత్సాహంగా ఆరంభమయ్యాయి. ఆరంభ ట్రేడింగ్లో సెన్సెక్స్ 253 పాయింట్ల లాభంతో 79,496 పాయింట్లు లాభపడి సరికొత్త గరిష్ఠాలను తాకింది. నిఫ్టీ సైతం 74 పాయింట్ల లాభంతో 24,120 పాయింట్లకు పైనే ట్రేడింగ్ను కొనసాగించింది. మధ్యాహ్నం 12 గంటల వరకూ సానుకూలంగా కదలాడిన సూచీలు మదుపరులు జాగ్రత్త చర్యలకు దిగి, లాభాల స్వీకరణ మొదలుపెట్టడంతో పడుతూ లేస్తూ కదలాడాయి. చివరకు నష్టాలతో ముగిశాయి. శుక్రవారం నాటి ట్రేడింగ్లో ఓఎన్జీసీ, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్బీఐ లైఫ్ టాటా మోటార్స్ తదితర షేర్లు లాభపడగా,



ఇండస్ ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్టెల్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకు, కోటక్ మహీంద్ర బ్యాంకు తదితర షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి.




### వరి సాగు కోసం
## స్వరాజ్ ట్రాక్టర్స్ పడ్లింగ్ సొల్యూషన్స్

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ మార్కెట్లలో ప్రత్యేకంగా మాగాణి నేలల్లో సాగులో తలెత్తే సవాళ్లను ఎదుర్కొనేందుకు మహీంద్రా గ్రూప్లో భాగమైన స్వరాజ్ ట్రాక్టర్స్ సమగ్రమైన పడ్లింగ్ సొల్యూషన్స్ను అందిస్తోంది. స్వరాజ్ 843 ఎక్స్ఎం, 742 ఎక్స్టీ, 744 ఎఫ్ఈ మరియు స్వరాజ్ 855 ఎఫ్ఈ అనే స్వరాజ్ మోడల్స్ లో అధునాతన ఫీచర్లు పొందుపర్చబడ్డాయి. ఇవి అధిక సామర్థ్యంతో, మెరుగైన నియంత్రణతో, ఉపయోగించేందుకు మరింత సులభతరంగా ఉంటాయి. తద్వారా రైతులకు పడ్లింగ్ పనుల్లోను, వరి సాగులోను ఇవి సరైన ఎంపిక కాగలవు. స్వరాజ్ ట్రాక్టర్లు 4-వీల్ డ్రైవ్ ఆప్షన్తో లభిస్తాయి. తడి మరియు బురద నేలల్లో కూడా ఇవి అత్యుత్తమ కర్షణ సామర్థ్యాన్ని అందిస్తాయి. పనులు నిరాటంకంగా సాగేందుకు, జారి పడే సమస్యలు తలెత్తకుండా ఇవి సమర్థంగా పని చేస్తాయి. అంతేగాకుండా, ఇండిపెండెంట్ పవర్ టేక్-ఆఫ్ (ఐపీటీవో) వల్ల పీటీవో-చాలిత సాధనాలపై పూర్తి నియంత్రణ లభిస్తుంది. అలాగే పనితీరు, విశ్వసనీయత కూడా మెరుగ్గా ఉంటుంది. ఈ ట్రాక్టర్లలో 12 ఫార్వర్డ్, 3 రివర్స్ గేర్లతో విస్తృతమైన స్పీడ్ శ్రేణి ఉంటుంది. ఇవి అధిక టార్క్నిస్తూ () వివిధ నేలల పరిస్థితులు, అవసరాలకు అనుగుణమైన పనితీరును అందిస్తాయి. మల్టీ-స్పీడ్ పీటీవో (ఎంఎస్పీటీవో), రివర్స్ పీటీవో ఆప్షన్ల వల్ల సవ్య, అపసవ్య దిశల్లో కూడా సులువుగా తిరిగేందుకు వీలవుతుంది. వివిధ సాధనాలను ఉపయోగించడంలో ఇది సహాయకరంగా ఉంటుంది. అంతే కాకుండా, గరిష్ట పడ్లింగ్ వేగాలను అందించేందుకు, సమర్థమంతమైన మరియు ప్రభావవంతమైన పడ్లింగ్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన సౌత్ స్పీడ్ వేరియంట్లను స్వరాజ్ అందిస్తోంది. వినూత్నమైన 1- గేర్ సెటప్ను ఫార్వర్డ్ గేర్కి ఎదురుగా ఉంచడం వల్ల ఫార్వర్డ్ మరియు రివర్స్ గేర్లను మార్చడం వేగంగా, సులభతరంగా ఉంటుంది. చిన్న ప్రదేశాల్లోనూ తిప్పేందుకు వీలవుతుంది. టర్నింగ్ రేడియస్ను మెరుగుపర్చడం వల్ల స్వరాజ్ ట్రాక్టర్లు సన్నని మలువుల్లోనూ సులువుగా తిరగగలవు. చిన్న వ్యవసాయ క్షేత్రాల్లోనూ సమర్థమంతంగా పనిచేయగలవు. మొత్తం ఉత్పాదకతను మెరుగుపర్చగలవు.

### రూ. 745 కోట్ల సమీకరణ లక్ష్యంగా
## బన్సల్ ఇనీషియల్ పబ్లిక్ ఇష్యు

BANSAL

బన్సల్ వైర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తమ ఈక్విటీ షేర్ల ఇనీషియల్ పబ్లిక్ ఇష్యూకు సంబంధించి బిడ్/ఇష్యూను 2024 జూలై 3, బుధవారం నాడు ప్రారంభించనుంది. ఇష్యూ కింద రూ. 745 కోట్ల వరకు విలువ చేసే షేర్లను కంపెనీ తాజాగా జారీ చేయనుంది. వీటి ముఖ విలువ రూ. 5గా ఉండనుంది.యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ 2024 జూలై 2 మంగళవారంగా ఉంటుంది. బిడ్/ఇష్యూ 2024 జూలై 3 బుధవారం నాడు ప్రారంభమై 2024 జూలై 5 శుక్రవారం నాడు ముగుస్తుంది. ఒక్కో షేరుకు ధర శ్రేణి రూ. 243-రూ. 256గా నిర్ణయించబడింది. కనీసం 58 ఈక్విటీ షేర్లకు, అటుపైన 58 షేర్ల గుణిజాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. తాజాగా జారీ చేసిన ఈక్విటీ షేర్ల ద్వారా నికరంగా సమీకరించి నిధులను కంపెనీ ఈ కింది అవసరాలకు ఉపయోగించుకోనుంది. () తమ కంపెనీ తీసుకున్న సుమారు రూ. 452.683 కోట్ల వరకు రుణాలను పూర్తిగా లేదా పాక్షికంగా చెల్లించేందుకు లేదా ముందస్తుగా చెల్లించేందుకు; () అనుబంధ సంస్థ తీసుకున్న సుమారు రూ. 93.708 కోట్ల నిర్దిష్ట రుణాలను పూర్తిగా లేదా పాక్షికంగా తీర్చేందుకు లేదా ముందస్తుగా చెల్లించేసేందుకు అందులో ఇన్వెస్ట్ చేయడానికి; సుమారు రూ. 60 కోట్ల మొత్తాన్ని నిర్వహణ మూలధన అవసరాల కోసం, మిగతాది సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం ఉపయోగించుకోనుంది. ఈ షేర్లు బీఎస్ఈ లిమిటెడ్ (బీఎస్ఈ) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్లో (ఎన్ఎస్ఈ) లిస్ట్ చేయబడతాయి.

### ఆన్లైన్లో బంధన్ బ్యాంక్ ప్రత్యక్ష పన్నుల వసూళ్ల సేవలు




బంధన్ బ్యాంక్ తాజాగా ఆన్లైన్లో ప్రత్యక్ష పన్నుల వసూళ్ల సదుపాయాన్ని ఆవిష్కరించింది. దేశవ్యాప్తంగా తమ కస్టమర్లతో పాటు కస్టమర్యేతరులు కూడా దీన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపింది. ఆదాయపు పన్ను శాఖకు చెందిన టిన్ 2.0 ప్లాట్ఫాం ద్వారా బ్యాంకు ఈ వసూళ్ల సేవలను అందించనుంది. ఆర్బీఐ నియమించిన ఏజెన్సీ బ్యాంకుగా బంధన్ బ్యాంక్ తమ 1700 పైచిలుకు శాఖల ద్వారా ఆఫ్లైన్లో కూడా ప్రత్యక్ష పన్నుల చెల్లింపులను స్వీకరిస్తుంది. ఈ లైసెన్సుతో బంధన్ బ్యాంక్ కస్టమర్లు, తమ ప్రత్యక్ష పన్నులను బ్యాంక్ యొక్క రిటైల్ ఇంటర్నెట్ బ్యాంకింగ్, కార్పొరేట్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ మరియు పేమెంట్ గేట్వే (డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మరియు ఇంటర్నెట్ బ్యాంకింగ్) ద్వారా సౌకర్యవంతంగా, నిరాటంకంగా, వేగవంతంగా చెల్లించవచ్చు. నగదు, చెక్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్తో వారు బ్యాంకుకు చెందిన ఏ శాఖలోనైనా కూడా పన్నులు చెల్లించవచ్చు. దేశవ్యాప్తంగా బంధన్ బ్యాంక్ ఖాతాదారులు, కస్టమర్యేతరులు నిరాటంకంగా ప్రత్యక్ష పన్నులను చెల్లించేందుకు ఈ సర్వీసు ఉపయోగపడగలదు. బంధన్ బ్యాంకు ప్రస్తుతం 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు గాను ముప్పై ఐదింటిలో కార్యకలాపాలు సాగిస్తోంది. దేశవ్యాప్తంగా 6,300 పైచిలుకు బ్యాంకింగ్ అవుట్లెట్స్ పటిష్టమైన నెట్వర్క్తో 3.35 కోట్లకు పైగా కస్టమర్లకు సేవలు అందిస్తోంది. కేంద్రీయ ప్రత్యక్ష పన్నుల బోర్డుకు ఏజెన్సీ బ్యాంకుగా కార్యకలాపాలను ప్రారంభించడం మాకెంతో గర్వకారణం. అధునాతన డిజిటల్ సామర్థ్యాలతో బ్యాంకు అందిస్తున్న వివిధ ఉత్పత్తులకు ఇది అదనం అని బంధన్ బ్యాంక్ హెడ్ (గవర్నమెంట్ బిజినెస్ గ్రూప్) శ్రీ దేబ్రాజ్ సాహా తెలిపారు.

## నికాన్ నుంచి కొత్త నిక్కర్లెడ్ 35 ఎంఎం

న్యూఢిల్లీ: నికాన్ నిక్కర్లెడ్ 35 ఎంఎం ఎఫ్/1.4ను పరిచయం చేసింది, ఇది పోర్టబుల్ వైడ్-యాంగిల్ ప్రైమ్ లెన్స్తో వేగవంతమైన ఎపర్చర్తో వినియోగదారులను సులభంగా ఆస్వాదించడానికి వీలు కల్పిస్తుంది. బాగా-సమతుల్యమైన మౌంట్, పూర్తి-ఫ్రేమ్, లెన్స్ అత్యుత్తమ ఆప్టికల్ పనితీరును అందిస్తుంది మరియు కాంపాక్ట్ మరియు పోర్టబుల్ బాడీలో ఎఫ్ /1.4 వేగవంతమైన ఎపర్చరును అందిస్తుంది, ఇది రోజంతా తీసుకువెళ్లడానికి సౌకర్యంగా ఉంటుంది.ఎక్కువగా ఎదురుచూస్తున్న నిక్కర్లెడ్ 35 ఎంఎం ఎఫ్ /1.4 అనేది ఒక బహుముఖ లెన్స్, ఇది వీడియోగ్రాఫర్లు మరియు ఫోటోగ్రాఫర్ల కోసం మెరుగుపరచబడిన మరియు సృజనాత్మక వ్యక్తీకరణల కోసం రూపొందించబడింది. ఈ ఆప్టికల్ మాస్టర్ పీస్ అంతిమ పనితీరు, పోర్టబిలిటీ మరియు మానవ-కంటి లాంటి దృక్పథాన్ని అందిస్తుంది.

## టెస్ట్వాట్ యు ట్రస్ట్లో ఫినైల్స్ను ఓడించిన లైజాల్




తమ టెస్ట్వాట్ యు ట్రస్ట్ సవాలు విజయవంతంగా ముగిసిందని లైజాల్, భారతదేశపు నంబర్ 1 ఫ్లోర్ క్లీనర్, ప్రకటించింది. శాస్త్రీయమైన పరీక్ష కోసం ఇళ్లను శుభ్రం చేయడానికి వారు విశ్వసించే ఫినైల్ బ్రాండ్స్ ను నామినేట్ చేయవలసిందిగా మార్చిలో ప్రారంభించబడిన కాంపైన్ వినియోగదారులను ఆహ్వానించింది. లైజాల్ కు వ్యతిరేకాం ఈ ఫినైల్ బ్రాండ్స్ యొక్క క్రిములను చంపడం మరియు పరిశుభ్రపరిచే సామర్థ్యాలను పోల్చడమే ఈ సవాలు లక్ష్యం. దేశవ్యాప్తంగా 2 లక్షల మంది వినియోగదారుల నుండి వచ్చిన ఎంట్రీస్ తో ఈ సవాలుకు అనూహ్యమైన ప్రతిస్పందన లభించింది. పరీక్షా దశలో, వినియోగదారులు నామినేట్ చేసిన ప్రముఖ పది ఫినైల్స్ ఐఎస్ఓచే ధృవీకరించబడిన ఒక స్వతంత్ర ప్రయోగశాలలో లైజాల్ తో పోల్చబడ్డాయి. వీటిలో సాధారణంగా ఉపయోగించే ప్రముఖ ఫినైల్ బ్రాండ్స్ డాక్టర్, లెమోనెక్స్, గైండా, క్లీంజో, క్రాస్, త్రిషూల్, ఓజోన్, వైట్ టైగర్, ఫ్లోరోసోల్ మరియు కిరుబాస్ వంటివి ఉన్నాయి. భారతదేశంలో అత్యంత సాధారణంగా వినియోగించే ఫినైల్ బ్రాండ్స్ తో పోల్చినప్పుడు లైజాల్ 99.9% క్రిములను చంపుతుందని మరియు 10 రెట్లు ఎక్కువ శుభ్రతను ఇస్తుందని ల్యాబ్ ఫలితాలు వెల్లడించాయి. విజయ్ వర్మ, నటుడు బ్రాండ్ అంబాసిడర్ ఇలా అన్నారు, భారత దేశంవ్యాప్తంగా విస్తృతంగా ఉపయోగించబడే సాధారణ ఇంటి ఉత్పత్తి లైజాల్ వంటి బ్రాండ్ ఫినైల్స్ గురించి ఉన్న అపోహలను పోగొట్టడానికి చేస్తున్న తన ప్రయత్నాలను చూడటం చాలా గొప్ప విషయం. టెస్ట్ వాట్ యు ట్రస్ట్ ఛాలెంజ్ తో, వినియోగదారులు తమ నమ్మకమైన ఫినైల్స్ ను పరీక్షించగలరు మరియు తమ దైనందిన జీవితాల్లో అవసరమైన ఉత్పత్తులను గుడ్డిగా నమ్మకూడదనే ప్రాధాన్యతను గ్రహిస్తారు. ఈ సవాలు తమ ఇళ్ల కోసం అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి భారతదేశానికి సహాయపడింది. తమ ఫినైల్స్ ను మళ్లీ అంచనా వేయవలసిందిగా మరియు మెరుగైన ఎంపిక చేయవలసిందిగా నేను ప్రజల్ని అభ్యర్థిస్తున్నాను.

## హెచ్డిఎఫ్సి అర్గోతో కలిసి ఫ్రాడ్ ఇన్సూరెన్స్ ఆవిష్కరించిన ట్రూకాలర్

దేశంలో డిజిటల్ కమ్యూనికేషన్ మోసాల నుంచి వినియోగదారులకు మెరుగైన రక్షణ కల్పించే లక్ష్యంతో ప్రపంచంలోని ప్రముఖ అంతర్జాతీయ కమ్యూనికేషన్ సంస్థ ట్రూకాలర్, భారతదేశంలోని ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ హెచ్డీఎఫ్సీ అర్గో సహకారంతో ఫ్రాడ్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రారంభించింది. భారతీయ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఇటీవలి నివేదిక డిజిటల్ ఆర్థిక మోసాలు గత మూడేళ్లలో రూ. 1.25 లక్షల కోట్లకు చేరుకున్నాయని వెల్లడించింది. ఈ ఫ్రాడ్ ఇన్సూరెన్స్ ఉత్పత్తి ఆండ్రాయిడ్, యూజర్లకు రూ.10,000 వరకు కవరేజ్ అందిస్తుంది. వార్షిక ట్రూకాలర్ ప్రీమియం సబ్స్క్రైబర్లు సహ కస్టమర్లు అందరూ తమ ప్రస్తుత ప్లాన్ ద్వారా ఈ ఉత్పత్తిని ఉచితంగా పొందవచ్చు. యూజర్లకు ఎటువంటి చికాకు లేకుండా హాయిగొలిపే అనుభూతి అందించేందుకు ఈ ఫ్రాడ్ కవరేజ్ ట్రూకాలర్ యాప్లో జత చేయడం జరిగింది. ఈ ఇన్సూరెన్స్ ఆప్షన్ను కస్టమర్ ఎంచుకున్న వెంటనే అది యాక్టివేట్ అవుతుంది. ఈ ఆవిష్కరణ సందర్భంగా ట్రూకాలర్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్, ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రిషిత్ ఝునున్వాలా మాట్లాడుతూ, యూజర్ల భద్రత, విశ్వాసానికి ప్రాధాన్యతనిచ్చే సమగ్ర పరిష్కారాలు అందించాలన్న మా నిబద్ధతలో భాగంగా ఈ వినూత్న ఇన్సూరెన్స్ ఉత్పత్తి అందిస్తున్నందుకు మాకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ ఫ్రాడ్ ఇన్సూరెన్స్ ఆవిష్కరణ ద్వారా మేము కేవలం ఒక ఫీచర్ను ప్రవేశపెట్టడం లేదు, రోజురోజుకూ పెరుగుతున్న డిజిటల్ మోసాల నుంచి సమాజాన్ని కాపాడాలన్న మా నిబద్ధతను దృఢతరం చేసుకుంటూ తద్వారా నేటి సంక్లిష్టమైన డిజిటల్ వాతావరణంలో వారికి కావాల్సిన మనశ్శాంతి అందిస్తున్నాం. సృజనాత్మకతను తీసుకొస్తూ డిజిటల్ కమ్యూనికేషన్లో మారుతున్న వాతావరణానికి అనుగుణంగా మేము ముందుకు సాగుతున్నాం. ఆన్లైన్లో యూజర్లు సురక్షితంగా ఉండేలా చూసేందుకు వారికి కావాల్సిన సాధనాలు సమకూర్చడంలో ట్రూకాలర్ అకుంఠిత దీక్ష కలిగి ఉంటుందని తెలియజేస్తున్నాం అన్నారు. హెచ్డీఎఫ్సీ అర్గో కమర్షియల్ లైన్స్ జాయింట్ ప్రెసిడెంట్, వికాస్ సికండ్ మాట్లాడుతూ, మహమ్మారి దేశంలో డిజిటల్ మొబైల్ చెల్లింపు వినియోగాన్ని బాగా పెంచింది. అది సౌకర్యాన్ని తీసుకురావడంతో పాటు దేశంలో డిజిటల్ మోసాలను పెంచింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతూ కస్టమర్-కేంద్రీకృత సృజనాత్మకను అందిస్తూ ట్రూకాలర్తో భాగస్వామిగా నిలుస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. మా సమగ్ర బీమా పథకం ట్రూకాలర్ విస్తృతమైన యూజర్లతో పాటు దేశంలో డిజిటల్ కమ్యూనికేషన్స్ మోసాల నుంచి రక్షణతో పాటు ఆర్థిక సమిష్ఠితత్వాన్ని ప్రోత్సహిస్తుంది అన్నారు.




## శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్ నుంచి కొత్త తరం పంట సంరక్షణ ఉత్పత్తులు




డిసిఎం శ్రీరామ్ లిమిటెడ్ యొక్క విభాగం, శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్, తమ నూతన తరవు పంట రక్షణ మరియు స్పెషాలిటీ ప్లాంట్ న్యూట్రిషన్ ఉత్పత్తులను విడుదల చేసింది. తెలంగాణాలోని ఎన్ఎస్ఆర్ కన్వెన్షన్లో ఈ కార్యక్రమం జరిగింది, ఈ వినూత్న పరిష్కారాల ఆవిష్కరణ కార్యక్రమానికి ఈ ప్రాంతానికి చెందిన ప్రముఖ ఛానెల్ భాగస్వాములు హాజరయ్యారు.కలువు నిర్వహణ మరియు కూలీలు పనిచేయటం కారణంగా ఖర్చు పెరుగుదలకు సంబంధించిన సవాళ్లను పరిష్కరిస్తూ, శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్ ఇప్పుడు పత్తి పంటలలో పెద్ద -ఆకులతో కూడిన మరియు చిన్న -ఆకులతో కూడిన కలువు మొక్కల సమస్యను పరిష్కరించడానికి రూపొందించబడిన ఎర్లీ పోస్ట్-ఎమర్జెంట్ సెలెక్టివ్ హెర్బిసైడ్ అయిన శ్రీరామ్ బికుటాను పరిచయం చేసింది. ఈ వినూత్న ఉత్పత్తి రెండు అత్యంత ప్రభావవంతమైన, క్రియాశీల పదార్థాలు మరియు సూత్రీకరణతో రూపొందించబడింది, ఇది రైతులకు అత్యుత్తమ ఆర్థిక పరిష్కారాన్ని అందిస్తుంది.

తన క్రిమిసంహారక పోర్ట్ఫోలియోను బలోపేతం చేయడానికి, ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ ఆవిష్కర్తలతో కంపెనీ భాగస్వామ్య ఫలితంగా శ్రీరామ్ సైపో, శ్రీరామ్ క్రోన్ మరియు శ్రీరామ్ ట్రెక్టర్లను విడుదల చేసింది. ఈ శక్తివంతమైన క్రిమిసంహారకాలు వరుస పంటలు మరియు ఉద్యాన పంటలలో ఎక్కువగా కనిపించే రసం పీల్చే మరియు ఆకు నమిలే తెగుళ్ల నుండి మెరుగైన పంట రక్షణను అందించడానికి పేటెంట్ పొందిన సాంకేతికతలతో సూక్ష్మంగా రూపొందించబడ్డాయి. ప్రతిఘటన అభివృద్ధిని తగ్గించడానికి రూపొందించబడిన ఈ ఉత్పత్తులు ఆరోగ్యకరమైన పంటలను మరియు అధిక దిగుబడులను ప్రోత్సహిస్తాయి. స్పెషాలిటీ ప్లాంట్ న్యూట్రిషన్ విభాగంలో, శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్ శ్రీరామ్ ప్రోటోబజ్+ను పరిచయం చేసింది, ఇది యునైటెడ్ స్టేట్స్ నుండి పేటెంట్ పొందిన డెలివరీ టెక్నాలజీ 'నానో లిక్విడ్ టెక్నాలజీ'ని చేర్చడం ద్వారా అభివృద్ధి చేయబడిన విప్లవాత్మక ఉత్పత్తి. దాని విశేషమైన పనితీరుతో, శ్రీరామ్ ప్రోటోబజ్+ వేగంగా మెరుగైన ప్రభావాన్ని నిర్ధారిస్తుంది, సాగుదారులకు మెరుగైన లాభాలను అందిస్తుంది. శ్రీరామ్ డ్రిప్ఐటి వెజిటబుల్స్, కూరగాయలకు పూర్తి పోషకాహార పరిష్కారం, ఇది గేమ్ ఛేంజర్గా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బిజినెస్ హెడ్ సంజయ్ చబ్రా మాట్లాడుతూ, వ్యవసాయ ఆవిష్కరణల సరిహద్దులను శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్ అధిగమిస్తూనే ఉంది, ఈ కొత్త ఉత్పత్తి ఆవిష్కరణలు పెంపకందారులను వారి అభివృద్ధి చెందుతున్న అవసరాలను పరిష్కరించే స్థిరమైన వ్యవసాయ పద్ధతులను నడిపే అత్యాధునిక పరిష్కారాలతో సాధికారత కల్పించడానికి కంపెనీ నిబద్ధతకు అనుగుణంగా ఉన్నాయి అని అన్నారు.

## ప్లాటినమ్ లవ్ బ్యాండు

PLATINUM GUILD INTERNATIONAL

విజయవాడ : ప్రతి ప్రేమకథ ప్రత్యేకమైనది, తనదైన స్వంత భావోద్వేగాలు మరియు జ్ఞాపకాల కథను అల్లుకుని అది ఉంటుంది. ప్రేమ కు ప్రతి రూపంగా నిలిచే మెటల్తో కాకుండా ప్రత్యేకమైన ప్రేమ కథను జరుపుకోవడానికి మంచి మార్గం ఏముంటుంది ? 95% స్వచ్ఛమైన మరియు అరుదైన ప్లాటినం, ప్లాటినం లవ్ బ్యాండ్లు ప్రేమకు అత్యుత్తమమైన చిహ్నంగా నిలుస్తాయి. వ్యక్తిత్వాన్ని గౌరవించడం, బాధ్యతలను సమానంగా పంచుకోవడం, సాంప్రదాయ పాత్రలను అధిగమించడం వంటి ఆధునిక విలువలను కలిగి ఉంటుంది. 'మెటల్ ఆఫ్ లవ్' అని పిలవబడే ప్లాటినం, ప్రేమ మరియు ఐక్యత కు సంబంధించి యువ తరం యొక్క వివరణను నిర్వచించే కొత్త-యుగం విలువలతో ప్రతిధ్వనిస్తుంది. ఈ సీజన్లో, ప్లాటినం లవ్ బ్యాండ్లు హృదయాలను ఆకర్షిస్తాయి మరియు ట్రెండ్లను సెట్ చేస్తున్నాయి. శాశ్వతమైన అందం , సాటిలేని మన్నికకు ప్రసిద్ధి చెందిన ప్లాటినం కలకాలం చక్కదనం మరియు సమకాలీన శైలిని కోరుకునే జంటల అవసరాలను తీరుస్తుంది . ప్లాటినమ్ లవ్ బ్యాండ్లను ఎంచుకోవడం అంటే సంప్రదాయం మరియు ఆధునికత యొక్క సమ్మేళనాన్ని స్వీకరించడం, మీ ప్రేమ చిహ్నాన్ని జీవితాంతం రమణీయంగా ఉండేలా చూసుకోవడం. ప్లాటినమ్లో సెట్ చేయబడిన ఎంగేజ్మెంట్ రింగ్ల విషయానికి వస్తే, తాజా ధోరణులను గురించి ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ ()- ఇండియా బిజినెస్ డైరెక్టర్ పల్లవి శర్మ మాట్లాడుతూ, గ్లోబల్ ట్రెండ్ల ప్రభావంతో, ఎంగేజ్మెంట్ రింగ్లలో ప్లాటినం లవ్ బ్యాండ్లు ప్రాచుర్యం పొందాయి. కీలకమైన ట్రెండ్లలో సౌందర్యం, సంప్రదాయ మరియు సమకాలీన డిజైన్లను మిళితం చేసే 'ఆధునిక వింటేజ్ ' , శాశ్వతమైన ప్రేమకు ప్రతీకగా ఉండే 'త్రీ స్టోన్' లేదా 'ట్రినిటీ' రింగ్లు మరియు సన్నిహిత సంబంధాల కోసం రెండు రత్నాలను జత చేయడంతోపాటు ప్రముఖులు ఇష్టపడే 'టోయ్ ఎట్ మోయి' శైలి కూడా రత్నాలను ఎంచుకుంటున్నారు. వజ్రాలకు మించి, వివిధ కట్లు, రంగులు మరియు డిజైన్లను అన్వేషించడం కూడా ఇటీవలి కాలంలో నగరవాసులు చేస్తున్నారు.. అని అన్నారు.

## 6 ఆరోగ్యకరమైన స్నాక్స్తో బరువు తగ్గడం



అర్ధరాత్రి స్నేహితులతో కలిసి చిరుతిళ్ళు తినడం సరదాగా ఉంటుంది లేదా రాత్రుళ్ళు పని చేస్తున్నప్పుడు అవసరం కావొచ్చు. కానీ మన చిరుతిండి ఎంపికలు నేరుగా మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అనారోగ్యకరమైన ఎంపికలను చేసుకోవడం వలన బరువు పెరుగుట, జీర్ణ సమస్యలకు దారి తీయవచ్చు. డాక్టర్ రోహిణి పాటిల్, మరియు పోషకాహార నిపుణులు , అర్ధరాత్రి స్నాక్స్ కోసం బాదం మరియు గ్రీక్ యోగర్ట్ ను సిఫార్సు చేస్తున్నారు. ఇవి మీ ఆకలిని తీర్చడమే కాకుండా బరువు తగ్గడానికి మరియు మొత్తం శ్రేయస్సుకు కూడా సహాయపడతాయి. బాదంపప్పులు: బాదంపప్పులు ఒక అద్భుతమైన ఎంపిక. మధుమేహం , అధిక కొలెస్ట్రాల్ వంటి జీవనశైలి వ్యాధులకు దారితీసే అనవసరమైన బరువు పెరగకుండా ఉండేందుకు మీ ఆహారంగా తీసుకోవచ్చు. బాదంలో ప్రోటీన్, జింక్, మెగ్నీషియం మరియు డైటరీ ఫైబర్ వంటి 15 ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. గ్రీక్ యోగర్ట్: గ్రీక్ యోగర్ట్ అర్ధరాత్రి చిరుతిండికి అద్భుతమైన ఎంపిక, ఇందులో ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి, ఇది మీకు పూర్తి సంతృప్తిని కలిగించడంలో సహాయపడుతుంది. దీనిలో ఉండే అమైనో యాసిడ్ ట్రిప్టోఫాన్ మంచి నిద్రను ప్రోత్సహిస్తుంది. తాజా పండ్లు, బాదంపప్పులు లేదా తేనెతో దీన్ని ఆస్వాదించవచ్చు. చెర్రీ టొమాటోలు: చెర్రీ టొమాటోలు కేలరీలు తక్కువ , అధిక ఫైబర్ కలిగి ఉంటాయి. వీటిలో లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ కూడా ఉంటుంది, ఇది నిద్రను మెరుగుపరిచే ప్రయోజనాలను కలిగి ఉంటుంది. కాటేజ్ చీజ్: కాటేజ్ చీజ్ అనేది కేలరీలు తక్కువగా ఉండే మరొక ప్రోటీన్-ప్యాక్డ్ ఎంపిక, ఇది అర్ధరాత్రి చిరుతిండికి అద్భుతమైన ఎంపిక. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. కివి: కివి విటమిన్లు, ఖనిజాలు మరియు ఫైబర్ తో కూడిన తక్కువ కేలరీల పండు. కివిని రాత్రపూట, నిద్రవేళకు ముందు తీసుకోవడం వల్ల రాత్రపూట ప్రశాంతమైన రీతిలో నిద్ర పోవచ్చు.

### ఐఐఐడి షోకేస్ ఇన్సైడర్
## 2024లో సోమానీ సిరామిక్స్



2024 జూన్ 28 నుండి జూన్ 30, 2024 వరకు జరిగే ఐఐఐడి షోకేస్ ఇన్సైడర్ 2024 కు సంబంధించి హైదరా బాద్ లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ ఇంటీరియర్ డిజైనర్స్ తో సిరామిక్స్ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న సోమానీ సిరామిక్స్ చేతులు కలిపింది. ఈ సిరామిక్స్ అగ్రగామి నగరంలోని ఇంటీరియర్ డిజైన్ కమ్యూనిటీ అవసరాలను తీర్చడానికి తన ఉత్పత్తులను ఈ కార్యక్రమంలో ప్రదర్శించింది. సోమానీ సిరామిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అభిషేక్ సోమానీ ఈ కార్యక్రమంతో కలసి పని చేయడం గురించి మాట్లాడుతూ, షోకేస్ ఇన్సైడర్ 2024 కోసం ఐఐఐడితో భాగస్వామ్యం మాకు దక్షిణ భారతదేశంలోని ఇంటీ రియర్ డిజైన్ కమ్యూనిటీతో సన్నిహితంగా ఉండటానికి ఒక అద్భుతమైన అవకాశం అందించింది. డిజైన్, వి నూత్నతల సరిహద్దులను అధిగమించడంపై మేం దృష్టి పెడుతున్నాం. ఈ కార్యక్రమం మా ప్రీమియం ఉత్ప త్తులను ప్రదర్శించడానికి మాత్రమే కాకుండా ఇంటీరియర్ స్పేస్ ల భవిష్యత్తును రూపొందించే ప్రతిభావంతు లైన నిపుణులను కలుసుకునేందుకు ఇది వీలు కల్పిస్తుంది అని అన్నారు. వినూత్న ఉపరితల ఫినిషింగ్, పెద్ద పరిమాణాలు, అద్భుత రంగుల మిశ్రమం, సర్ఫేస్ ఫినిషింగ్ కు పేరు గాంచిన పెద్ద ఫార్మాట్ స్లాబ్ల ప్రత్యేక కలెక్షన్ అయిన సోమానీ మాక్స్ కవర్స్టోన్ ప్రదర్శన ఈ కార్యక్రమం ప్రధాన ఆకర్షణల్లో ఒకటి. ఇవి వాల్ క్లాడింగ్, ఫ్లోరింగ్, కిచెన్లు, సిల్స్, కౌంటర్టాప్స్, ఫర్నీచర్లతో సహా అనేక వినియోగాలకు అనుకూలంగా ఉంటాయి. స్థాపత్య ఉత్సవ్ కోసం సోమానీ సహకారంతో వ్యర్థ టైల్స్ ని ఉపయోగించి విద్యార్థులు రూపొందించిన కుడ్య కళాఖండాల ప్రదర్శన కూడా ఈ ఈవెంట్కు సంబంధించి మరో ముఖ్యమైన ఆకర్షణ. వ్యర్థ టైల్స్ కళాత్మక పునర్వినియోగాన్ని ఈ కార్యక్రమం ప్రోత్సహించింది. పర్యావరణ సుస్థిరతకు అండగా నిలిచింది. అంతేగాకుండా ఆర్కిటెక్టులు, భవన నిర్మాణ సంబంధిత వ్యక్తుల మధ్య సోదరభావం పెంచింది. దానికి తోడుగా, పరిశ్రమలో యువ ప్రతిభావంతులను, వారి కళాత్మక వ్యక్తీకరణను ప్రోత్సహించడానికి మేం ఇచ్చే ప్రాధాన్యతను ఇది చాటిచెప్పింది. రీసైక్లింగ్ ప్రాముఖ్యం గురించి అవగాహన పెంచడం, పర్యావరణ బాధ్యతాయుత నిర్వాహకులుగా మారడానికి భవిష్యత్ తరాలను ప్రేరేపించడం కూడా ఈ కార్యక్రమం లక్ష్యం. సిరామిక్స్ దిగ్గజం సోమానీ క్రియాశీల భాగస్వామ్యంతో ఐఐఐడి ఇన్సైడర్ ఈవెంట్ ఇంటీరియర్ డిజైన్ పరిశ్రమలో సంప్రదాయం, ఆధునికత, వినూత్నత, నైపుణ్యం ఉన్నత స్థాయిలను వేడుక చేసింది.

## ఫ్యాన్కోడ్లో ఆంధ్రా ప్రీమియర్ లీగ్ 2024




ఆంధ్రా ప్రీమియర్ లీగ్కు అధికారిక డిజిటల్ భాగస్వామి అయిన ఫ్యాన్కోడ్, ఇంగ్లీష్ కామెంటరీతో పాటు అన్ని మ్యాచ్లను తెలుగు వ్యాఖ్యానంతో ప్రసారం చేస్తుంది. ఈ లీగ్కు తెలుగు వ్యాఖ్యాతలుగా ఐపీఎల్ మాజీ స్టార్లు, ఆంధ్రా ఆటగాళ్లు టి.సుమన్, కళ్యాణ్ కృష్ణ వ్యవహరించనున్నారు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ యొక్క రాబోయే సీజన్ జూన్ 30న ప్రారంభమవుతుంది మరియు జూలై 13 వరకు కొనసాగుతుంది. రాయలసీమ కింగ్స్, కోస్టల్ రైడర్స్, కేవీఆర్ ఉత్తరాంధ్ర లయన్స్, మార్లిన్ గోదావరి టైటాన్స్, బెజవాడ టైగర్స్ మరియు వైజాగ్ వారియర్స్ ఆరు జట్లు పాల్గొంటున్నాయి, మరియు కొన్ని మార్క్యూ ప్లేయర్లలో రికీ భుయ్, కెఎస్ భరత్, షేక్ రషీద్, హరి శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు. మొత్తం 19 మ్యాచ్లు విశాఖపట్నంలోనే జరగనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయలసీమ కింగ్స్ ఆదివారం జరిగే ఓపెనింగ్ మ్యాచ్లో ఏపిఎల్ 2022 విన్నర్స్ కోస్టల్ రైడర్స్తో తలపడుతుంది, ఈ మ్యాచ్లో గత సంవత్సరం ఫైనల్కు మళ్లీ రీమ్ఛ్ ఉంటుంది. రోజంతా ఆటలు మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభమవుతాయి, సాయంత్రం ఆటలు సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమవుతాయి. ఈ లీగ్కు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ మద్దతునిస్తుంది మరియు స్థానిక ఆటగాళ్లకు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించడానికి వేదికగా కూడా ఉపయోగపడుతుంది, అన్ని గేమ్లు ఫ్యాన్కోడ్లో ప్రత్యక్ష ప్రసారం చేయబడతాయి. పూర్తి సీజన్ పాస్ రూ.89కి అందుబాటులో ఉంటుంది మరియు కొత్త వినియోగదారులు రూ.25తో ఒక్క గేమ్ను కూడా చూడవచ్చు.

### మారియట్ ఎగ్జిక్యూటివ్ అపార్ట్మెంట్స్
## సరికొత్త బాంకెట్ స్పేస్ అల్టెయిర్

హైదరాబాద్ : వ్యాపారం లేదా విశ్రాంతి, కార్పొరేట్ కాన్ఫరెన్సు, మైస్ సమావేశాలు, వ్యక్తిగత వేడుకలు మరియు వివాహ మహోత్సవాలు సహా అన్ని రకాల సమావేశాలకు అనుగుణంగా ఇండోర్ మరియు అవుట్డోర్ ప్రాంగణాలను అందిస్తూ మారియట్ ఎగ్జిక్యూటివ్ అపార్ట్మెంట్స్ హైదరాబాద్ ఇప్పుడు నగరంలో సరికొత్త బాంకెట్ స్పేస్-అల్టెయిర్ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ఆహ్లాదకరమైన ప్రకృతి నడుమ, హైదరాబాద్ ఐటి కాంప్లెక్స్ వద్ద తొమ్మిది అంతస్తులు పైన అన్ని సందర్భాలకు సరిపోయే అనుకూలమైన ఆఫరింగ్స్ తో , అసమానమైన సేవలు అందించడానికి ఇది ఉద్దేశించబడింది. ఆల్టెయిర్లో 3,444 చదరపు అడుగుల విస్తీర్ణంలో అందమైన టెర్రేస్డ్ గార్డెన్లు ఉన్నాయి, అలాగే మూడు స్టూడియోలు (వరుసగా 974, 1,578 మరియు 1,580 చదరపు అడుగులు) మొత్తం 12,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 450 మంది అతిథులు వేడుక చేసుకునే వసతి వుంది. మూడు స్టూడియోలు అవసరమైతే ఏకం చేసుకోవచ్చు. ఇంకా, ఈ స్థలం కి నిలయంగా ఉంది-రోజంతా ప్రత్యేకమైన రూఫ్టాప్ డైనింగ్ అవుట్పోస్ట్ అద్భుతమైన నగర వీక్షణలు మరియు ప్రాంతీయ మరియు ప్రపంచ రుచికరమైన వంటకాలతో పాటు రూపొందించిన కాక్టెయిల్లను అందించే మెనూ కలిగి ఉంటుంది. మారియట్ ఎగ్జిక్యూటివ్ అపార్ట్మెంట్స్ హైదరాబాద్ జనరల్ మేనేజర్ అశ్విన్ వైద్య మాట్లాడుతూ , మా అపార్ట్మెంట్ తరహా లివింగ్ కాన్సెప్ట్ తో ఫైవ్ స్టార్ హోటల్ మరియు 75-కీల ఫైన్-ట్యూనింగ్లతో సజావుగా విలీనమైంది, నగర ఆధారిత ఈవెంట్లను కోరుకునే కార్పొరేట్ మరియు విశ్రాంతి అతిథులకు సరైన గమ్యస్థానంగా ఈ ప్రాపర్టీ నిలుస్తుంది. హైదరాబాద్ మార్కెట్ అంచనాలు పురోగమిస్తున్నందున, మేము మా అతిథుల బిజీ సోషల్ క్యాలెండర్ల నుండి-కిట్టి పార్టీలు మరియు ల్యాండ్మార్క్ వేడుకల నుండి ఐటి , ఫార్మాస్యూటికల్ క్లయింట్ల కోసం కార్పొరేట్ ఈవెంట్ల వరకు ప్రయోజనం పొందాలని చూస్తున్నాము అని అన్నారు.

## 1 నుండి అమెజాన్ ఫ్రెష్ సూపర్ వేల్యూ డేస్

బయట వర్షం కురుస్తుండగా . మీరు ఒక కప్పు నిండా సూప్ కోరుకుంటున్నా, సంతృప్తిగా డిన్నర్ చేయాలని కోరుకున్నా, లేదా ప్రశాంతమైన టీ-టైమ్ ట్రీట్ కోరుకున్నా అమెజాన్ ఫ్రెష్ యొక్క సూపర్ వేల్యూ డేస్ తో 1 నుండి 7 జులై 2024 వరకు అన్ని నిత్యావసరాలు నిల్వ చేసుకోండి. తాజా పండ్లు, కూరగాయలు నుండి స్నాక్స్, పానియాలు, నిత్యావసరాలు వంటి విస్తృత శ్రేణి ఉత్పత్తులపై 45% వరకు తగ్గింపును ఆనందించండి. కస్టమర్స్ తాము కోరుకున్న డెలివర్ స్లాట్స్ ఎంచుకోవచ్చు మరియు ఇంట్లో ఉత్తమమైన మాన్సూన్ డైనింగ్ అనుభవం కల్పించడానికి వేదక, ఫార్చ్యూన్, ఆశీర్వాద్, దావత్ వంటి ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్ పై ఆదాలను ఆనందించవచ్చు. ప్రైమ్ రిపీట్ కస్టమర్స్ పండ్లు కూరగాయలపై రూ. 200 మరియు ఫ్లాట్ రూ. 50 క్యాష్ బాక్ ను ఆనందించవచ్చు.

సూర్య
విజయవాడ
శనివారం
29 జూన్ 2024


# నాపై ఉన్న పోక్సో కేసును కొట్టేయండి



● కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప
● కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలు

ఢిల్లీ: తనపై దాఖలైన పోక్సో కేసును రద్దు చేయాలని కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడియూరప్ప కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోక్సో కేసుకు సంబంధించిన ప్రత్యేక కోర్టులో ఆయనపై పోలీసులు గురువారం ఛార్జిషీట్ దాఖలు చేశారు.
17 ఏళ్ల బాలికపై యడియూరప్ప లైంగిక దాడికి పాల్పడినట్లు లోక్‌సభ ఎన్నికలకు కొద్దిరోజుల ముందు ఆరోపణలు వచ్చాయి. ఓ మోసం కేసులో సాయం చేయాలంటూ బాధితురాలు, ఆమె తల్లి ఫిబ్రవరి 2న యడియూరప్పను కలిశారు. ఆ సమయంలో తన కుమార్తెను ఆయన బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లి ఫిర్యాదు చేశారు. దీంతో సదాశివనగర్ పోలీసులు ఆయనపై పోక్సో కేసు నమోదు చేశారు. ప్రస్తుతం క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ ఈ కేసుపై దర్యాప్తు చేస్తోంది.ఆరోపణలు చేసిన బాధితురాలి తల్లి ఇటీవల ఊపిరితిత్తుల క్యాన్సర్తో ప్రాణాలు కోల్పోయారు. అయితే, అంతకంటే ముందే బాధితురాలు, ఆమె తల్లి వాంగ్మూలాలను సీఐడీ రికార్డ్ చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా.. ఈ ఆరోపణలను మాజీ సీఎం ఖండించారు. తనపై కుట్రలకు పాల్పడేవారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. దీనిపై తాను న్యాయపోరాటం చేస్తానని తెలిపారు.

# ట్రంప్ దూకుడు.. బైడెన్ తడబాటు..



● ఆసక్తికరంగా అధ్యక్ష అభ్యర్థుల చర్చ ● తొలిసారి ముఖాముఖి తలపడ్డ ఇద్దరు నేతలు ● ఇద్దరి మధ్య వివిధ అంశాలపై వాడీవేడిగా చర్చలు ● ట్రంప్ హయాంలో ఆర్థికవ్యవస్థ పూర్తిగా కుప్ప కూలిందన్న బైడెన్
● పుతిన్‌కు పూర్తి స్వేచ్ఛ నిచ్చాననటం సరికాదన్న ట్రంప్ ● ఒకానొక దశలో సంయమనం కోల్పోయిన నేతలు
● వ్యక్తిగత విమర్శలకూ దిగుతూ విమర్శలు ● ట్రంప్ పైచేయి సాధించినట్లు సీఎన్ఎన్ పోల్లో మెజారిటీ వీక్షకులు

వాషింగ్టన్: అధ్యక్షుడు జో బైడెన్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ల ప్రత్యక్ష చర్చ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. 2020 అధ్యక్ష ఎన్నికల గందరగోళం తర్వాత వీరిద్దరూ తొలిసారి ముఖాముఖి తలపడ్డారు. అట్లాంటాలోని సీఎన్ఎన్ ప్రధాన కార్యాలయంలో భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం ఈ కార్యక్రమం జరిగింది. చర్చలో బైడెన్, ట్రంప్ ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించుకున్నారు. ఒకానొక దశలో సంయమనం కోల్పోయిన నేతలు వ్యక్తిగత విమర్శలకూ దిగారు. మాజీ అధ్యక్షుడు దూకుడు ప్రదర్శించగా.. బైడెన్ కొన్నిచోట్ల తడబడ్డట్లు కనిపించారు. బైడెన్ను ట్రంప్ ఫెయిల్యూర్గా అభివర్ణించారు. దీనికి ప్రతిగా ట్రంప్ను బైడెన్ దోషి అంటూ ఆరోపణలు గుప్పించారు. చర్చలో నిర్వాహకులు తప్ప మరెవరూ లేకపోవడం గమనార్హం. పైగా ఈసారి ఒకరు మాట్లాడుతుండగా.. మరొకరి మైక్లను కట్ చేశారు. చర్చలో ట్రంప్ పైచేయి సాధించినట్లు సీఎన్ఎన్ పోల్లో మెజారిటీ వీక్షకులు అభిప్రాయపడ్డారు. ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ సైతం బైడెన్ చర్చను నెమ్మదిగా ప్రారంభించినట్లు తెలిపారు. కానీ, చివరకు హుందాగా, దీటుగా ముగించారని పేర్కొన్నారు. మొత్తం చర్చలో ట్రంప్ 23 నిమిషాల ఆరు సెకన్లు మాట్లాడగా.. బైడెన్ 18 నిమిషాల 26 సెకన్లు తీసుకున్నారు.వివిధ అంశాలపై ఇరువురి నేతల అభిప్రాయాలు సంక్షిప్తంగా..

**ఆర్థిక వ్యవస్థ..**
ట్రంప్ హయాంలో అనుసరించిన ఆర్థిక విధానాలపై విమర్శలు గుప్పిస్తూ బైడెన్ చర్చను ప్రారంభించారు. సంపన్నులకు అనుకూల వైఖరిని అవలంబించారని దుయ్యబట్టారు. దీంతో ఆర్థికవ్యవస్థ పూర్తిగా కుప్ప కూలిందన్నారు. ఉద్యోగ కల్పన పూర్తిగా క్షీణించిందన్నారు. నిరుద్యోగం 15 శాతానికి చేరిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ ఆర్థికవ్యవస్థను గాడిన పెట్టాల్సిన బాధ్యతను ప్రజలు తనపై ఉంచినట్లు పేర్కొన్నారు. దీనికి బదులిస్తూ.. బైడెన్ హయాంలో కేవలం అక్రమ వలసదారులకు మాత్రమే ఉద్యోగాలు లభించాయని ట్రంప్ విమర్శించారు. ద్రవ్యోల్బణం చుక్కలు చూపిస్తోందన్నారు. పన్ను కోతల వల్ల ఆర్థిక వ్యవస్థ ఎప్పుడూ లేనంత దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటోందని విమర్శించారు.

**విదేశాంగ విధానం..**
విదేశాంగ విధానంపైకి రాగానే చర్చ వాడీవేడిగా సాగింది. అఫ్గానిస్థాన్ నుంచి అమెరికా బలగాల ఉపసంహరణ అత్యంత ఘోరంగా సాగినట్లు ట్రంప్ విమర్శించారు. అమెరికా చరిత్రలోనే అదో దుర్దినంగా నిలిచిపోతుందని బైడెన్ అమలుచేసిన అఫ్గాన్ నుంచి బలగాల నిష్క్రమణ విధానాన్ని దుయ్యబట్టారు. తన హయాంలో చాలా గౌరవప్రదంగా సైనికులు బయటకు వచ్చేలా ఏర్పాట్లుచేశామని తెలిపారు. దీనిపై బైడెన్ స్పందిస్తూ.. ట్రంప్ హయాంలో తాలిబన్లు అఫ్గాన్ సామాన్య పౌరులను చంపుతూనే ఉన్నారని తెలిపారు. దీనిపై అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పైగా అక్కడ మరణించిన అమెరికా సైనికులను ట్రంప్ దుర్భాషలాడారని ఆరోపించారు. ఈసందర్భంగా ఇరాక్లో పనిచేసి తర్వాత మరణించిన తన కుమారుడు బ్యూను బైడెన్ గుర్తుచేసుకున్నారు. మరోవైపు ఉక్రెయిన్-రష్యా గురించి మాట్లాడుతూ.. పుతిన్కు ట్రంప్ పూర్తి స్వేచ్ఛనిచ్చారన్నారు. పైగా అనేకమంది సైనికుల ప్రాణాలు కోల్పోయినందునే రష్యా ప్రతిదాడి చేస్తోందని సమర్థించారని ఆరోపించారు. ఈ ఆరోపణలను ట్రంప్ ఖండించారు.

**వలస విధానం..**
ఇరువురు నేతల మధ్య సాగిన ముఖాముఖి చర్చలో వలస విధానం మరో కీలక అంశంగా నిలిచింది. అమెరికా విధానాలపై ట్రంప్ కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నాని బైడెన్ తెలిపారు. అక్రమ వలసదారులను ఆహ్వానిస్తున్నారన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. ట్రంప్ మాట్లాడుతూ.. దేశ దక్షిణ సరిహద్దులను భద్రంగా ఉంచడంలో బైడెన్ విఫలమయ్యారని తెలిపారు. దీన్ని బైడెన్ చేసిన నేరంగా తాను అభివర్ణిస్తానన్నారు.

**గర్భ విచ్ఛిత్తి..**
ఈసారి ఎన్నికల్లో గర్భవిచ్ఛిత్తి అంశం కీలకంగా మారిన విషయం తెలిసిందే. తాజా డిబేట్లోనూ ఈ విషయం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. గర్భవిచ్ఛిత్తి నిషేధాన్ని బైడెన్ తప్పుబట్టారు. దీన్ని అనుమతిస్తూ ఇచ్చిన రో వర్సెస్ వేడ్ తీర్పును పునరుద్ధరిస్తామని తెలిపారు. గర్భవిచ్ఛిత్తి అనేది ఆ మహిళ, వైద్యులు తేల్చాల్సిన అంశమని.. రాజకీయ నాయకులు కాదని బైడెన్ వ్యాఖ్యానించారు. మరోవైపు ఈ అంశాన్ని ఆయా రాష్ట్రాలకే వదిలేయాలని ట్రంప్ అభిప్రాయపడ్డారు. గర్భవిచ్ఛిత్తిపై ఎలాంటి పరిమితులు లేకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు.

**ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం..**
ఇజ్రాయెల్కు తమ మద్దతు కొనసాగుతుందని బైడెన్ పునరుద్ఘాటించారు. ఘర్షణలకు పూర్తిగా హమాస్దే బాధ్యతని విమర్శించారు. యుద్ధం ముగించడానికి వారే ముందుకు రావడం లేదని ఆరోపించారు. ఉగ్రవాదాన్ని అంతమొందించాల్సిందేనని స్పష్టం చేశారు. అయితే, ఇజ్రాయెల్తో సత్సంబంధాలు కొనసాగిస్తూనే దీనికి ఒక ముగింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ట్రంప్ సైతం ఈ విషయంలో ఇజ్రాయెల్కు మద్దతుగా నిలిచారు. అయితే, బైడెన్ వైఖరిలో మార్పు వచ్చిందని.. ఓ పాలస్తీనావాసిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వీటితో పాటు కొవిడ్-19, సామాజిక భద్రత, మెడికేర్, పన్నులు, ట్రంప్పై కేసులు, 2020 క్యాపిటల్ దాడులు, మాజీ సైనికుల భద్రత, నాటో వంటి అంశాలు సైతం చర్చకు వచ్చాయి.

# నీట్ అవకతవకలపై చర్చ జరగాలి

## ప్రధాని మోడీకి రాహుల్ డిమాండ్



ఢిల్లీ: నీట్ పరీక్ష నిర్వహణలో అవకతవకలఅంశంపై పార్లమెంట్లో చర్చ జరగాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ప్రవేశపెట్టే ముందు ఈ అంశంపై లోతైన చర్చ జరగాలని కోరారు. యువత ఆందోళన చెందుతున్నారు. వారికి ఏం జరుగుతుందో తెలియదు. విద్యార్థుల ఆందోళనలను తగ్గించడానికి పార్లమెంటులో అధికార, ప్రతిపక్షాలు చర్చించాలి. వారిలో భయాందోళనలు తొలగించాలి. ఇది యువతకు సంబంధించిన సమస్య కాబట్టి, ఈ సమస్యపై లోక్ సభలో గౌరవప్రదమైన చర్చ జరగాలని నేను ప్రధానిని కోరుతున్నారు. నీట్ పేపర్ లీకేజీపై చర్చ జరగాలని ఇప్పటికే ప్రతిపక్ష నేతలందరూ అంగీకరించారు. దేశ భవిష్యత్తు యువతది. వారికి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలి అని రాహుల్ కోరారు.

# సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన పి.వి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సంస్కరణలతో దేశ ఆర్థిక ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత మాజీ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. మాజీ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు జయంతిని పురస్కరించుకొని ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో పి.వి. చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రంలో వివిధ శాఖల మంత్రిగా, ప్రధానమంత్రిగా పి.వి. చేసిన సేవలు మరువరానివని పేర్కొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి రెడ్డి పి.వి. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఢిల్లీలో భారీ వర్షాలు..

● పలు ప్రాంతాలు జల దిగ్బంధం..! ● 3 గంటల వ్యవధిలో 148.5 మి.మీ. ● రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్‌లో ● విమానాశ్రయంలో కుప్పకూలిన టెర్మినల్-1 పైకప్పు



న్యూఢిల్లీ : దేశ రాజధాని దిల్లీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లోకి పెద్ద మొత్తంలో వరదనీరు వచ్చి చేరింది. గత 24 గంటల్లో సఫ్దార్జంగ్లో 228.1 మిల్లీమీటర్ల వాన పడింది. నిన్న రాత్ర కేవలం 3 గంటల వ్యవధిలో 148.5 మి.మీ. కురిసింది.
చాలా కాలనీల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్లు ఏర్పడ్డాయి. ఇందిరాగాంధీ విమానాశ్రయంలో రాకపోకలపై ప్రతికూల ప్రభావం చూపింది. చాలా విమాన సర్వీసుల్లో జాప్యం చోటుచేసుకొంది. స్పైస్జెట్ ఇప్పటికే తన ట్విటర్ ఖాతాలో ఈ విషయాన్ని వెల్లడించింది. దక్షిణ డిల్లీలో గోవిందపురి ప్రాంతంలో వరద నీరు భారీగా చేరడంతో వాహనాలు నిలిచిపోయాయి. తీన్మూర్తి మార్గంలో కూడా వరద నీరు భారీ స్థాయిలో చేరింది. మింటో రోడ్డులో ఓ ట్రక్కు పూర్తిగా నీట మునిగింది. మరో వారం రోజులపాటు ఇక్కడ వాతావరణం మేఘావృతమై ఉంటుందని అధికారులు వెల్లడించారు. జూన్ 30వ తేదీన భారీ వర్షం కురిసే అవకాశం ఉందన్నారు.
నగరంలో చాలా ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందికరమైన మార్గాల వివరాలను ఎక్స్లో పోస్టు చేశారు. శాంతివన్ నుంచి ఐఎస్బీటీ వరకు అవుటర్ రింగడ్డు రెండువైపులా ప్రయాణించలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. అనువర్త మార్గంలో కూడా ట్రాఫిక్కు ఇబ్బందిగా ఉందని పేర్కొన్నారు. విమానాశ్రయంలో టెర్మినల్-1 పైకప్పులో కొంతభాగం శుక్రవారం తెల్లవారుజామున కుప్పకూలింది. ట్యాక్సీలు సహా పలు కార్లపై పడటంతో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. శిథిలాల కింద ఓ వ్యక్తి చిక్కుకున్నాడు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఆయన్ని రక్షించారు.

# మృతుడి కుటుంబానికి పరిహారం

● ఢిల్లీ ఎయిర్ పోర్టు ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించిన కేంద్ర మంత్రి ● టెర్మినల్ కుప్పకూలిన ఘటనపై స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ ● సహాయక చర్యలు ముమ్మరం.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ విమానాశ్రయంలో టెర్మినల్ - 1 రూఫ్లోని కొంత భాగం శుక్రవారం తెల్లవారుజామున కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. ఆరుగురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి.. సహాయక చర్యలు చేపట్టారు. అటు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. రూఫ్ పడిన ప్రాంతాన్ని పరిశీలించి.. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని.. స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. టెర్మినల్ - 1 వద్ద ప్రయాణికులందరికీ తగిన ఏర్పాట్లు చేయాలని విమానయాన సంస్థలకు సూచించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేలా ఆదేశాలిచ్చామన్నారు.

**పరిహారం ప్రకటన**
కాగా, ఈ ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి రూ.20 లక్షలు, గాయపడ్డ వారికి రూ.3 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్ ప్రకటించారు. 'ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉంది. ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. టెర్మినల్-2, టెర్మినల్-3 నుంచి విమానాల రాకపోకలు సాగుతున్నాయి. ప్రయాణికులకు టిక్కెట్ ఛార్జీలు వెనక్కి ఇస్తాం. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం. ఈ రోజు కూలింది పాత భవనంలోని పైభాగం. 2009లో నిర్మించిన భవనం పైకప్పు మాత్రమే కూలింది. ఇది ప్రధాని మోదీ ప్రారంభించింది కాదు. ఆ భవనం అవతలి వైపు ఉంది. ఘటనకు సంబంధించి పూర్తి నివేదిక అందాక తదుపరి చర్యలు చేపడతాం.' అని పేర్కొన్నారు.

**ఇదీ జరిగింది**
ఢిల్లీలో గత 2 రోజులుగా వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గాలివానకు ఎయిర్ పోర్టులోని టెర్మినల్ - 1లో పైకప్పు కుప్పకూలింది. ఈ రూఫ్ ట్యాక్సీలు సహా పలు కార్లపై పడడంతో ఓ వ్యక్తి మృతి చెందగా.. మరో ఆరుగురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, ఎయిర్ పోర్టు అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. మొదట నలుగురిని రెస్క్యూ చేశామని తర్వాత శిథిలాల కింద మరో ఇద్దర్ని గుర్తించి బయటకు తీసినట్టు ఎయిర్ పోర్టు అధికారి తెలిపారు. అదే టైంలో ఒకరు మృతి చెందినట్టు కూడా గుర్తించామని పేర్కొన్నారు. అటు, ఈ ఘటనతో టెర్మినల్ - 1 నుంచి బయలుదేరే అన్ని విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపేస్తున్నట్లు విమానాశ్రయ అధికారులు ప్రకటించారు. సహాయక చర్యలు పూర్తి కాగానే సర్వీసులు పునరుద్ధరించనున్నారు.

**భారీ వర్షాలు**
మరోవైపు, ఇప్పటివరకూ భానుడి ఉగ్రరూపంతో వేడెక్కిన ఢిల్లీలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వరుణుడి రాకతో ప్రజలు కాస్త ఉపశమనం పొందారు.
అయితే, ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న వర్షాలతో చాలా ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది. ఈ క్రమంలో వాహనాలు పూర్తిగా నీట మునిగాయి. ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో వాహనాలు పూర్తిగా నీట మునిగిన దృశ్యాలు నెట్టింట వైరల్గా మారాయి.

# తెలంగాణ అభివృద్ధికి సహకరించండి

● కొత్తగా పరిశ్రమలను ఏర్పాటు చేయండి
● సిసిఐ సిమెంట్ పరిశ్రమను పునరుద్ధరించండి
● కేంద్ర మంత్రి కుమార స్వామితో తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ (పిఎస్ యూ) లకు రాష్ర ప్రభుత్వం అప్పట్లో కేటాయించిన భూములను వెనక్కు తిరిగి ఇవ్వాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామిని కోరారు. రాజధాని పర్యటనలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు కేంద్ర మంత్రితో సమావేశమై పలు అంశాలను చర్చించారు. ప్రభుత్వరంగ సంస్థలను కేంద్రం పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమం కింద విక్రయించాలని నిర్ణయించినందున వీటి మిగులు భూములను తిరిగి అప్పగించాలని శ్రీధర్ బాబు అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 70 సంవత్సరాల్లో అనేక ప్రభుత్వరంగ సంస్థలను ఏర్పాటు చేయగా వాటికి అప్పట్లో వేలాది ఎకరాల భూములను కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. ఖాయిలా పడిన ఆదిలాబాద్ సిసిఐ సిమెంటు పరిశ్రమను పునరుద్ధరించి స్థానికంగా ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలని కోరారు. 4 లక్షల టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యం ఉన్న ఈ సిమెంటు పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం 2100 ఎకరాల సున్నపు రాతి గనులతో పాటు మొత్తం 2290 ఎకరాల భూమిని ఉచితంగా అందజేసిందని గుర్తు చేసారు. దీనిని ప్రయివేటు పరం చేసే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరారు. తెలంగాణాలో పరిశ్రమల ఏర్పాటుకు అత్యంత అనుకూల పరిస్థితులు ఉన్నందున కొత్తగా ఏర్పాటు చేయబోయే ఇండస్ట్రీస్ ను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో రాష్ట్రం ముందుంది. ఇక్కడ భూములు, నీరు, విద్యుత్తు అవసరాల మేరకు అందుబాటులో ఉన్నందున పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.రాష్ట్రంలో శిక్షణ పొందిన మానవ వనరులకు కొదవ లేదని, ఐటిఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ స్థాయిల్లో స్కిల్డ్ మ్యాన్ పవర్ సమృద్ధిగా ఉందని వెల్లడించారు. రాష్ట్రాన్ని సందర్శించి ఇక్కడి అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలన్న శ్రీధర్ బాబు అభ్యర్థనకు కుమారస్వామి సానుకూలంగా స్పందించారు. త్వరలో హైదరాబాద్ కు వచ్చి తన దృష్టికి తెచ్చిన అన్ని విషయాలపై అధికారులతో చర్చిస్తానని హామీ ఇచ్చారు.

# బీఆర్ఎస్‌కు మరో షాక్



● వికెట్ నెం.6 కాంగ్రెస్‌లోకి జంప్ ● కారు దిగిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
● పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః గులాబీ దళపతి, మాజీ సీఎం, అధినేత కేసీఆర్ వద్దంటున్నా.. మంచి రోజులు వస్తాయని నచ్చజెబుతున్నా.. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్యేలు వినిపించుకోవడం లేదు. మొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి.. నిన్న డాక్టర్ సంజయ్ కుమార్.. నేడు ఆ పార్టీకి చెందిన మరొక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. దీంతో 39 మంది ఎమ్మెల్యేలను గెలిచి.. ఉప ఎన్నికలో ఒక సీటును కోల్పోయి.. అధికారికంగా 38కి తగ్గిన కారు పార్టీకి, అనధికారికంగా ఆరుగురు ఎమ్మెల్యేలు జలక్ ఇచ్చారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన మూడు రంగుల కండువా కప్పుకొన్నారు. 2014లో కాంగ్రెస్ తరవున చేవెళ్ల నుంచి తొలిసారి గెలిచిన కాలె యాదయ్య.. అనంతరం ఆ పార్టీకి షాక్ ఇస్తూ నాటి టీఆర్ఎస్ లో చేరారు. 2018లో టీఆర్ఎస్ తరవున, 2023లో బీఆర్ఎస్ నుంచి విజయం సాధించారు. ఇప్పుడు మళ్లీ సొంత గూటికి చేరారు. వైఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీకి సెంటిమెంట్ నియోజకవర్గంగా నిలిచింది చేవెళ్ల. అలాంటిచోట 1999 నుంచి 2014 వరకు కాంగ్రెస్ దే గెలువు. 2009లో రిజర్వుడ్ గా మారినా ఇదే ఫలితం వచ్చింది. కానీ, కాలె యాదయ్య కాంగ్రెస్ నుంచి జంప్ కొట్టాక రెండుసార్లుగా బీఆర్ఎస్ జెండా ఎగిరింది. ఎమ్మెల్యే వికెట్ నంబర్ 6 రాష్ట్రంలో బీఆర్ఎస్ తరవున గెలిచి కాంగ్రెస్ లో చేరిన ఆరో ఎమ్మెల్యే కాలె యాదయ్య. తెల్లం వెంకట్రావ్ (భద్రాచలం), దానం నాగేందర్ (ఖైరతాబాద్), కడియం శ్రీహరి (స్టేషన్ ఘనపూర్),సంజయ్ కుమార్ (జగిత్యాల), పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్స్ వాడ) ఇప్పటికే హస్తం గూటికి చేరారు.

# పీవీకి బిజెపి ఎంపీల నివాళులు



న్యూ డిల్లీ బ్యూరో ప్రతినిధి: దివంగత భారత ప్రధాని బహుభాషా కోవిదుడని భారతీయ జనతా పార్టీ ఎంపీలు పేర్కొన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో దివంగత పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ , ఈటల రాజేందర్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. డిల్లీ తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేరికపై డిప్యూటీ సీఎం స్పందన

తెలంగాణ బ్యూరోప్రతినిధి: సీడబ్ల్యూసీ సమావేశం లో చర్చించిన అంశాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఢిల్లీ లో మీడియాతో మాట్లాడుతూ.. భారత్ జోడో యాత్ర ద్వారా ఐక్యతను చాటి చెప్పిన రాహుల్ గాంధీ లోక్ సభ లో ప్రతిపక్ష నేతగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై మంత్రి మండలి కూర్పు, ఆర్గనైజేషన్ గురించి చర్చించామన్నారు. బీజేపీ , బీఆర్ఎస్ పార్టీలు తమ ప్రభుత్వంపై కుట్రలు, కుతంత్రాలు చేస్తూ.. కూల్చివేస్తామని ప్రకటిస్తున్నాయన్నారు. మరోవైపు కాంగ్రెస్లో చేరికల అంశంపై కూడా చర్చించామన్నారు. కాగా పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీవీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్థిక పరమైన సంస్కరణలు తెచ్చి ప్రపంచ పోటీలో భారతదేశాన్ని నిలిపారన్నారు. భారతదేశ పాలనలో తెలుగువారి ముద్రవేసి గర్వపడేలా చేశారని, పీవీ భవిష్యత్ తరాల పాలనకు పునాదులు వేసారన్నారు. రాష్ట్రప్రభుత్వం పీవీ మార్గాన్ని అవలంబిస్తోందని, ఆయన ఆలోచనలు ముందుకు తీసుకు వెళుతుందని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మరోవైపు ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదో రోజు శుక్రవాం పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. తాజా పరిణామాలపై ఇద్దరు నేతలు చర్చించారు. ఇవాళ మరోసారి కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్ మున్షీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,శ్రీధర్ బాబు సమావేశం కానున్నారు. మంత్రివర్గం విస్తరణ, టీపీసీసీ నియామకం, ఇతర పార్టీల నేతలను పార్టీలో చేర్చుకునే అంశం, పార్టీలోని తాజా రాజకీయ పరిణామాలపై అధిష్టానం పెద్దలతో చర్చలు జరపనున్నారు. కాగా నిన్న (గురువారం) అర్ధరాత్రి వరకు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్తో తెలంగాణ కాంగ్రెస్ నేతలు చర్చించారు. పూర్వ నిజామాబాద్, అదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా నేతలకు మంత్రివర్గంలో స్థానం కల్పించే అవకాశం ఉంది.



సూర్య
విజయవాడ శనివారం
29 జూన్ 2024





# నేడు కొండగట్టుకు ఏపీ డిప్యూటీ సీఎం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొండగట్టు అంజన్న స్వామిని దర్శించుకోనున్నారు. కొండగట్టు అంజన్నకు పవన్ కళ్యాణ్ మొక్కులు తీర్చుకోనున్నారు. ఎన్నికల ముందు వారాహి వాహనానికి పూజలు చేసిన పవన్ కళ్యాణ్ ముడుపులు కట్టారు. ఎన్నికల తర్వాత డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ తొలిసారి కొండగట్టు అంజన్న దేవాలయానికి రానున్నారు. ఉదయం 7 గంటలకు హైదరాబాద్‌లోని ఇంటి నుంచి బయల్దేరి 11 గంటలకు పవన్ కొండగట్టు చేరుకోనున్నారు. పూజల అనంతరం కొండగట్టు నుంచి 12.30కు ఆయన హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాక సందర్భంగా కొండగట్టులో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఘన స్వాగతంకు ఏర్పాట్లు**

తెలంగాణ రాష్ట్రానికి విచ్చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం పలకనున్నట్లు జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ తెలిపారు. పవన్ కళ్యాణ్ కు తెలంగాణలో సైతం అభిమానులు ఉన్నారని ఆయన రాక సందర్భంగా జనసేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వాగత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనసేన నాయకత్వంతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తెలంగాణలో సైతం జనసేన మరింత పటిష్టమై భవిష్యత్తులో తెలంగాణలో రాజకీయాలను శాసిస్తుందన్నారు.

# నిరుద్యోగాన్ని నిర్మూలించాలి

**● ప్రభుత్వ ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలి ● గ్రూప్ 1,2,3,4 పోస్టులు పెంచాలి**
**● టీచర్ పోస్టులు 25వేలకు పెంచాలి ● చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారితో ఆర్. కృష్ణయ్య బృందం చర్చలు**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలోని ప్రభుత్వ ఖాళీ ఉద్యోగాలన్నింటినీ భర్తీ చేసి, నిరుద్యోగ సమస్యను నిర్మూలించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రూప్ 1,2,3,4 పోస్టులు పెంచాలని - టీచర్ పోస్టులు 25వేలకు పెంచాలని అన్నారు. శుక్రవారం ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారితో ఆర్. కృష్ణయ్య బృందం చర్చలు జరిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం 2 లక్షల ఉద్యోగాల భర్తీకై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు.. గ్రూప్-1 సర్వీస్ కింద 503 పోస్టులు ప్రకటించారు. కానీ డైరెక్ట్ రికట్మెంట్ కోట పోస్టులు కరెక్టుగా లెక్కిస్తే 1600కు, గ్రూప్-2 సర్వీస్ కింద 783 పోస్టులు భర్తీ చేస్తున్నట్లు ప్రకటించారు. వీటిని కూడా కరెక్టు గా లెక్కిస్తే 2200 లకు, గ్రూప్ పోస్టులు 1383 ప్రకటించారు.
వాస్తవంగా 3వేలకు పైగా ఉన్నవి, గ్రూప్-4 సర్వీస్ కోటా కింద 8500 పోస్టులు ప్రకటించారు. ఇవి 25 వేలకు పైగా ఉంటాయి. టీచర్ పోస్టులు 11వేలు ప్రకటించారు. రిపోర్ట్ ప్రకారం 25వేల టీచర్ పోస్టులు ఖాళీగా యున్నవని చీఫ్ సెక్రెటరీకి తెలిపారు. ఈ చర్చలలో గుజ్జ కృష్ణ, గోరేగే మల్లేశ్ యాదవ్, వేముల రామకృష్ణ, మోడి రాందేవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఒకే దఫా గ్రూప్ 1-2-3-4 మరియు టీచర్, లెక్చరర్, ప్రొఫెసర్ల పోస్టులు భర్తీ చేస్తున్నందున మెరిట్ అభ్యర్థులు ఈ పోస్టులన్నింటికీ సెలెక్ట్ అవుతారు. అన్ని రకాల 6 -7 కేటగిరీల పోస్టులకు ఒకేసారి సెలెక్ట్ అయితే ఆ అభ్యర్థి ఒకే పోస్టుల ఎంపిక చేసుకుంటారు. మిగతా 5 -6 రకాల పోస్టులు మిగిలిపోతాయి. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం ఇతర అభ్యర్థులకు రాకుండా పోతాయి. ఎందుకంటే వెయిటింగ్ లిస్టు పద్ధతి లేదు. ఆప్షన్ పద్ధతి లేదు. అందుకే ఆప్షన్ పద్ధతి మరియు వెయిటింగ్ లిస్టు కాల పరిమితి ప్రవేశపెట్టి పోస్టుల భర్తీ చేస్తే అందరికీ అవకాశం వస్తుంది. పోస్టులు మిగిలిపోకుండా భర్తీ అవుతాయి. అలాగే టీచర్ పోస్టుల ఈ విషయంలో ప్రభుత్వ పాఠశాలల పోస్టులు, ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనారిటీ గురుకుల పాఠశాల పోస్టులు, ఆదర్శ పాఠశాల పోస్టులు కూడా వేరువేరుగా జరపడంతో మెరిట్ అభ్యర్థులు ఈ మూడు నాలుగు రకాల యాజమాన్యాల పాఠశాలలో మెరిట్ ఉన్న ఒకే అభ్యర్థి సెలెక్ట్ అవుతారు. ఒకే యాజమాన్యం పాఠశాల లో జాయిన్ అవుతారు. సెలెక్ట్ అయిన మిగతా మూడు వృథా అవుతాయి. అందుకే ఆప్షన్ పద్ధతి పెట్టడం, వెయిటింగ్ లిస్ట్ పెట్టడం, అన్ని ఫలితాలు ఒకేసారి ప్రకటించడం లాంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సుచిస్తున్నాము. కొత్త తరాన్ని యువతరాన్ని డైరెక్టు రికట్ మెంట్ ద్వారా ప్రభుత్వ యంత్రాంగంలోకి తీసుకువస్తే సమర్థవంతమైన, అవినీతికి తావులేని పాలన లభిస్తుంది. యువత శక్తి-యుక్తులు సమాజాభివృద్ధికి ఉపయోగించ వచ్చును. యువతను పాలనరంగం లోకి తీసుకువస్తే ఉత్సాహంతో, అంకిత భావంతో నిజాయితీగా పని చేస్తారు.
ముఖ్యమంత్రి గారు ఒకే దఫా 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడానికి ఆదేశాలు జారీ చేయడం గొప్ప విషయ. ప్రస్తుతం ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చునది ఏమనగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కొందరు డైరెక్ట్ రికట్ మెంట్ కోటా క్రింద భర్తీ చేయవలిసిన గ్రూప్-1,2,3,,4 సర్వీస్ ఉద్యోగాలను సరిగ్గా పూర్తి స్థాయిలో లెక్కించి గణన చేసి భర్తీ చేయడానికి ప్రతిపాదనలు పంప లేదు. ఎదో నామమాత్రంగా లేక్కిచి ప్రతిపాదనలు పంపారు. ఇప్పటికే అన్ని శాఖలలో అడ్ హక్ ప్రమోషన్ల పేరుమీద భర్తీ చేశారు. కొందరు ఉన్నతాదికారులు డైరెక్టు రికట్ మెంట్ లెక్కించడంలో అన్యాయం చేస్తున్నారు. డైరెక్టు రికట్ మెంట్ కోటా పోస్టులను ప్రమోషన్ల క్రింద భర్తీ చేశారు. గ్రూప్-1 సర్వీస్ కింద గత 10 సంవత్సరాలుగా పోస్టుల భర్తీ చేయలేదు. అలాగే గ్రూప్-2 సర్వీస్ కింద 6 సంవత్సరాలుగా నోటిఫికేషన్ లేదు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ లో పూర్తి స్థాయి డైరెక్ట్ రికట్మెంట్ కోట భర్తీ చేయకుండా నామమాత్రంగా



భర్తీ చేశారు. అందుకే ఈ కింది అంశాలను పరిగణలోకి తీసుకొని డైరెక్ట్ రికట్మెంట్ కోటా లెక్కించాలి. గత 10 సంవత్సరాలుగా గ్రూప్-1 స్థాయి పోస్టులు, గ్రూప్-2 పోస్టులలో ఎంతమంది రిటైర్ అయ్యారు. ఎంతమందికి ప్రమోషన్లు ఇచ్చారు. లెక్కించి భర్తీ చేయాలి. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ 23 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి. అలాగే 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజినల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటిలు, 7 మున్సిపల్ కార్పోరేషన్లు, 25 డీఎస్పీ ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలిస్ కమిషనరేట్లు, 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి. ఇందులో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4 సర్వీస్ పోస్టులు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు కొత్త పోస్టులు మంజూరు చేయలేదు. వీటిని వెంటనే మంజూరు చేయాలి. ఇందులో డైరెక్ట్ రికట్మెంట్ కోటా లెక్కించాలి.
వాటిలో గ్రూప్- 50 శాతం, గ్రూప్-2 లో 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రికట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలి. గ్రూప్-4 సర్వీస్ అంటే జూనియర్ అసిస్టెంట్ పోస్టులు గత 25 సం.రాలుగా జిల్లా ఆఫీసులు, క్రింది స్థాయి ఆఫీసుల పోస్టులు భర్తీ చేయడం లేదు. కేవలం సచివాలయం, డైరెక్టరేట్ పోస్టులు మాత్రమే భర్తీ చేస్తున్నారు. మిగతా జిల్లా - మండల స్థాయి జూనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ చేయడం లేదు. చాలా సంవత్సరాల తరువాత ఇటీవల జారీచేసిన గ్రూప్ ఫోర్త్ సర్వీస్ పోస్టులలో జిల్లా పోస్టులు కలిపారు. మొత్తం పోస్టులు తక్కువగా యున్నవి. కావున అన్నీ జిల్లాలలో యున్న ఖాళీలు లెక్కించి భర్తీ చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలు చిన్నారెడ్డిని, ప్రజాభవన్ అధికారులను కలిసి వినతిపత్రాలు అందచేశారు. శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 494 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 125, హౌసింగ్ కు సంబంధించి 43 దరఖాస్తులు, పౌరసరఫరాల శాఖ కు సంబందించి 71, హోం శాఖకు సంబందించి 45 దరఖాస్తులు, పంచాయతి రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కు సంబందించి 47, ఇతర శాఖలకు సంబంధించి 48 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఇతర అధికారులు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించండంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## ఎమ్మెల్సీ కవితతో మాజీ మంత్రి హరీష్ రావు ములాఖాత్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తీహార్ జైలులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో ఆ పార్టీ నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావు శుక్రవారం ఉదయం ములాఖాత్ అయ్యారు. ములాఖాత్ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండమని కవితకు సూచించారు. ఇటీవలే మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, సబితా ఇంద్రారెడ్డి, కేటీఆర్ కవితతో ములాఖత్ అయిన విషయం విదితమే. ఢిల్లీ మద్యం విధానం కేసులో రిమాండ్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని మరోసారి పొడిగించిన సంగతి తెలిసిందే. జూలై 5 వరకు ఆమె కస్టడీని పొడిగిస్తూ రౌస్ ఎవెన్యూ కోర్టు ఉత్తర్వులు జారీచేసింది. అధికారులు జూన్ 21వ తేదీన ఆమెను వర్చువల్గా కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ కేసును జూలై 3వ తేదీన రౌస్ ఎవెన్యూ కోర్టు మరోమారు విచారణ జరుపనున్నది. కాగా, కవిత బెయిల్ పిటిషన్పై ఢిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

## పీవీ సేవలను తెలుగు జాతి ఎప్పటికీ
# గుర్తుంచుకుంటుంది



**మంత్రి కోమటిరెడ్డి**

తెలంగాణ బ్యూరోప్రతినిదిః దివంగత ప్రధాని పీవీ నరసింహారావు దేశానికి చేసిన సేవలను తెలుగు జాతి ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీ నేత అని చెప్పుకోవడాన్ని గర్వంగా భావిస్తున్నామని చెప్పారు. పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా హైదరాబాద్లోని పీవీ ఘాట్లో మంత్రి సహా పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. అనంతరం కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. పీవీ నరసింహారావు సంస్కరణలు అమలు చేయకపోయుంటే దేశం ఇవాళ ఈ స్థితిలో ఉండేది కాదు. ఆయన మేధావి కాబట్టే అద్భుతమైన పాలన అందించారు. తెలుగుబిడ్డ, తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావుకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నా అని కోమటిరెడ్డి తెలిపారు.

## తెలంగాణ టెన్త్ సప్లిమెంటరీ ఫలితాల విడుదల

**● ఈ పరీక్షల్లో 73 శాతం మంది విద్యార్థుల ఉత్తీర్ణత ● అబ్బాయిల ఉత్తీర్ణత 71.01 శాతం ● అమ్మాయిల ఉత్తీర్ణత 76.37 శాతం ● ఈ పరీక్షలకు మొత్తం 51, 237 మంది విద్యార్థుల హాజరు**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ పదోతరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. మధ్యాహ్నం 3 గంటలకు విద్యాశాఖ అధికారులు వీటిని విడుదల చేశారు. సప్లిమెంటరీ పరీక్షల్లో 73 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో అబ్బాయిల ఉత్తీర్ణత 71.01 శాతం కాగా, అమ్మాయిల ఉత్తీర్ణత 76.37 శాతంగా నమోదైంది. అధికారిక వెబ్సైట్ లో ఫలితాలను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు తమ హాల్టికెట్ నెంబరు నమోదుచేసి ఫలితాలు చూసుకోవచ్చు. ఇక పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3 నుంచి జూన్ 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు మొత్తం 51, 237 మంది విద్యార్థులు హాజరయ్యారు.

## ఏబీవీపీ విద్యార్థులపై పోలీసుల దాష్టీకం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం వద్ద ఏబీవీపీ విద్యార్థులు నిరసన సందర్భంగా పోలీసుల దాస్తికమైన చర్య కు పాల్పడడం దురదృష్టకరమని బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాష్ రెడ్డి ఖండించారు. స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థి నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత విచక్షణారహితంగా దాడులు చేయించడం పట్ల బిజెపి రాష్ట్ర శాఖ తరవున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.
రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్న విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. సమస్యల పరిష్కారం చేయాలని అనేక సందర్భాలలో వినతి పత్రాల రూపంలో ప్రత్యక్షంగా తెలిపినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేది పేద విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందినవారు. మౌలిక వసతులు కల్పించాలని అన్ని వర్గాల ప్రజలు విద్యార్థులు కోరుతున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఏబీవీపీ విద్యార్థి నాయకులు గాయపడడం జరిగింది. విద్యార్థి నాయకులకు చెప్పుకోలేని విధంగా పోలీసులు గాయం చేశారు. పోలీసులు విచక్షణారహితంగా బయటకు కనిపించని విధంగా దాడులు చేయడం దుర్మార్గం. బూట్ కాళ్లతో తన్నడం, ఎవ్వరికీ కనిపించకుండా విద్యార్థుల చుట్టూ ముట్టి పిడిగుద్దు లతో గుద్దడం పోలీసులు చేసిన పని. దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి. నిరసన ప్రదర్శనల పై రాష్ట్ర ప్రభుత్వము, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంతృత్వ, నిరంకుశ ధోరణి విడనాడాలని డిమాండ్ చేశారు.

# కేసీఆర్‌కు ఊరట దక్కేనా?

**● టెన్షన్ పెడుతున్న తీర్పు ● వ్యతిరేకంగా తీర్పు వస్తే సుప్రీంకు వెళ్లాలని గులాబీ బాస్ నిర్ణయం**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు టెన్షన్ తప్పడం లేదు. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం గతం లో తీసుకున్న విద్యుత్ నిర్ణయాలపై నిజానిజాలను వెలుగులోకి తెచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విష యం తెలిసిందే. ఈ క్రమంలో ప్రధానంగా భద్రాద్రి తదితర విద్యుత్ ప్రాజెక్టులపై విచారణకు మాజీ న్యాయమూర్తి జస్టిస్ నరసింహా రెడ్డి నేతృత్వంలో విచారణ కమిషన్ను ఏర్పాటు చేసింది. అయితే...తొలి నాళ్లలో దీనిని స్వాగతించిన బీఆర్ ఎస్ .. తర్వాత.. వ్యతిరేకించింది. ముఖ్యంగా.. బీఆర్ ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ను విచారించేందుకు కమిషన్ రెడీ కాగానే.. బీఆర్ ఎస్ సభ్యులు యూటర్న్ తీసుకున్నారు. కమిషన్ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. దీనికి కాంగ్రెస్ కూడా దీటుగా కౌంటర్ ఇస్తోంది. మీరు వేయమంటేనే కమిషన్ వేశామని అధికార పక్షం చెబుతోంది. ఈ రగడ ఇలా సాగుతుండగానే.. మరోవైపు మాజీ సీఎం కేసీఆర్.. హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ను రద్దు చేయాలని కోరారు. ఈ పిటిషన్పై విచారణ జరిగింది. కేసీఆర్ పిటిషన్పై వాదనలు తాజాగా ముగిశాయి. విద్యుత్ కమిషన్ ఏర్పాటు జీవోను కొట్టివేయాలన్న కేసీఆర్ పిటిషన్ సరైందేనని ఆయన తరఫున న్యాయవాదికోర్టుకు విన్నవించారు. అదేవిధంగా జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి.. మాజీ సీఎం కేసీఆర్ను వచ్చి వివరణ ఇవ్వాలంటూ.. జారీ చేసిన నోటీసులు రద్దు చేయాలని కోరారు. విద్యుత్ కమిషన్ చైర్మన్ ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారని కోర్టుకు తెలిపారు. విధానపరమైన నిర్ణయాలను కమిషన్ ప్రశ్నించలేదన్నారు.



అయితే.. అధికార పక్షం తరఫున కూడా వాదనలు బలంగానే సాగాయి. కమిషన్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేదని.. నాటి ప్రభుత్వానికి నాయకుడిగా ఉన్నందున కేసీఆర్ను విచారణకు పిలిచారని తెలిపారు. కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్కు విచారణ అర్హతలేదన్నారు. ఈ క్రమంలో కేసీఆర్ తరఫున పాల్గొన్న లాయర్ తమ పిటిషన్కు విచారణ అర్హత ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఇరు పక్షాల వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో కేసీఆర్కు మరింత టెన్షన్ పట్టుకుంది. కాగా.. హైకోర్టులో తమకు వ్యతిరేకంగా తీర్పు వస్తే.. సుప్రీంకోర్టుకు వెళ్లాలని బీఆర్ ఎస్ నిర్ణయించుకున్నట్టు తెలిసింది

## కేంద్రమంత్రి నితిన్ గడ్గరీని కలిసిన ఈటల



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నితిన్ గడ్కారీ కలిసి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం, తెలంగాణలో ఉన్న సమస్యలను ఎంపీ ఈటెల రాజేందర్ వివరించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కొంపల్లి ఫ్లై ఓవర్లు అండర్ పాస్, నత్తనడక నడుస్తున్న ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్, శామీర్ పేట రోడ్డు, ఎల్ బ నగర్ అండర్ పాస్, హుజూరాబాద్ రోడ్డు సమస్యలపై చర్చించినట్లు తెలిపారు.హైదరాబాద్ లో నిర్మించేవి అన్నీ అండర్ పాస్ లు కాకుండా ఫ్లై ఓవర్ లు నిర్మించాలని కేంద్ర మంత్రుని కోరినట్లు పేర్కొన్నారు. హుజూరాబాద్ లో సింగాపూర్, రాంపూర్, రంగాపూర్, పెద్దపాపాయపల్లిలో రైతులకు ఇబ్బంది లేకుండా సర్వీస్ రోడ్డు నిర్మాణం చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు.సమగ్రంగా మరో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## భారతీయ కిసాన్ యూనియన్(ఎ)
# రాష్ట్ర అధ్యక్షులుగా డీకే చంద్రశేఖర్ యాదవ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ కిసాన్ యూనియన్ (ఎ) రాష్ట్ర అధ్యక్షులు డీకే చంద్రశేఖర్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు చౌదరి రిషిపాల్ అంబవత ఆయనకు నియామకపత్రాన్ని పంపించారు. ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ దేశంలోని రైతులకు కనీస మద్దతు ధర, వ్యవసాయ రుణాలు తదితర సమస్యలపై ఉద్యమిస్తున్నదన్నారు.




తెలంగాణ రాష్ట్రంలోనూ రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారి పక్షాన నిలబడి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు రైతాంగ ఉద్యమాలను చేపట్టనున్నామన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షులుగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు చౌదరి రిషిపాల్ అంబవత, అందుకు సహకరించిన జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఎం ముస్తార్ వాజిద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇది ప్రజా పాలనా..? తుగ్లక్ పాలనా..?

**కాంగ్రెస్ ఫేక్ ప్రభుత్వంపై మన్నె క్రిశాంక్ ఫైర్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన కేబినెట్లోని మంత్రులందరూ ఏది అడిగినా తమకు తెలియదు, సంబంధం లేదు అంటున్నారు. ఇది ప్రజా పాలనా..? తుగ్లక్ పాలనా..? తెలంగాణలో ఫేక్ ప్రభుత్వం నడుస్తోంది అనడానికి ప్రస్తుత ముఖ్యమంత్రి, మంత్రుల పరిస్థితిని చూస్తే అర్థమవుతుందని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ ఫైర్ అయ్యారు. తెలంగాణ భవన్లో మన్నె క్రిశాంక్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు.. కేవలం డమ్మీలుగా ఉన్నారా..? వారి నిర్ణయాలు డమ్మీగా ఉన్నాయా..? అధికారులు మంత్రులకు చెప్పడం లేదా..? లేదా తప్పించుకునేందుకు మంత్రులే సాకులు చెబుతున్నారా..? అసలు సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నాడని మన్నె క్రిశాంక్ నిలదీశారు. నకిలీ బీర్లు తయారు చేసే సోమ్ డిస్టిలరీస్ అనుమతులు ఇచ్చిన విషయం తనకు తెలియదని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెబుతుండు. రాష్ట్ర హోం మంత్రికి సమాచారం లేకుండానే పోలీసు శాఖ వారు రాత్ర పదిన్నర వరకు సిజిటన్లపై ఆంక్షలు పెడుతున్నారా..? ఈ అంశంపై మీడియాలో, సోసల్ మీడియాలో చర్చ జరిగే తప్పుడు న్యూస్ అని సీఎం, మంత్రులు చెబుతున్నారు. కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఆంక్షల పోస్టర్లు పెడుతారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా తన సోషల్ మీడియాలో పెడుతారు. ఇవి ఇట్ల ఉంటే.. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోట్ల రూపాయాల ఆర్టీసీ టికెటింగ్ కాంట్రాక్ట్ గురించి సమాచారం లేదంటున్నారు. ఈ పరిణామాలను చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నడిపిస్తలేదు. తుగ్లక్ పాలనలా కనబడుతుంది. ఏ విషయం అడిగినా మాకు తెల్వదని మంత్రులు అంటున్నారు. మరి ఎలా నడుస్తుంది ప్రభుత్వం అని మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు.

## చరిత్రపై చెరగని ముద్ర పీవీ : కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతిని తెలుగు రాష్ట్రాలు అత్యంత ఘనంగా జరుపుకుంటున్నాయి. తెలంగాణ భవన్ లో మాజీ ప్రధాని, భారత రత్న పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా పీవీ చిత్రపటం వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మహమూద్ అలీ, పీవీ కూతురు ఎమ్మెల్సీ వాణి దేవి , మాలోత్ కవిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. భారతదేశ చరిత్ర ఉన్నంత కాలం పీవీ చరిత్ర నిలిచి ఉంటుందని పేర్కొన్నారు. పీవీ నరసింహా రావు గొప్ప సంస్కరణల శీలి అని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా తన కుటుంబానికి చెందిన 800 ఎకరాలను మహనీయులు దారాదత్తం చేశారన్నారు. జైళ్ల శాఖ మంత్రిగా కూడా ఓపెన్ జైల్ విధానంతో సంస్కరణలు చేశారన్నారు. మైనార్టీ ప్రభుత్వాన్ని సైతం పూర్తికాలం సమర్థవంతంగా నడిపారన్నారు. పీవీ గొప్పతనాన్ని గుర్తించి భారత రత్న ప్రకటించిన కేంద్రానికి కేటీఆర్ అభినందనలు తెలిపారు.

## మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటి కలలు

**పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మళ్లీ అధికారంలోకి వస్తామని భారాస అధినేత కేసీఆర్ పగటి కలలు కంటున్నారని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహనడ్డి ఎద్దేవా చేశారు. అసెంబ్లీలోని సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్రెడ్డి కోరితేనే విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం జ్యుడిషియల్ విచారణ కమిషన్ను ఏర్పాటు చేసింది. అవినీతి బయటపడుతుందనే జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్ ముందు కేసీఆర్ హాజరుకాలేదు. దిల్లీ మద్యం కేసు నుంచి తన కుమార్తె కవితను కాపాడుకునేందుకు బీజేపీతో ఆయన లోపాయికారి ఒప్పందం చేసుకున్నారు. అధికారంలో ఉండగా రూ.7లక్షల కోట్ల అప్పులు చేశారు. వేలాది కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారు. హరీశ్రావు మాటలు నమ్మొద్దు.. ఆయన ఎప్పటికైనా బీజేపీలోకి వెళ్తారు. ఇప్పటికైనా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలి. నీళ్లు, నిధులు, నియామకాలు కావాలని రేవంతడ్డిని ప్రజలు ముఖ్యమంత్రిగా కోరుకున్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో రుణమాఫీ చేస్తున్నారు. ఇప్పటికే మా ప్రభుత్వం 30వేల ఉద్యోగాలు ఇచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు కేసీఆర్ అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదు. ఇప్పుడు ఫాంహౌస్కు పిలిచి భోజనాలు పెడితే సరిపోదు. రాజకీయ భవిష్యత్తు, నియోజకవర్గ అభివృద్ధి కోసమే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్లో చేరుతున్నారు అని రామ్మోహనడ్డి అన్నారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆదర్శప్రాయుడు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ పర్యావరణహితం లక్ష్యంగా అమ్మ పేరుతో మొక్కలు నాటేలా గొప్ప కార్యక్రమానికి పిలుపునిచ్చిందన్నారు.తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5 లక్షల మొక్కలు నాటేలా లక్ష్యాన్ని నిర్ధారించడం జరిగిందన్నారు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున భారత ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలోని బుద్ధ జయంతి పార్కులో ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక్క చెట్టు ) పేరుతో ఒక మొక్కను నాటారు. కాశ్మీర్ కోసం శ్యామ ప్రసాద్ ముఖర్జీ 1953, జూన్ 23న బలిదానమయ్యారు.తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.1949లో నెహ్రూ పాకిస్థాన్ ప్రధానమంత్రి లియాఖత్ అలీ ఖాన్తో జరిపిన ఢిల్లీ ఒప్పందం (ఆర్టికల్ 370) అనంతరం ఏప్రిల్ 6, 1950 న ముఖర్జీ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి, బయటికి వచ్చారు.1951 అక్టోబరు 21న భారతీయ జనసంఘ్ పార్టీని స్థాపించి, 1952లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో కోల్కతా పార్లమెంట్ స్థానం నుంచి ఎన్నికయ్యారు. కశ్మీర్కు ప్రత్యేక రాజ్యాంగం, అధికారాలు, స్వయం ప్రతిపత్తిని ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారు. జమ్మూ కశ్మీర్ స్వయం ప్రతిపత్తి రద్దు(ఆర్టికల్-370) కోసం అవిశ్రాంతంగా పోరాడి, దేశ సమగ్రత కోసం శ్రమించారు. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా, ఆ మహనీయుడి సేవలను స్మరించుకునేలా మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేసేలా భారతీయ జనతా పార్టీలో వివిధ కమిటీలను నియమించడం జరిగిందన్నారు. జూన్ 29, 30 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లల్లో సమావేశాలు నిర్వహించి, ఆ సమావేశాల్లో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు దేశం కోసం చేసిన బలిదానం గురించి ప్రజలకు వివరించడంతో పాటు ప్రజలకు మొక్కలు పంపిణీ చేస్తామన్నారు. జులై 5, 6 తేదీల్లో జిల్లా కేంద్రాల నుంచి మండల స్థాయిలోని శక్తి కేంద్రాలకు పార్టీ శ్రేణులు వెళ్లి ప్రతి బూత్ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం 2019లో ఆర్టికల్ 370 ను తొలగించి జమ్మూ కాశ్మీర్ను భారతదేశంలో కలపడం ద్వారా దేశాన్ని ఒక బలమైన ఐక్య



దేశంగా చూడాలనే డాక్టర్ ముఖర్జీ కలను సాకారం చేశారు.బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుదమ్ర మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి బూత్ పరిధిలో పది చొప్పున మొక్కలు నాటాలని పార్టీ నిర్ణయించిందన్నారు. రాష్ట్ర కార్యాలయంలో భారతీయ జనతా పార్టీకి చెందిన వివిధ మోర్చాల నుంచి కమిటీలు ఏర్పాటు చేసి, కమిటీ సభ్యుల నుంచి ప్రజలకు మొక్కలు వితరణ చేయాలని పార్టీ నిర్ణయించిందన్నారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి జీవిత విశేషాలు, కశ్మీర్ కోసం వారు చేసి బలిదానం, దేశం కోసం త్యాగం చేసిన ముఖర్జీ గారి సేవలను స్మరించుకునేలా వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై విజయంవంతం చేసేలా కృషి చేయాలని కోరారు.



# అమెరికా గడ్డ తెలుగోడి అడ్డా

**• యూఎస్‌లో పెరుగుతున్న తెలుగు వారి సంఖ్య • 8 ఏళ్లలో నాలుగు రెట్లు**

**శ్వేత సౌధంపై తెలుగు జనాభా పెరుగుతుంది. అమెరికాలో వేగంగా పెరుగుతున్న భాష ఏమిటో ఊహించగలరా? ఇంగ్లీష్ లేదా ఇతర భాషల పేర్లు చెబితే తప్పే అవుతుంది. ఎందుకంటే మన మాతృభాష తెలుగు అమెరికాలో వేగంగా పెరుగుతోంది. ఇక్కడ వేగంగా వృద్ధి చెందుతున్న భాషల్లో అగ్రస్థానంలో తెలుగు ఉంది. అమెరికా థింక్ టాంక్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్, సెంటర్ ఆఫ్ ఇమిగ్రేషన్ సంయుక్తంగా జరిపిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. అక్కడ తెలుగు మాట్లాడే వారి సంఖ్య గత ఏడేళ్లలో 86 శాతం పెరిగింది. అమెరికాలో ఇంగ్లీష్ కాకుండా ఎక్కువగా మాట్లాడే టాప్ 20 భాషల్లో తెలుగు ముందు వరుసలో ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి చాలామంది యువత అమెరికాకు వెళ్తున్నారు. ఇక్కడి యువత సాఫ్ట్‌వేర్, ఇంజినీరింగ్ చదువు, ఉపాధి కోసం అమెరికా వెళ్తున్నారు. 2015లో అమెరికా కాన్సులేట్ నుంచి ఇష్యు అయిన వీసాలు హైదరాబాద్ నుంచే ఎక్కువగా ఉన్నాయి. భాంత్‌లోని మరే ప్రాంతం నుంచి ఇన్ని వీసాలు ఇష్యు కాలేదు. ట్రంప్ విమానం ఎక్కుతుంటే ఏం జరిగిందో చూడండి, జోకులు పేలుతున్నాయి. హైదరాబాద్ ప్రాంతం నుంచి అమెరికాకు ఎక్కువ మంది యువత వెళ్తున్నారు. 2010 నుంచి 2017కు మధ్య తెలుగు మాట్లాడే వారి సంఖ్య అమెరికాలో అనూహ్యంగా పెరిగింది. ఏకంగా 86 శాతం పెరగడం గమనార్హం. మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే అమెరికాలో నివసిస్తున్న దాదాపు సగం మంది తమ తమ ఇళ్లలో ఇంగ్లీష్ మాట్లాడటం లేదు. ప్రతి ఐదుగురిలో ఒకరు తమ ఇళ్లలో విదేశీ భాషనే మాట్లాడుతున్నారు. అంటే తమతమ భాషలు మాట్లాడుతున్నారు.**

అమెరికా వెళ్లేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. 2010 నుంచి 2017 మధ్య 86 శాతం పెరిగిన తెలుగువారు అమెరికాలో తెలుగు తర్వాత ఇతర భాషలు కూడా వేగంగానే పెరుగుతున్నాయి. ఇందులో అరబిక్, హిందీ, ఉర్దూ, గుజరాతీ భాషలు ఉన్నాయి. సెంటర్ ఫర్ ఇమ్మిగ్రేషన్ స్టడీస్ (సీఐఎస్) చేసిన సర్వేలో అమెరికాలో మాట్లాడే భాషల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ఈ మేరకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం కథనం ఇచ్చింది. 2010 నుంచి 2017 మధ్య అమెరికాలో 86 శాతం మంది తెలుగు మాట్లాడే వారు పెరిగారు. దేశంలోనే ఏ ఇతర భాషలతో పోల్చినా ఇది అత్యధికం. ఇక్కడ దాదాపు 4 లక్షల మంది తెలుగు మాట్లాడే వారు ఉన్నారు. తెలుగువారి పెరుగుదల అమెరికాలో ఇలా 2000 సంవత్సరంలో అమెరికాలో తెలుగు మాట్లాడే వారు 87,543 మంది ఉండేవారు. 2010లో 2,22,977గా ఉంది. కానీ తాజా లెక్కల ప్రకారం 4,15,414 మంది తెలుగు మాట్లాడే వారు ఉన్నారు. జూలై 01 2017 వరకు ఈ సర్వే చేశారు. భారత దేశం నుంచి ఇంజినీరింగ్ కోసం ఎక్కు మంది హైదరాబాద్ నుంచే వస్తున్నారు. 2008 నుంచి 2012 మధ్య 26వేల మంది విద్యార్థులు అమెరికాకు వచ్చారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, అడోబ్‌సిస్టమ్ సీఈవో శంతను నారాయణలు తెలుగువారే. నైనా దేవులూరికి కిరీటం, ఉద్యోగాల్లో రెండోతరం తెలుగువారు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు పొందుతున్న అమెరికేతర వారిలో ప్రతి తొమ్మిదింట ఐదు ఉద్యోగాలు రెండోతరం తెలుగు వారు పొందుతున్నారు. 2013లో నైనా దేవులూరి మిస్ అమెరికా కిరీటం దక్కించుకున్నారు. ఆమె మూలాలు తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లోని విజయవాడలో ఉన్నాయి. 1980లలో నైనా దేవులూరి తల్లిదండ్రులు అమెరికా వచ్చారు. ఇద్దరు కూడా డాక్టర్లు. ఇక్కడి తెలుగు విద్యార్థులు స్పెల్లింగ్ బీ కాంపిటీషన్‌లోను గెలుస్తున్నారు. తెలుగువారికి కొన్ని విషాదాలు అమెరికాలో కొందరు తెలుగువారు అక్కడి వారి ఘాతుకానికి బలైన సందర్భాలు ఉన్నాయి. విద్వేష హత్యలు, దోపిడీలకు వీరు బలయ్యారు. కాగా, ఇండియన్ ఇమ్మిగ్రేంట్స్‌కు అమెరికా మరో హోమ్ టౌన్‌గా మారుతోంది. కాగా, భారతదేశంలో ఎన్నో రాష్ట్రాల నుంచి, ఎన్నో భాషలు ఉన్నప్పటికీ తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రం అధికంగా అమెరికాకు వెళ్తున్నారు.

## అమెరికా సెన్సస్ బ్యూరో రిపోర్ట్



ఏ దేశం వెళ్లినా భారతీయులుంటారు. అందులోనూ తెలుగువాళ్లు కచ్చితంగా ఉంటారు. అయితే, అమెరికాలో మాత్రం మనోళ్లంతా పాతుకుపోతున్నారట. గత ఎనిమిదేండ్లలో తెలుగువాళ్ల జనాభా నాలుగు రెట్లు పెరిగిందట. అమెరికా సెన్సస్ బ్యూరో నివేదిక ప్రకారం.. కాలిఫోర్నియాలో రెండు లక్షలు, టెక్సాస్ 1.5 లక్షలు, న్యూజెర్సీ 1.1లక్షల మంది తెలుగు వారు ఉన్నారు. ఇల్లినాయిస్ రాష్ట్రంలో 83 వేలు, వర్జీనియా 78 వేలు, జార్జియా 52 వేలు మంది తెలుగు వారు ఉన్నారు.

## 2 లక్షల మందికిపైగా తెలుగు వారు

అమెరికాలో తెలుగు జనాభా యేడాదికేడాది పెరుగుతోంది. ఇక తెలుగు రాష్ట్రాలకు చెందిన యువత గురించి చెప్పాల్సిన పనిలేదు. పక్క రాష్ట్రానికి వెళ్లినట్లుగా బ్యాగులు సర్దుకుని వెళ్లిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన యువత ముఖ్యంగా చదువు కోసం అమెరికా వెళుతున్నారు. అమెరికాలో ఉంటే వారి సొంత రాష్ట్రంలోనే ఉన్నట్టుగా.. అంతెందుకు వారి సొంత ఇంట్లోనే ఉన్నట్లుగా ఫీలవుతున్నారు. అందుకే ఏడాదికేడాది అమెరికాలో తెలుగు రాష్ట్రాల జనాభా పెరుగుతోందని నివేదికలు చెబుతున్నాయి. అక్కడ ఎనిమిదేళ్లలోనే నాలుగురెట్లు తెలుగు జనాభా పెరిగింది. 2016లో అమెరికాలో 3.2 లక్షల మంది తెలుగు జనాభా ఉండగా, 2024 సంవత్సరానికి ఆ సంఖ్య 12.3 లక్షలకు చేరుకుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి.



ఇటీవల కాలంలో తెలుగు రాష్ట్రాల నుంచి చాలా మంది చదువు, ఉద్యోగాల కోసం విదేశాల బాట పడుతున్నారు. ముఖ్యంగా అమెరికానే తమ గమ్యస్థానంగా చాలా మంది ఎంచుకుంటున్నారు. తమ కొడుకు, కూతురు అమెరికాలో ఉంటున్నారని గర్వంగా చెప్పుకుంటున్నారు వారి తల్లిదండ్రులు. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే మనవాళ్లే ఎక్కువగా యూఎస్ వెళ్తున్నట్లు తెలుస్తోంది. గణాంకాలను పరిశీలిస్తే 2016లో 3,20,000 మంది ఉండే తెలుగువారి సంఖ్య 2024 నాటికి 1.23 మిలియన్లకు పెరిగింది. యూఎస్ అత్యధికంగా మాట్లాడే విదేశీ భాషల్లో తెలుగు 11వ స్థానంలో ఉంది. అత్యధికంగా మాట్లాడే భారతీయ భాషగా 3వ స్థానంలో ఉంది. తొలి రెండు స్థానాల్లో హిందీ, గుజరాతీ ఉన్నాయి. సెన్సస్ బ్యూరో డేటా ఆధారంగా యొక్క స్టాటిస్టికల్ అట్లాస్ నుండి వచ్చిన నివేదిక ప్రకారం, ఈ పెరుగుదలలో నాలుగో తరం వలసదారులు, ఇటీవల కాలంలో వచ్చిన విద్యార్థులు కూడా ఉన్నారు. తెలుగు మాట్లాడేవారిలో దాదాపుగా 2 లక్షల మంది నివాసితులు కాలిఫోర్నియాలో ఉంటున్నారు. 1,50,000 మందితో టెక్సాస్‌లో ఉండగా, 1.10 లక్షల మంది న్యూజెర్సీలో ఉన్నారు. ఈ తర్వాతి స్థానాల్లో ఇల్లినాయిస్‌లో 83,000 మంది, వర్జీనియాలో 78,000 మంది, జార్జియాలో 52,000 మంది తెలుగువారు ఉన్నారు. 2010 నుంచి 2017 మధ్యకాలంలో అమెరికాలో తెలుగు మాట్లాడేవారి సంఖ్య 86% పెరిగిందని 2017లో అధ్యయనం చేసిన అమెరికన్ థింక్ ట్యాంక్ సెంటర్ ఫర్ ఇమ్మిగ్రేషన్ వెల్లడించింది. అమెరికాలో అత్యంత వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న భాష తెలుగు అని తెలిపింది. 2010లో అమెరికాలో తెలుగు మాట్లాడేవారి సంఖ్య 4 లక్షల మందికి పైగా ఉందంటే, ప్రస్తుతం ఆ దేశంలో తెలుగు మాట్లాడే వారి సంఖ్య ఎంతగా పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. ప్రతీ ఏడాది తెలుగు మాట్లాడే ప్రాంతాల నుండి 60,000 నుండి 70,000 మంది విద్యార్థులు అమెరికా వెళ్తున్నారు. దాదావుగా 10,000 మంది తెలుగు మాట్లాడేవారు హెచ్-1 బి వీసా కిందకు వస్తున్నారు. ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ మాజీ సెక్రటరీ అశోక్ కొల్లా ప్రకారం, కొత్తవారిలో 80 శాతం మంది తమ సంస్థలో నమోదు చేసుకున్నారని, దాదావుగా 75 శాతం మంది డల్లాస్, బే ఏరియా, నార్త్ కరోలినా, న్యూ జెర్సీ, అట్లాంటా, ఫ్లోరిడా, నాష్విల్లే వంటి నగరాల్లో స్థిరపడుతున్నారు. అమెరికాలో భారతీయ విద్యార్థుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు 12.5 శాతం ఉన్నారు. కెంట్ స్టేట్ యూనివర్సిటీల్లో కొత్త విద్యార్థులకు స్వాగతం చెబుతూ తెలుగులో శుభాకాంక్షలు చెబుతుందంటే మన వారి డామినేషన్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

## ప్రాంతీయ భాషల్లో తెలుగు మాట్లాడేవారే ఎక్కువ



ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో 8 కోట్ల 40 లక్షల మంది తెలుగు మాట్లాడుతారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఇండియాలో అత్యధికులు మాట్లాడే నాలుగో భాష తెలుగు. ఇదే విధంగా అమెరికాలోనూ ఇంగ్లీష్ కాకుండా ఇతర భాషలు మాట్లాడేవారిలో తెలుగు మాట్లాడేవారు 4 లక్షల మంది ఉన్నట్టు గుర్తించారు. ఇంట్లో ఉన్నప్పుడు ఇంగ్లీష్ కాకుండా ఎంత మంది ఏయే భాషలు మాట్లాడుతున్నారు అనే విషయంపై అమెరికాలో అధ్యయనం చేశారు. 2010 లో తెలుగు మాట్లాడే వారితో పోలిస్తే ప్రస్తుతం రెట్టింపు సంఖ్యలో తెలుగు మాట్లాడేవారు ఉన్నారని తేల్చిన అధ్యయనం. ఇంకో విశేషం ఏమిటంటే అమెరికాలో అత్యంత వేగంగా పెరుగుతున్న టాప్ 10 భాషల్లో ఏడు భాషలు దక్షిణ ఆసియా ప్రాంతానివే.

అమెరికాలో హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు భారీ డిమాండ్ ఉంది. అమెరికాలో ఉన్న వారిలో చాలా మంది హైదరాబాద్ నుంచి వచ్చినవారే కావడం విశేషం. ఇక రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి ఇప్పుడు 800కు పైగా ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. అమెరికాకు వస్తున్న తెలుగు ఐటీ నిపుణుల సంఖ్య భారీగా ఉంటోంది. టెక్నాలజీ, ఇంజనీరింగ్ పరిశ్రమకు హైదరాబాద్ భారతదేశంలోనే ఒక మేజర్ హబ్. తెలుగు మాట్లాడే అమెరికన్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన ఐటీ నిపుణులను తమ సంస్థల్లో నియమించుకుంటున్నారు. భారతీయులు హెచ్-1బి వీసా స్కీమ్ ద్వారా ప్రయోజనం దక్కుతోంది. ఏటా టెక్నాలజీ రంగం వైపు వచ్చే కొన్ని వేల మంది విదేశీయులు వర్క్ వీసాలపైనే వస్తారు. వీటిలో 70 శాతం భారతీయులకే దక్కుతున్నాయి. ఈ వీసా పొందినవారు అమెరికాలో శాశ్వత నివాస హోదాకు దరఖాస్తు చేసుకునేందుకు వీలుంటుంది. దాదాపు 10 వేల మంది హెచ్1బి వీసా పొందిన వారితోపాటు ప్రతి సంవత్సరం 60 వేల నుంచి 70 వేల మంది విద్యార్థులు యుఎస్ వెళుతున్నారు.

వీరిలో 80 శాతం మంది తమ వద్ద రిజిష్టర్ చేయించుకున్నవారేనని ఉత్తర అమెరికా తెలుగు సంఘం మాజీ కార్యదర్శి అశోక్ కొల్లా తెలిపారు. ఇక్కడికి వచ్చిన వారిలో 75 శాతం మంది స్థిరపడ్డారు. ఎక్కువగా డల్లాస్, బే ఏరియా, నార్త్ కరోలినా, న్యూ జెర్సీ, అట్లాంటా, ఫ్లోరిడా, నాష్విల్లేలో స్థిరపడ్డారు. చాలాఏళ్ల క్రితమే ఇక్కడికొచ్చిన తెలుగు వారు ఐటి అండ్ ఫైనాన్స్‌లో స్థిరపడ్డారు ఉత్తర అమెరికాకి వెళ్లిన వారిలో 75 శాతం మంది స్థిరపడ్డారు. ఎక్కువగా డల్లాస్, బేఏరియా, నార్త్ కరోలినా, న్యూజెర్సీ, అట్లాంటా, ఫ్లోరిడా, నాష్విల్లేలో స్థిరపడ్డారు. అమెరికాలోని 350 విదేశీ భాషల్లో తెలుగు 11వ స్థానంలో ఉన్నది. హిందీ, గుజరాతీ భాషల కంటే తెలుగు మాట్లాడేవారే ఎక్కువ.

తెలుగు సినిమా, ఇంటర్‌నెట్‌తో పాటు అమెరికాలోని తెలుగు సంఘాలు భాషా వ్యాప్తికి కృషి చేస్తున్నాయి. తెలుగు సంఘాలు మొదలుపెట్టిన మన బడి, పాఠశాల లాంటి కార్యక్రమాలు తెలుగు భాషను అక్కడ వేగంగా వ్యాప్తి చెందేలా చేస్తున్నాయి. కొన్ని దేవాలయాల్లో తెలుగు నేర్పుతున్నారు. అమెరికన్ కుర్రాళ్లు తెలుగు నేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలుగువాళ్లు స్థానిక రాజకీయాల్లోకి అడుగులు వేస్తున్నారు. తానా, ఆటాలాంటి సంస్థలు తెలుగు భాష వ్యాప్తికి తమవంతు కృషి చేస్తూ వస్తున్నాయి. సెంటర్ ఆఫ్ ఇమిగ్రేషన్ లెక్కల ప్రకారం 2010-2017 మధ్య అమెరికాలో పుంజుకున్న కొత్త భాషల్లో స్పానిష్, చైనీస్, అరబిక్, హిందీ ఉన్నాయి. అమెరికాలోని దాదాపు 32 కోట్ల మొత్తం జనాభా



ఉన్నారు. ఇంగ్లిష్ కాకుండా వేరే భాషలు మాట్లాడేవారు 60 శాతానికి పైనే ఉన్నారు.

వీరిలో ఎక్కువ మంది మాట్లాడే భాష స్పానిష్. మిగతా వారిలో చాలా మంది దక్షిణాసియా భాషలు మాట్లాడుతున్నారు. వీటిలో హిందీ మొదటి స్థానం, తర్వాత గుజరాతీ, తెలుగు ఉన్నాయి. అమెరికాలో ఇళ్లలో ఫ్రెంచ్, జర్మన్ భాషలు మాట్లాడేవారి సంఖ్య బాగా తగ్గింది. గత దశాబ్దంగా ఇటాలియన్ భాష మాట్లాడేవారి సంఖ్య 2 లక్షలకు పైగా తగ్గింది. దాదాపు 80 శాతం మంది తెలుగు మాట్లాడేవారు, ఇంగ్లిష్ కూడా బాగా మాట్లాడగలమని ఈ అధ్యయనంలో చెప్పారు.

**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో 9391618181**







## సింపుల్ ప్లాన్‌తో ఇంగ్లండ్‌ను ఓడించాం

డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ను సులువైన ప్రణాళికతో చిత్తుచేశామని టీమిండియా యువ ఆల్రౌండర్ అక్షర్ పటేల్ తెలిపాడు. గయానా వేదికగా ఇంగ్లండ్తో జరిగిన సెమీఫైనల్లో భారత్ 68 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్కు దూసుకెళ్లిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన అక్షర్ పటేల్కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది. ఆరు బంతులు ఎదుర్కొన్న అక్షర్ అజేయంగా 10 పరుగులు చేశాడు. అనంతరం పవర్ప్లేలో బంతిని అందుకున్న అక్షర్ ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. తన మొదటి మూడో ఓవర్లలో తొలి బంతికి కీలక బ్యాటర్లను పెవిలియన్కు చేర్చి ఇంగ్లిష్ జట్టును కోలుకోలేని దెబ్బతీశాడు. ఇంగ్లండ్ టాప్-4 బ్యాటర్లలో ముగ్గురిని అక్షరే ఔట్ చేశాడు. డేంజర్ బ్యాటర్ బట్లర్ (23; 15 బంతుల్లో, 4 ఫోర్లు), బంతికి బెయిర్స్టో (డకౌట్), మొయిన్ అలీ (8; 10 బంతుల్లో) పెవిలియన్కు చేర్చాడు. కాగా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న అనంతరం అక్షర్ పటేల్ మాట్లాడాడు. స్లో వికెట్పై స్లోగా బౌలింగ్ వేయడమే తన ప్రణాళిక అని, అది గొప్పగా ఫలించిందని అన్నాడు. "గతంలో కూడా పవర్ప్లేలో బౌలింగ్ వేశాను. అదే విధంగా ఈ మ్యాచ్లో కూడా బౌలింగ్ వేయాలనుకున్నా. వికెట్ కాస్త కఠినంగా, స్లోగా ఉంది. కాబట్టి సరైన ప్రదేశాల్లో, నెమ్మదిగా బంతులు సంధించాలనుకున్నా. ఆ ప్రణాళిక పనిచేసింది. నేను వేగంగా బౌలింగ్ చేసి ఉంటే ప్రత్యర్థి బ్యాటర్లకు అవకాశం దక్కేది""ఇక్కడ పిచ్ కఠినంగా ఉందని మా బ్యాటర్లు ముందే చెప్పారు. 160 స్కోరు సరిపోతుందని అన్నారు. మా ఇన్నింగ్స్లో రోహిత్-సూర్య భాగస్వామ్యం అద్భుతంగా సాగింది. స్ట్రైక్ను రొటేట్ చేస్తూ సందర్భాన్ని బట్టి బౌండరీలు సాధించారు. ఇక ఇప్పుడు ఫైనల్ గురించి ఆలోచించట్లేదు. ఈ విజయాన్ని ప్రస్తుతం ఆస్వాదిస్తున్నాం" అని అక్షర్ పటేల్ పేర్కొన్నాడు.

# భారత్ సౌతాఫ్రికా ఫైనల్ మ్యాచ్ రద్దయితే..?





టీ20 ప్రపంచకప్ 2024 తుది దశకు చేరింది. శనివారం భారత్ వర్సెస్ సౌతాఫ్రికా మధ్య జరిగే ఫైనల్ మ్యాచ్తో ఈ టోర్నీకి తెరపడనుంది. ఇరు జట్లు వరుస విజయాలతో ఓటమెరుగని టీమ్స్ ఫైనల్లోకి అడుగుపెట్టాయి. ఓవైపు తొలి ఐసీసీ టైటిల్ అందుకోవాలని సౌతాఫ్రికా.. మరోవైపు 11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించాలని టీమిండియా పట్టుదలతో ఉన్నాయి.

బలాలు, ఫామ్ పరంగా ఇరు జట్లు సమంగా ఉన్నప్పటికీ స్పిన్ అటాక్ విషయంలో భారత్ కాస్త ఫేవరేట్గా కనిపిస్తోంది. భారత కాలమానం ప్రకారం రాత్ర 8 గంటలకు బ్రిడ్జ్ టౌన్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. అయితే సెమీఫైనల్ తరహాలోనే ఈ బిగ్ ఫైనల్కు వర్షం ముప్పు పొంచి ఉంది. కరీబియన్లో ప్రస్తుతం వర్షం కాలం కావడంతో రోజు వర్షాలు పడుతున్నాయి. ఫైనల్ మ్యాచ్ జరిగే బ్రిడ్జ్ టౌన్లోనూ వర్షాలు ఉన్నాయి. ఫైనల్ మ్యాచ్ జరిగే సమయంలో 70 శాతం వర్షం పడే అవకాశం ఉన్నట్లు అక్కడి వాతావరణ శాఖ పేర్కొంది.

**మ్యాచ్ రద్దయితే..?**

అయితే ఈ ఫైనల్ మ్యాచ్కు రిజర్వ్ డే ఉంది. ఒకవేళ వర్షం అంతరాయంతో శనివారం మ్యాచ్ జరగకపోతే ఆదివారం నిర్వహిస్తారు. ఆదివారం కూడా వర్షం పడే అవకాశాలున్నాయి. దాంతో ఆట నిర్వహణ కోసం 190 నిమిషాలు అదనపు సమయాన్నీ రెండు రోజులకు కేటాయించారు. ఐసీసీ నాకౌట్ రూల్స్ ప్రకారం ఇరు జట్లు కనీసం 10 ఓవర్లు ఆడితేనే ఫలితాన్ని తేల్చుతారు. రిజర్వ్ డేతో కలువుకొని కటాఫ్ సమయంలో ఇరు జట్లు 10 ఓవర్లు ఆడకపోతే మ్యాచ్ను రద్దు చేస్తారు. అప్పుడు ఇరు జట్లను సంయుక్త విజేతలుగా ప్రకటిస్తారు. వర్షం కారణంగా శనివారం మధ్యలోనే మ్యాచ్ ఆగిపోతే.. రిజర్వ్డే అయిన ఆదివారం అక్కడి నుంచే ప్రారంభిస్తారు.

**పిచ్ రిపోర్ట్..**

బ్రిడ్జ్ టౌన్ వికెట్లో గాలి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ బలమైన గాలులు వీస్తుంటాయి. అందుకు తగ్గట్లు బౌలింగ్, బ్యాటింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ టోర్నీలో ఈ వేదికగా మొత్తం 9 మ్యాచ్లు జరగ్గా.. ఒక మ్యాచ్ ఫలితం తేలలేదు. ఓమన్-నమీబియా మధ్య జరిగిన మ్యాచ్ ఫలితం సూపర్ ఓవర్ ద్వారా తేలింది. మిగతా ఏడు మ్యాచ్లో నాలుగు సార్లు ముందుగా బ్యాటింగ్ చేసిన జట్టే గెలుపొందింది. ఈ వికెట్పై స్పిన్నర్లు ప్రభావం చూపనున్నారు.

ఈ వికెట్పై అఫ్గానిస్థాన్తో జరిగిన మ్యాచ్లో టీమిండియా 47 పరుగుల తేడాతో గెలుపొందింది. సౌతాఫ్రికా ఇక్కడ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. టాస్ గెలిచిన జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంది.

# 12 నెలలు.. 3 ఫైనల్స్! రోహిత్ శర్మ కెప్టెన్సీ సూపరో సూపర్!

రోహిత్ శర్మ మరసారి తన కెప్టెన్సీ పవర్ ఏంటో క్రికెట్ ప్రపంచానికి చాటి చెప్పాడు. ఐపీఎల్లో అద్భుతమైన సారథ్యంతో ముంబై ఇండియన్స్ను ఐదు సార్లు ఛాంపియన్గా నిలబెట్టిన రోహిత్ శర్మ.. గత మూడేళ్లుగా టీమిండియాను అదే రీతిలో నడిపిస్తున్నాడు. 12 నెలల వ్యవధిలోనే మూడు ఐసీసీ టోర్నీల్లో టీమిండియాను ఫైనల్కు చేర్చాడు.

విరాట్ కోహ్లీ అనంతరం టీమిండియా సారథ్య బాధ్యతలు అందుకున్న రోహిత్ శర్మ తన మార్క్ కెప్టెన్సీతో అద్భుత విజయాలు అందించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్, వన్డే ప్రపంచకప్ 2023 టైటిళ్లను త్రూఎటిలో చేజార్చుకున్న రోహిత్ శర్మ.. తాజాగా టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియాను ఫైనల్ చేర్చాడు.

**నలుగురు స్పిన్నర్లతో..**

టీమ్ ఎంపిక నుంచి మైదానాల్లో వ్యూహాల వరకు రోహిత్ శర్మ చాలా భిన్నంగా ఆలోచిస్తాడు. ప్రతీ నిర్ణయంలోనూ తన మార్క్ చూపిస్తాడు. ఈ టీ20 ప్రపంచకప్కు నలుగురు స్పిన్నర్లను ఎంపిక చేసి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. పేస్కు అనుకూలంగా ఉండే వెస్టిండీస్లో నలుగురు స్పిన్నర్లు ఎందుకు? అని క్రికెట్ విశ్లేషకులు అప్పట్లో పెదవి విరిచారు.

మురీ ముఖ్యంగా అక్షర్ పటేల్ ఎంపికను తప్పుబట్టారు. అప్పుడు మౌనంగా ఉన్న రోహిత్ శర్మ.. టోర్నీ మొదలయ్యాక ఈ నిర్ణయం విలువ తెలుస్తుందని చెప్పాడు. రోహిత్ చెప్పినట్లుగానే అక్షర్



పటేల్ 7 మ్యాచ్లో 8 వికెట్లు పడగొట్టాడు. సెమీఫైనల్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచాడు. పాకిస్థాన్తో జరిగిన మ్యాచ్లోనూ బ్యాటింగ్లో సత్తా చాటాడు.

**అటాకింగ్ గేమ్తో..**

కెప్టెన్గానే కాకుండా బ్యాటర్గానూ రోహిత్ సత్తా చాటుతున్నాడు. విధ్వంసకర బ్యాటింగ్తో ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడిని పెంచుతూ పరుగులు రాబడుతున్నాడు. తనతో పాటు టీమ్ మొత్తాన్ని దూకుడుగా ఆడేలా చేశాడు. రోహిత్ శర్మ ధాటికి ఈ టోర్నీలో బలమైన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ బౌలర్లు తేలిపోయారు. జట్టు ఏ ఒక్కడిపైనో ఆధారపడకుండా సమష్టి ప్రదర్శన చేసేలా మార్చాడు.

ఈ టోర్నీలో మ్యాచ్కు ఒక్కరు ఎక్స్ఫ్యాక్టర్గా నిలిచారు. రోహిత్ శర్మ.. బౌలర్లను ఉపయోగించుకునే తీరు.. ప్రత్యర్థి బ్యాటర్లకు తగ్గట్లు ఫీల్డ్ సెట్ చేసే విధానం అద్భుతం. ప్రతీ ఒక్క ఆటగాడికి అండగా ఉంటూ వారితో వ్యూహాలు రచిస్తున్నాడు. పిచ్ కండిషన్స్ తగ్గట్లు వ్యూహాలు రచిస్తూ ఫలితాలను రాబడుతున్నాడు. ఇదే జోరును సౌతాఫ్రికాతో శనివారం జరిగే ఫైనల్లో చూపించి టైటిల్ గెలవాలని రోహిత్ భావిస్తున్నాడు. అదే జరగాలని మనం కోరుకుందాం.

# చరిత్ర సృష్టించిన టీమిండియా ఓపెనర్.. 22 ఏళ్ల తర్వాత డబుల్ సెంచరీ!



టీమిండియా మహిళా ఓపెనర్ షెఫాలీ వర్మ చరిత్ర సృష్టించింది. మహిళల టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా డబుల్ సెంచరీ నమోదు చేసిన బ్యాటర్గా రికార్డుకెక్కింది. సౌతాఫ్రికాతో చెన్నై వేదికగా శుక్రవారం మొదలైన ఏకైక టెస్టో షెఫాలీ వర్మ విధ్వంసకర బ్యాటింగ్తో డబుల్ సెంచరీ సాధించింది. 197 బంతుల్లో 23 ఫోర్లు, 8 సిక్సతో 205 పరుగులు చేసి పలు రికార్డులను తన పేరిట లిఖించుకుంది. వన్డే తరహా బ్యాటింగ్తో 194 బంతుల్లోనే డబుల్ సెంచరీ నమోదు చేసిన షెఫాలీ వర్మ.. ఆస్ట్రేలియా బ్యాటర్ అన్నబెల్ సదర్లాండ్ పేరిట ఉన్న ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ రికార్డు అధిగమించింది.

ఈ ఏడాది ప్రారంభంలో సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్లో సదర్లాండ్ 248 బంతుల్లో డబుల్ సెంచరీ సాధించింది. ఇప్పటి వరకు ఇదే ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీగా కొనసాగగా.. షెఫాలీ వర్మ ఆ రికార్డును తిరగరాసింది.

**రెండు దశాబ్దాల తర్వాత..**

అంతేకాకుండా భారత్ తరఫున డబుల్ సెంచరీ నమోదు చేసిన రెండో మహిళా బ్యాటర్గా కూడా షెఫాల్మీ వర్మ రికార్డు నమోదు చేసింది. అప్పుడెప్పుడో షెఫాలీ వర్మ పుట్టకముందు 22 ఏళ్ల క్రితం టీమిండియా మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్.. ఇంగ్లండ్తో జరిగిన మ్యాచ్లో 407 బంతుల్లో 214 పరుగులతో డబుల్ సెంచరీ సాధించింది. మళ్లీ రెండు దశాబ్దాల తర్వాత 20 ఏళ్ల షెఫాలీ వర్మ భారత్ తరఫున మరో డబుల్ సెంచరీ నమోదు చేసింది.

**సెహ్వాగ్ శైలిలో డబుల్ సెంచరీ..**

టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ తరహాలో షెఫాలీ వర్మ డబుల్ సెంచరీ పూర్తి చేయడం విశేషం. డెల్మీ టక్కర్ బౌలింగ్లో వరుసగా రెండు సిక్సు బాది డబుల్ సెంచరీ మార్క్ అందుకుంది. ఆమెను సౌతాఫ్రికా బౌలర్లు ఔట్ చేయలేకపోయారు. కానీ జెమీమా రోడ్రిగ్స్ సమన్వయ లోపం కారణంగా షెఫాలీ వర్మ రనౌట్గా వెనుదిరిగింది. దాంతో 205 పరుగుల భారీ ఇన్నింగ్స్కు తెరపడింది.

**భారత్ స్కోర్ 525/4..**

షెఫాలీ వర్మ డబుల్ సెంచరీకి తోడుగా స్మృతి మంధాన(161 బంతుల్లో 27 ఫోర్లు, సిక్స్తో 149) శతక్కొట్టడంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 98 ఓవర్లలో 4 వికెట్లకు 525 పరుగులు చేసింది.

దాంతో తొలి రోజే 500 పరుగులు చేసిన జట్టుగా భారత్ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది.

క్రీజులో కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్(42 బ్యాటింగ్), రిచా ఘోష్(43 బ్యాటింగ్) ఉన్నారు. తొలి వికెట్కు షెఫాలీ వర్మ, స్మృతి మంధాన(149) 292 పరుగుల రికార్డ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది.

### మాపై ఏడ్చింది చాలు..

## సాకులు చెప్పడానికి బుద్ధుండాలి!



సెమీఫైనల్లో భారత్ చేతిలో తమ జట్టు ఓటమిపాలవ్వడాన్ని ఇంగ్లండ్ మాజీలు జీర్ణించుకోలేకపోతున్నారు. సెమీస్ జరిగిన వేదిక టీమిండియాకు అనుకూలంగా ఉందని, అందుకే తమ జట్టుపై పైచేయి సాధించిందని అంటున్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ తీవ్రంగా మండిపడ్డాడు. ఇరు జట్లు ఒకే వేదికపై ఆడాయని, కాస్త బుర్రతో ఆలోచించి మాట్లాడాలని ధ్వజమెత్తాడు.

కాగా, మ్యాచ్ అనంతరం ఇంగ్లండ్ మాజీ క్రికెటర్లు నాజర్ హుస్సేన్, మైకేల్ వాన్ భారత విజయం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఫైనల్కు చేరేలా పిచ్, వేదిక ప్రతీది కలిసొచ్చిందని హుస్సేన్ అన్నాడు. మరోవైపు మైకేల్ వాన్ ఎప్పటిలానే వివాదాస్పద ట్వీట్ చేశాడు. "సూపర్-8లో సౌతాఫ్రికాపై విజయం సాధించి ఉంటే ట్రినిడాడ్ వేదికగా ఇంగ్లండ్ సెమీఫైనల్ ఆడేది. అప్పుడు అఫ్గానిస్థాన్పై తప్పక గెలిచేది. కాబట్టి దాని గురించి ఎలాంటి ఫిర్యాదులు లేవు. అయితే గయానా వేదిక మాత్రం భారత్కు కలిసొచ్చేలా చక్కని ఎంపిక" అని వాన్ భారత్పై అక్కసుతో ట్వీట్ చేశాడు.

దీనికి హర్భజన్ ట్విటర్ వేదికగా ఘాటాగా రిప్లై ఇచ్చాడు. "భారత్కు గయానా మంచి వేదిక అని మీరెలా అనుకుంటున్నారు? ఇరు జట్లు ఒకే వేదికపై ఆడాయి. అంతేగాక ఇంగ్లండ్ టాస్ గెలిచి అదనపు ప్రయోజనం పొందింది. సిల్లీగా మాట్లాడటం మానేయండి. అన్ని విభాగాల్లో ఇంగ్లండ్పై టీమిండియా గొప్ప ప్రదర్శన చేసింది. వాస్తవాన్ని అంగీకరించి, ముందుకు వెళ్లండి. ఈ చెత్త మాటలు మీ దగ్గరే ఉంచుకోండి. నాన్సెన్ కాదు, లాజిక్తో మాట్లాడండి" అని హర్భజన్ ట్వీట్ చేశాడు.

# అందుకే కోహ్లీ అలా ఆడుతున్నాడు : రాహుల్ ద్రవిడ్

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ అండగా నిలిచాడు. జట్టు కోసం దూకుడుగా ఆడే ప్రయత్నంలోనే ఔటవుతున్నాడని తెలిపాడు. అత్యుత్తమ క్రికెట్ ఆడే సమయంలో కొన్నిసార్లు సానుకూల ఫలితాలు రావని, అలాంటి సమయంలో విఫలమైనట్లు భావించవద్దని అభిమానులు, క్రికెట్ విశ్లేషకులకు రాహుల్ ద్రవిడ్ సూచించాడు.

టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా ఇంగ్లండ్తో గురువారం జరిగిన సెమీఫైనల్-2లో టీమిండియా 68 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్లో విరాట్ కోహ్లీ(9) ఓ భారీ సిక్సర్ బాది అదే జోరులో ఔటయ్యాడు. ఈ టోర్నీ ఇప్పటి వరకు అతను చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఒక్కటి ఆడలేదు. 7 మ్యాచ్లో 5 సార్లు సింగిల్ డిజిట్ స్కోర్కే పరిమితమయ్యాడు.

**జట్టు కోసమే కోహ్లీ దూకుడుగా...**

సెమీఫైనల్ విజయానంతరం మీడియాతో మాట్లాడిన రాహుల్ ద్రవిడ్ను విరాట్ కోహ్లీ పేలవ ఫామ్ గురించి ప్రశ్నించగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

'అత్యుత్తమ క్రికెట్ ఆడేందుకు ప్రయత్నించినప్పుడు కొన్నిసార్లు ఫలితాలు అనుకూలంగా రావు. అలాంటి సమయంలో ఏ ఆటగాడిని విఫలమైనట్లు భావించవద్దు. విరాట్ కోహ్లీ కూడా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు. జట్టు కోసం దూకుడుగా ఆడే ప్రయత్నంలో అతను ఔటవుతున్నాడు. టీమ్మేనేజ్మెంట్ ఇచ్చిన రోల్ను అతను సమర్థవంతంగా పోషిస్తున్నాడు. ఇంగ్లండ్తో మ్యాచ్లోనూ కోహ్లీ ఓ అద్భుతమైన సిక్స్ బాదాడు. అదే దూకుడును కొనసాగించబోయి ఔటయ్యాడు. కోహ్లీ ఆట తీరును ప్రశ్నించాల్సిన అవసరం లేదు. కోహ్లీ ప్రవర్తన, దూకుడు అద్భుతం. మున్ముందు అతను దుమ్మురేపుతాడు. గతంలో మాదిరి పరుగుల మోత మోగిస్తాడు.'అని రాహుల్ ద్రవిడ్ చెప్పుకొచ్చాడు.

**నా కోసం కాదు జట్టు కోసం గెలవాలి..**

తన కోసం టీ20 ప్రపంచకప్ గెలవాలని మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ ద్రవిడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను ఇలాంటివి అస్సలు నమ్మనని చెప్పాడు. ఎప్పుడూ ఒకరి కోసం గెలవాలనుకోకూడదని, దేశం కోసం గెలవాలని సూచించాడు. 'ఫలానా వ్యక్తి కోసం గెలవండని కొందరు చెబుతూ ఉంటారు. ఇలాంటివి నేను అస్సలు నమ్మను.



ఎవరెస్ట్ ఎక్కేవారిని ఎందుకు ఎక్కాలని అనుకుంటున్నావు? అని అడిగితే.. అతను అతిపెద్ద శిఖరం కాబట్టి ఎక్కుదామనుకుంటున్నానని చెబుతాడు. అదే ప్రశ్నను క్రికెటర్లను అడిగితే.. ప్రపంచకప్ అత్యుత్త టోర్నీ కాబట్టి గెలవాలనుకుంటున్నానని సమాధానం ఇవ్వాలి. అంతేకానీ కొందరి కోసమో, ఒకరికి అంకితం ఇవ్వడానికో గెలవాలనుకోవద్దు.

మా జట్టు నుంచి అత్యుత్తమ ప్రదర్శన రావాలని మాత్రమే నేను కోరుకుంటాను. అంతేకానీ, నా కోసం కప్ గెలవాలనే దానికి నేను విరుద్ధం. అసలు దానిగురించే మాట్లాడాలనుకోను'అని రాహుల్ ద్రవిడ్ చెప్పుకొచ్చాడు. ఈ టోర్నీతో టీమిండియా హెడ్ కోచ్గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగియనుంది. ఈ క్రమంలోనే ద్రవిడ్ కోసం ప్రపంచకప్ గెలవాలని టీమిండియా ఆటగాళ్లకు సెహ్వాగ్ సూచించాడు.

### ఇక సెలవు.. భారత్ దెబ్బకు

## బట్లర్ సంచలన నిర్ణయం



డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ టైటిల్ను నిలబెట్టుకోలేకపోయింది. టీ20 వరల్డ్ కప్లో సెమీఫైనల్లో ఇంటిముఖం పట్టింది. గయానా వేదికగా జరిగిన సెమీఫైనల్లో భారత్ చేతిలో 68 పరుగుల తేడాతో ఘోరపరాజయాన్ని చవిచూసింది. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 171 పరుగులు చేసింది.రోహిత్ శర్మ (57; 39 బంతుల్లో, 6 ఫోర్లు, 2 సిక్సర్లు), సూర్యకుమార్ యాదవ్ (47; 36 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) సత్తాచాటారు. ఆఖర్లో హార్దిక్ పాండ్య (23; 13 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్సర్లు), రవీంద్ర జడేజా (17 నాటౌట్; 9 బంతుల్లో, 2 ఫోర్లు) కీలక పరుగులు చేశారు. క్రిస్ జోర్డాన్ మూడు (3/37) మూడు వికెట్లు తీశాడు. అనంతరం ఛేదనలో ఇంగ్లండ్ 16.4 ఓవర్లలో 103 పరుగులకే కుప్పకూలింది. హ్యారీ బ్రూక్ (25; 19 బంతుల్లో, 3 ఫోర్లు), బట్లర్ (23; 15 బంతుల్లో, 4 ఫోర్లు) టాప్ స్కోరర్లు. కుల్దీప్ యాదవ్ (3/19), అక్షర్ పటేల్ (3/23) చెరో మూడు వికెట్లు, బుమ్రా (2/12) రెండు వికెట్లతో విజృంభించారు. అయితే భారత్ చేతిలో ఘోర పరాజయం చవిచూడటంతో కృుంగిపోయిన ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. కొన్నిరోజుల పాటు ఆటకు దూరంగా ఉండాలనుకుంటున్నట్లు తెలిపాడు. ఓటమి అనంతరం తీవ్ర భావోద్వేగానికి గురయ్యానని మీడియా సమావేశంలో పేర్కొన్నాడు." ఓటమి ఎంతో నిరుత్సాహపరిచింది. భారత్ చేతిలో దారుణంగా చిత్తయ్యాం. విజయానికి టీమిండియా పూర్తి అర్హులు. ఈ పిచ్పై 140-150 పరుగులకు కట్టడిచేయాలనుకున్నాం. కానీ వాళ్లు ఎక్కువ స్కోరు సాధించారు. ఇక్కడ ఛేదన చేయడం అంత సులువు కాదు. నిజాయతీగా చెప్పాలంటే.. కొన్నిరోజులు ఆటకు దూరం అవ్వాలనుకుంటున్నాను. ఓటమి అనంతరం ఎంతో భావోద్వేగానికి గురవుతున్నాను. ప్రస్తుతం దాని గురించి లోతుగా వెళ్లాలనుకోవట్లేదు. ఆట నుంచి కాస్త విరామం కావాలనిపిస్తుంది" అని బట్లర్ అన్నాడు. ఓటమి ప్రభావంతో జట్టులో ఎలాంటి మార్పులు చేయట్లేదని బట్లర్ స్పష్టం చేశాడు. తమ జట్టులో ప్రతిభావంతులు ఉన్నారని, కానీ అత్యున్నత ప్రదర్శన చేయలేకపోవడంతో పరాజయాన్ని చవిచూశామని తెలిపాడు. బలమైన జట్టు అయిన భారత్ ముందు తలవంచాల్సి వచ్చిందని పేర్కొన్నాడు. టాస్ గెలిచిన తర్వాత బౌలింగ్ ఎంచుకోవడం, తుదిజట్టు ఎంపిక ఓటమికి కారణాలుగా భావించట్లేదని బట్లర్ చెప్పాడు. ఎలాంటి పరిస్థితికి అయినా సిద్ధపడి భారత్ బరిలోకి దిగిందని, మెరుగైన ప్రదర్శన చేసి గెలిచిందని అన్నాడు.

### ఆ మాంత్రికుడి దెబ్బకే

## ఇంగ్లండ్ ఇంటికి!



వన్డే వరల్డ్ కప్ను త్రూఎటిలో చేజార్చుకున్న భారత్ టీ20 వరల్డ్ కప్కు చేరువైంది. ట్రోఫీని ముద్దాడటానికి మరో అడుగు దూరంలో నిలిచింది. గయానా వేదికగా గురువారం డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్తో జరిగిన సెమీఫైనల్లో 68 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్కు దూసుకెళ్లింది. టైటిల్ పోరులో బార్బడోస్ వేదికగా దక్షిణాఫ్రికాతో టీమిండియా శనివారం తలపడనుంది. అయితే సెమీస్లో భారత్ చరిత్రలో నిలిచిపోయేలా విజయఢంకా మోగించింది. 2022లో ఇంగ్లండ్ చేతిలో పరాజయానికి ప్రతీకారం తీర్చుకుంటున్నట్లుగా టీమిండియా చెలరేగింది. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 171 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (9), రిషభ్ పంత్ (4) విఫలమైనా కెప్టెన్ రోహిత్ శర్మ (57; 39 బంతుల్లో, 6 ఫోర్లు, 2 సిక్సర్లు), సూర్యకుమార్ యాదవ్ (47; 36 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) సత్తాచాటారు.

ఆఖర్లో హార్దిక్ పాండ్య (23; 13 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్సర్లు), రవీంద్ర జడేజా (17 నాటౌట్; 9 బంతుల్లో, 2 ఫోర్లు) కీలక పరుగులు చేశారు. క్రిస్ జోర్డాన్ మూడు (3/37) మూడు వికెట్లు తీశాడు. అనంతరం ఛేదనలో ఇంగ్లండ్ 16.4 ఓవర్లలో 103 పరుగులకే కుప్పకూలింది. హ్యారీ బ్రూక్ (25; 19 బంతుల్లో, 3 ఫోర్లు) టాప్ స్కోరర్. కుల్దీప్ యాదవ్ (3/19), అక్షర్ పటేల్ (3/23) చెరో మూడు వికెట్లు, బుమ్రా (2/12) రెండు వికెట్లతో విజృంభించారు.

కాగా, ఇంగ్లండ్పై భారత్ సాధించిన ఘన విజయానికి దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఫిదా అయ్యాడు. ఆల్రౌండ్ షోతో సత్తాచాటిన టీమిండియాను మెచ్చుకున్నాడు. కఠినపిచ్పై బ్యాటర్లు సగటు స్కోరు కంటే ఎక్కువ పరుగులు సాధించగా, భారత బౌలర్లు మిగిలిన పనిని గొప్పగా పూర్తిచేశారని అన్నాడు. "సవాలైన పిచ్పై భారత్ అద్భుతంగా 171 పరుగులు సాధించింది. అక్షర్ పటేల్ తన మొదటి మూడు ఓవర్లలో తొలి బంతికే కీలక వికెట్లు పడగొట్టాడు. ఇక మిడిల్ ఓవర్ల మాంత్రికుడు కుల్దీప్ యాదవ్ దెబ్బకు ఇంగ్లండ్ ఔట్ అయిపోయింది"

"పిచ్ సగటు స్కోరు 167 కంటే భారత్ కొన్ని ఎక్కువ పరుగులే చేసింది. అయితే మన బౌలింగ్ అంతకంటే గొప్పగా సత్తాచాటింది. ఇది సమష్టి విజయం" అని సచిన్ టెండూల్కర్ ట్వీట్ చేశాడు. మూడో ఓవర్లో బంతిని అందుకున్న అక్షర్ తొలి బంతికే డేంజర్ బ్యాటర్ బట్లర్ (23; 15 బంతుల్లో, 4 ఫోర్లు)ను ఔట్ చేశాడు. ఆ తర్వాత తన తర్వాతి రెండు ఓవర్ల మొదటి బంతికి బెయిర్స్టో (డకౌట్), మొయిన్ అలీ (8; 10 బంతుల్లో) పెవిలియన్కు చేర్చాడు.

# జూలై 1న 'డబుల్ ఇస్మార్ట్' ఫస్ట్ సింగిల్



ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియన్ ఫిల్మ్ 'డబుల్ ఇస్మార్ట్'తో మరోసారి ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రాన్ని పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ సగర్వంగా నిర్మించారు. ఈ మూవీ ఆగస్ట్ 15, 2024న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్‌లను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు. ఫస్ట్ పార్ట్ కి చార్ట్-బస్టర్ ఆల్బమ్, అద్భుతమైన బీజీఎం అందించిన మ్యూజికల్ కంపోజర్ మణిశర్మ ఇప్పుడు మళ్లీ అదరగొట్టబోతున్నారు. ఫస్ట్ సింగిల్ 'స్టెప్పా మార్' ని జూలై 1న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. శివుడి విగ్రహం ముందు రామ్ పోతినేని కంప్లీట్ స్టైలిష్ వైబ్‌లో డ్యాన్స్ చేస్తున్నట్లు ప్రజెంట్ చేసిన అద్భుతమైన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ సాంగ్ ఎలక్ట్రిఫైయింగ్ ట్యూన్‌గా మాస్ ప్రేక్షకులకు ఇన్స్టంట్ ఎడిక్షన్ కానుంది.

# 'రారాజా' టెర్రిఫిక్ ట్రైలర్



సుగి విజయ్, మౌనిక మగులూరి హీరో హీరోయిన్స్‌గా నటించిన యూనిక్ హారర్ థ్రిల్లర్ 'రా రాజా'. శ్రీ పద్మిని సినిమాస్ బ్యానర్ పై బి. శివప్రసాద్ స్వీయా నిర్మాణ దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదల చేసిన ఈ సినిమా టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సినిమా ట్రైలర్ ని లాంచ్ చేశారు. యూనిక్ కాన్సెప్ట్, ఎక్స్ ట్రార్డినరీ టేకింగ్, బ్రిలియంట్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో ట్రైలర్ అదిరిపోయింది. క్యారెక్టర్ ఫేస్ ని రివిల్ చేయకుండా డిజైన్ చేసిన కాన్సెప్ట్ చాలా ఇంట్రస్టింగ్ వుంది. హారర్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ చాలా క్యురియాసిటీని పెంచాయి. రారాజా కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులు చాలా డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వనుందని ట్రైలర్ చూస్తే అర్ధమౌతోంది. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర మ్యూజిక్ అందిస్తుండగా రాహుల్ శ్రీవాత్సవ్ డీవోపీగా పని చేస్తున్నారు. ఉప్పు మారుతి ఎడిటర్ కాగ, రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్. యాక్షన్ నందు మాస్టర్.

# "దీక్ష" షూటింగ్ పూర్తి




ఆర్.కె. ఫిలింస్, స్నిగ్ధ క్రియేషన్స్ బ్యానర్స్‌పై ప్రముఖ దర్శక, నిర్మాత, తెలంగాణ ఫిలిమ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం 'దీక్ష'. పినిశెట్టి అశోక్ కుమార్, మదాడి కృష్ణారెడ్డి నిర్మాతలు. కిరణ్‌కుమార్, అలేఖ్యరెడ్డి జంటగా నటిస్తున్నారు. ఇటీవల తెలంగాణ ఫిలింఛాంబర్ లో చిత్ర ప్రోగ్రెస్ ను తెలిపే కార్యక్రమంలో ఆర్ కే గౌడ్, హీరో కిరణ్, నటి తులసి,రైటర్ రామ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో కిరణ్ మాట్లాడుతూ - నలభై సినిమాలకు దర్శక త్వం వహించిన రామకృష్ణ గౌడ్‌గారు 'దీక్ష' మూవీతో మళ్లీ మెగాఫోన్ పట్టడం సంతో షంగా ఉంది. ఇప్పటి యంగ్ డైరెక్టర్స్‌లా చాలా అప్డేటెడ్ గా, ప్లానింగ్ తో 'దీక్ష' మూవీ రూపొందిస్తున్నారు. గతంలో నేను తెలుగులో పది తమిళంలో రెండు సినిమాలు హీరోగా చేశాను ఈ సినిమాతో నాకు మంచి పేరుతో పాటు అవార్డ్స్ వస్తాయని ఆశిస్తున్నాను. మూవీ షూటింగ్ కంప్లీట్ అయ్యింది. రియలిస్టిక్‌గా ఒక భారీ ఫైట్ సీక్వెన్స్ చేశాం. స్టంట్ మాస్టర్ రవికుమార్ చాలా బాగా ఆ ఫైట్ చేయించారు. ఒక నిమిషం పాటు ఉండే డైలాగ్ ఒకటి ఈ మూవీలో నాతో చెప్పించారు అన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్




విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్. నందమూరి . తారకరామారావు గారి పేరిట సినిమా రంగంలో అన్ని విభాగాలలో ప్రఖ్యాతి గాంచిన సినీ నటి నటులకు "కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్" 2024, హైదరాబాద్‌లోని హెూటల్ "దసపల్లా" లో నందు అవార్డుల ప్రధానోత్సవం అతిరధమహారథుల సమక్షంలో జరుగును. "కళావేదిక" ఆర్.వి.రమణ మూర్తి , "రాఘవి మీడియా" ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహింపబడును. ముందుగా ఈ కార్యక్రమం యొక్క పోస్టర్ లాంచ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీద జరిగింది. ఈ సందర్భంగా వేడుకకు విశిష్ట అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క, సెన్సేషనల్ డైరెక్టర్ బోయపాటి శ్రీను, హీరో నారా రోహిత్ , హీరోయిన్ అనన్య నాగళ్ళ, సింగర్ రాహుల్ సిప్లిగంజ్ మరియు ఇంకొంత మంది ప్రముఖులు విచ్చేస్తున్నారు.

# రజనీకాంత్‌ని చూసి షాక్

తమిళ్ సినీ ఇండస్ట్రీలో మకుటం లేని మహారాజుగా నేటికీ కూడా తన సత్తా చాటుతున్న నటుడు రజనీకాంత్.. సూపర్ స్టార్ గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రజనీకాంత్ కెరీర్ తొలిదశలో ఎన్నో ఆటంకాలను ఎదుర్కున్నారు. సినీ ఇండస్ట్రీలో ఆయనకు ఉన్న స్టార్‌డమ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అంత పాపులారిటీ ఉన్న హీరో అయినప్పటికీ రజనీకాంత్ చాలా సింపుల్‌గా ఉండడానికి ఇష్టపడతారు. దేశంలోనే అత్యధిక పారితోషకం తీసుకునే నటుడిగా పేరు తెచ్చుకున్న రజనీకాంత్.. నిజజీవితంలో దర్జాలకు, విలాసాలకు దూరంగా ఉంటారు. ఈ వయసులో కూడా కుర హీరోలకు దీటుగా వరుస క్రేజీ ప్రాజెక్ట్స్‌తో రజనీకాంత్ దూసుకు పోతున్నారు. నిజజీవితంలో ఎంతో సదా సిదాగా కనిపించే రజనీకాంత్ గురించి అభిమానులకు అందరికీ తెలుసు.. కానీ ఆయన ఏ స్థాయి నిరాడంబరతతో ఉంటారు అన్న విషయం తెలిస్తే మాత్రం షాక్ అవుతారు. అసలు సౌండ్ కు టైమ్ ఆగయా రజనీకాంత్ నటించిన సినిమాలలో దళపతి సినిమాకి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఈ మూవీలో ఆయనతోపాటు అరవిందస్వామి నటించారు. ఇందులో అరవిందస్వామి రజినీ కాంత్ తమ్ముడి పాత్ర పోషించారు. ఈ మూవీ తర్వాత అరవింద స్వామికి హీరోగా మంచి ఆఫర్లు కూడా వచ్చాయి. దళపతి చిత్రం స్టోరీ పరంగానే కాక మ్యూజిక్ పరంగా కూడా అప్పట్లో ఎన్నో రికార్డులు సొంతం. రజినీకాంత్ లాంటి పెద్ద హీరోతో ఎలా మింగిల్ అవ్వాలి అని మొదట్లో అరవిందస్వామి ఆలోచించేవారట.







# 'ఓదెల 2' యాక్షన్ షెడ్యూల్

తమన్నా భాటియా, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌తో కలిసి స్టైలిష్ మాస్ డైరెక్టర్ సంపత్ నంది క్రియేట్ చేసిన 2021 హిట్ 'ఒదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ అయిన 'ఒదెల-2 కోసం' కోసం చేతులు కలిపారు. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, గ్లింప్స్, షెడ్యూల్డ్ వర్కింగ్ వీడియోకి ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది, సీక్వెల్‌పై ఎక్సయిట్మెంట్‌ని పెంచింది. హై-బడ్జెట్, మల్టీ లాంగ్వేజ్ మూవీ ఇప్పుడు హైదరాబాద్‌లో కీలకమైన యాక్షన్ షెడ్యూల్‌ని ప్రారంభించింది. సినిమాలోని కొన్ని కీలకమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. టాప్ క్లాస్ యాక్షన్ డైరెక్టర్స్‌తో కొరియోగ్రఫీ చేస్తున్న ఈ సన్నివేశాలు ప్రేక్షకులకు విజువల్ ట్రీట్‌గా వుంటాయి. ఇన్నోవేటీవ్ స్టంట్స్, బ్రీత్ టేకింగ్ సినిమాటోగ్రఫీ ఆడియన్స్ గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించనున్నాయి. ఈ సన్నివేశాలు పెర్ఫెక్షన్, రియలిజంతో అద్భుతంగా చిత్రీకరించడానికి టీం అన్ని జాగ్రత్తలు తీసుకుంది. ఈ యాక్షన్-ప్యాక్డ్ మూమెంట్స్‌కి ప్రాణం పోసేందుకు ఎక్స్ పర్ట్ స్టంట్ కోఆర్డినేషన్ టీం పని చేస్తోంది. ఆడియన్స్ కు సీట్ ఎడ్జ్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా ఈ సినిమా కోసం తమన్నా భాటియా ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు.

# స్ట్రీమింగ్ కు వచ్చేసిన "సత్యభామ"



స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటించిన "సత్యభామ" సినిమా డిజిటల్ ప్రీమియర్‌కు వచ్చేసింది. నేటి నుంచి ఈ సినిమా అమోజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, ప్రకాష్ రాజ్, నాగినీడు, హర్షవర్ధన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ నెల 7వ తేదీన థియేట్రికల్ రిలీజ్ కు వచ్చింది సత్యభామ. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ సత్యభా మగా కాజల్ అగర్వాల్ నటన ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ఓ హత్యకేసులో ఎమోషనల్ అయిన సత్యభామ ఆ కేసును ఒక ఛాలెంజ్‌గా తీసుకుని ఎలా సాల్వ్ చేసింది, బాధితురాలికి ఎలా న్యాయం చేసింది అనేది ఈ సినిమాలో హార్ట్ టచింగ్‌గా, ఇంటెలిజెంట్‌గా చూపించారు. సత్యభామలో కాజల్ అగర్వాల్ యాక్షన్ సీక్వెన్సులు హైలైట్ అయ్యాయి. సత్య భామ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. థియేటర్ కంటే ప్రైమ్ వీడియోలోనూ మరింత మంచి రెస్పాన్స్ వస్తుందని మూవీ టీమ్ ఆశిస్తున్నారు.

# కల్కితో బిగ్ హిట్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకునే ప్రస్తుతం పాన్ వరల్డ్ హీరోయిన్‌గా తనదైన బ్రాండ్ క్రియేట్ చేసుకుంది. అలాగే అత్యధిక బ్రాండ్ వేల్యూ ఉన్న హీరోయిన్స్ లో దీపికా పదుకునే నెంబర్ వన్ స్థానంలో ఉంది. కెరియర్ ఆరంభంలో కన్నడంలో ఉపేంద్రకి జోడీగా ఆమె తన మొదటి సినిమా చేసింది. తరువాత షారుఖ్ ఖాన్ ఓం శాంతి మూవీతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. అక్కడి నుంచి వెనక్కి తిరిగి చూసుకునే ఛాన్స్ లేకుండా స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. హాలీవుడ్ మూవీలో కూడా దీపికా పదుకునే నటించింది. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఇండియాలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకుంటున్న స్టార్ హీరోయిన్ గా దీపికా పదుకునే ఉంది. ఈమె గత ఏడాది షారుఖ్ ఖాన్ కి జోడీగా పఠాన్, జవాన్ సినిమాలలో నటించింది. ఈ రెండు సినిమాలు వెయ్యి కోట్లకి పైగా కలెక్షన్స్ రాబ ట్టాయి. బ్యాక్ టూ బ్యాక్ వెయ్యి కోట్ల కలెక్షన్స్ సాధించిన సినిమాలలో భాగమైన హీరోయి న్‌గా దీపికా పదుకునే అరుదైన ఘనత సాధించింది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ లీడ్ రోల్ చేసిన కల్కి 2898ఏడీ మూవీ తాజాగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ లాంటి స్టార్స్ నటించిన పాన్ వరల్డ్ మూవీగా ఈ చిత్రం రిలీజ్ అయ్యింది. ఈ మూవీలో కల్కికి జన్మనివ్వబోయే తల్లిగా దీపికా పదుకునే పాత్ర ఉంటుంది. మూవీలో ఆమె పాత్ర చాలా బలంగా, పెర్ఫార్మెన్స్‌కి స్కోప్ ఉండేలా ఉంది. దీపికానే ఆ క్యారెక్టర్‌ని బెస్ట్ ఛాయస్ అని సినిమా చూసినవారు అంటున్న మాట.



# సికిందర్ అందాల వల

మాన్ సినిమాతో బాలీవుడ్ లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ షామా సికిందర్. నాలుగు పదుల వయసులో కూడా పాతికేళ్ల పడుచు అమ్మాయి పరువాలను చూపిస్తూ కవ్విస్తున్న ముద్దుగుమ్మ షామా సికిందర్ బాలీవుడ్ లో మళ్లీ బిజీ అయ్యేందుకు తనవంతు ప్రయత్నాలు చేస్తుందని దీన్ని బట్టి అర్థం అవుతుంది. బుల్లి తెరపై సుదీర్ఘ కాలం పాటు బుల్లితెరపై తనదైన ముద్ర వేసిన ముద్దుగుమ్మ షామా సికిందర్ చాలా ఆ మధ్య బాలీవుడ్ లో ఆఫర్లు దక్కించుకున్నా కూడా కాలం కలిసి రాకపోవడంతో కమర్షియల్ హిట్ పడలేదు. దాంతో చేసేది లేక ఈ అమ్మడు బుల్లి తెరపై ప్రయత్నాలు చేసింది. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో ఓ రేంజ్ అందాల ఆరబోత ఫోటో షూట్ షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తుంది. తాజాగా క్లీవేజ్ అందాలను చూపిస్తూ కవ్విస్తుంది. థైస్ కు నెట్టెడ్ డ్రెస్ తో వావ్ అనిపించేంతటి అందంను ఈ అమ్మడు షేర్ చేసి నెటిజన్స్ చూపు తిప్పుకోనివ్వడం లేదు. నాలుగు పదుల వయసులో సాధారణంగా ఆడవారు కాస్త బరువు పెరగడంతో పాటు, ఫిజికల్ గా మార్పులు వస్తాయి. కానీ షామా సికిందర్ మాత్రం పడుచు అమ్మాయి మాదిరిగానే చాలా అందంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇలాంటి ఫోటోలు మరికొన్ని షేర్ చేస్తే ఖచ్చితంగా భవిష్యత్తులో ఈ అమ్మడు సినిమాలతో బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. సీనియర్ హీరోయిన్స్ కి హీరోయిన్ గా నటించడంతో పాటు క్యారెక్టర్ ఆర్టిస్టుగా కూడా ఈ అమ్మడు బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి అనేది చాలా మంది అభిప్రాయం.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.